ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 14, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- IV నంబరు -- 5

శక సంవత్సరము – 1929, ఫాల్గుణం – 24

**FRIDAY, THE 14TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- IV No. - 5**

**24 - Phalgun, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : ఇరవై మూడవరోజు)**

**శుక్రవారము, మార్చి 14, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రభుత్వ తీర్మానము

బి.జె.పి. పార్టీ శాసన సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి సస్పెన్షన్ గురించి

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

6. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

7. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XII** | **(12)** | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. **XIII** | **(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | – | వైద్యం, ఆరోగ్యం |

(ప్రతిపాదించబడినవి)(అనుబంధము -1)

8. జీరో అవర్

9. అర్జీల సమర్పణ

10. ప్రత్యేక ప్రస్తావన

శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని డొమెస్టిక్ టెర్మినల్‌కు శ్రీయుత ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టడం గురించి

11. ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

12. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై పదవరోజు ఓటింగు


---

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానములను గురించి

MR.SPEAKER: Adjournment motions have been received today. First adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding non-implementation of cabinet resolution 58/76 which was sent to the Central Government thereby the Girijan Villages are facing several problems and also lack of development is disallowed.

The second adjournment motion given notice of by Chada Venkat Reddy Garu and others regarding non-implementation of cabinet resolution 58/76 which was sent to the Central Government thereby the Girijan Villages are facing several problems and also lack of Development is disallowed.

The third adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the sentiment of the Telangana people for separation of the State for the convenience of the administration and the removal of backwardness of the people is disallowed.

The fourth and last adjournment motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding conversion of Metpally as revenue division and also to sanction a degree college in Metpally constituency is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రైకల్స్)ః సార్, గిరిజన సంక్షేమంపై మాట్లాడడానికి, ఒక నిమిషం మైకు ఇవ్వండి. రెడ్యా నాయక్ గారు 2007వ సంవత్సరంలో ఒక హామీ ఇచ్చినాడు.

మిష్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారు మీరు సమస్య గురించి చెబుతున్నారు. గాని, చర్చించడం లేదు. ఈ రోజు చర్చించండి. నేను చెప్పేదేమంటే, ప్రశ్నోత్తరాలు అయిపోయిన తర్వాత మీరు టేక్ ఆప్ చేయండి. వెంకట రెడ్డి గారు మరియు నర్సింహయ్య గారు నా సూచన ఏమంటే, ప్రశ్నోత్తరాలు అయిపోయిన తర్వాత మీరు గిరిజన సంక్షేమంపై మాట్లాడండి.

(అంతరాయం)

నర్సింహయ్య గారు, సభ సక్రమంగా జరగడం లేదని, మీరే ఆవేదన వ్యక్తం చేస్తారు. నేను ఈ రోజు ప్రశ్నోత్తరాలు అయిపోయిన తర్వాత ఒక నిమిషం కాదు, మీరు 30 నిమిషాలు మాట్లాడండి. ఉదయం 9.30 కి ప్రశ్నోత్తరాలు క్లోజ్ చేయమంటే, చేస్తాను. ఆ తర్వాత మీరు మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, ఒక ప్రశ్న రాదు.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న రాదంటారు. ఈ విధంగా చేస్తే ప్రశ్న ఎట్లా వస్తుంది? You have expressed your concerned through adjournment motion. ఈ సబ్జెక్టుపై మీ ఆవేదన, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ద్వారా ఎక్స్‌ప్రెస్ చేశారు. నేను చదివి, వినిపించాను, ఈ రోజే మాట్లాడాలన్నారు. Question Hour అయిపోయిన తర్వాత మీరు టేక్అప్ చేయండని చెప్పాను.. Nomula Narsimaiah garu, You are a very senior Member . కేవలం మీరు మాట్లాడమే కాదు కదా? మీరు మాట్లాడాలి, మీ మాటలపై ప్రభుత్వం స్పందించాలి. దాన్ని ఏ పద్ధతిలో టేక్ఆప్ చేయాలి అనేది చూడాలి. ఈ రోజే అంటున్నారు. You have ample time, After the Question Hour, during the demands మీరు మాట్లాడండి. మంత్రి గారు సమాధానంలో He will definitely respond to it.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నోముల నర్సింహయ్యగారు, చాడ వెంకట రెడ్డి గారు, ఇద్దరి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ కూడా 1976 క్యాబినేట్ రిజొల్యూషన్ చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. దాని వల్ల సహాయం జరుగుతుంది. ఆ సహాయం తెలుసుకోలేదు. ఆదుకోలేదనేటటువంటి మాట 1976 తర్వాత 32 ఏళ్లు గడిచిపోయింది. 1976వ సంవత్సరంలో ఏమైనా ఇచ్చివుంటే, మీరు గాని, వెంకట రెడ్డి గాని, ఎన్నోసార్లు కలుసుకుంటాము. నాకు చెవిలో ఒక మాట చెబితే, కేంద్రం నుంచి డబ్బు వస్తుందంటే వదులుకుంటమండీ, అవకాశం వుంటే వదులుకుంటామా? కనుక గవర్నమెంట్ కూడా ఇలాంటి సందర్భం ఏమైనా వుంటే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చామని, కాకుండా మీరు కూడా సిన్సియర్‌గా సహాయం చేయండి. ఆ తీర్మానం తెప్పిదాము, దాన్ని గురించి ఎట్లా చేసుకుందామో, మాట్లాడుకుని అట్లా చేసుకుందాము. అంతే గాని, మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ వల్ల, ఇక్కడ జవాబు రాదు.

MR.SPEAKER: Minister garu,

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అసంఘటిత వృత్తిపనివారి సంక్షేమం

ప్రశ్న నెం.191 (9402)

సర్వశ్రీ/ శ్రీమతి సిహెచ్. వెంకటరావు,(మైలవరం), సిహెచ్. బాబురమేష్,(ఎల్లవరం), వి. నరేందర్ రెడ్డి,(మహబూబాబాద్), దేవినేని ఉమామహేశ్వర రావు,(నందిగామ), పి. సునీత,(గోపాలపురయ), కె. జోగులు,(పాలకొండ) – గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీల, బాయిలర్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని పలు రంగాలకు చెందిన విభిన్న రకాల వృత్తులకు సంబంధించి అసంఘటిత కార్మికుల సంఖ్య ఎంత?

ఆ) ఆయా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

**కార్మిక శాఖా మంత్రి (శ్రీ జి. వినోద్):**

అ) 3.54 కోట్లు.

ఆ) ప్రభుత్వం ఈ క్రింది పథకాలను అమలు చేస్తున్నది.

I) అర్హులైన లబ్ధిదారులందరికీ సామూహిక ప్రమాద బీమా పథకం (ఆపద్బంధు)

II) 47.89 లక్షల వృద్ధాప్య పింఛన్లు

III) 71.39 లక్షల కుటుంబాలలోని 2.51 కోట్ల మంది వ్యక్తులకు వర్తింప చేస్తూ 8 జిల్లాలలో భీమా (రాజీవ్ ఆరోగ్య శ్రీ) పథకం క్రింద దాదాపు 80 శాతం బిపిఎల్ కుటుంబాలకు వర్తింపు.

IV) ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో 39.80 లక్షల గృహాలు, పట్టణ ప్రాంతాలలో 4.70 లక్షల గృహాల నిర్మాణం.

V) 4.71 లక్షల స్వయం సహాయక బృందాలకు వర్తింపులో వడ్డీ సబ్సిడీ (పావలా వడ్డీ) పథకం.

VI) 1.83 కోట్ల బిపిఎల్ కుటుంబాలకు సబ్సిడైజుడు బియ్యం పథకం క్రింద వర్తింపు.

పై పథకాలకు అదనంగా, చేనేత కార్మికులు, మత్స్యకారులు, వ్యవసాయ కార్మికులు, చిన్నకారు రైతులు, కల్లుగీత కార్మికులు, వడ్డెరలు, రజకులు, గొర్రెల పెంపకందార్లు మొదలకు సంప్రదాయక వృత్తుల వారి కోసం నిర్ధిష్ట సంక్షేమ పథకాలను అమలు చేయుడమవుతున్నది.

వాటితో పాటు, ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు దుకాణాల ఉద్యోగులు, మోటారు రవాణా కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికుల కేటగిరీలలోని అసంఘటిత రంగం కార్మికుల కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నది. ఇందులో కుమార్తె వివాహానికి రూ. 6,000 మంజూరు, మృతి చెందినట్లుయితే రూ. 10,000 ప్రమాద ఆర్థిక సహాయం, క్యాన్సర్, గుండె వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల కోసం రూ. 10,000 ఆర్థిక సహాయం. అంత్య క్రియల ఖర్చుల కోసం రూ. 2,000, 7వ తరగతి, 10వ తరగతి, ఇంటర్ మీడియట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, ఒకేషనల్ శిక్షణలు చదువుతున్న కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు చేరి వున్నాయి.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సార్, తెలంగాణా గురించి తీర్మానం చేయమనండి సార్.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారు ఆ సంగతి ఇక్కడ అయ్యేది కాదు కదా? కిషన్ రెడ్డి గారు మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. నేను చదవి వినిపించాను. అది ఇక్కడ అయ్యే కార్యక్రమము కాదు. మీరు కూర్చోండి. You have expressed yourself. If you want to debate, you will get ample opportunities. దాంట్లో మాట్లాడండి. What can he say. You have just given a very generalized adjournment motion. For your satisfaction I read it out. Kishan Readdy garu, Please sit down and kindly cooperate.

**ఉ.8.40**

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు మంత్రులు రియాక్ట్ కావాలంటున్నారు. కాబట్టి గవర్నమెంటు తరఫున నేను రియాక్ట్ అవుతున్నాను. దయచేసి వారు కూర్చొని సభా కార్యక్రమాలు సవ్యంగా నడుపుకోవడానికి దోహదపడాలని కోరుతున్నాను.

మిస్టర్‌స్పీకర్‌: కిషన్ రెడ్డి గారూ, ప్లీజ్ కోఆపరేట్...... దయచేసి కూర్చోండి.......

శ్రీ జి.కిషన్ రెడ్డి: సార్, తెలంగాణా గురించి తీర్మానం చేయమనండి సార్........

మిస్టర్‌స్పీకర్‌: కిషన్‌రెడ్డి గారూ, you are obstructing the House continuously. Your presence is felt, your adjournment motion has been read out. Your anxiety has been appreciated. You will be given an opportunity to discuss on the subject. Please, sit down.

శ్రీ జి.కిషన్ రెడ్డి: సార్, నేనేమి వెల్ లోకి రాలేదు. ఇప్పుడే కాదు ఇంతవరకు నేను ఒక్కసారి కూడా వెల్‌లోకి రాలేదు......

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, it is my request kindly sit down. దయచేసి కూర్చోండి.....

శ్రీ జి.కిషన్‌రెడ్డి: సార్, నేను కూర్చోకుండా ఇలాగే నిలబడతాను......... నేను ఎవర్నీ డిస్టర్బ్ చేయడం లేదు సార్......

మిస్టర్‌స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్..... క్వశ్చన్ అవర్‌లో ప్రశ్నలు అడిగే వాళ్లకు మీరు ఇలా నిలబడి వుంటే డిస్టర్బ్ కాదా?

శ్రీ జి.కిషన్ రెడ్డి: సార్, మీరు క్వశ్చన్ అవర్ నిర్వహించుకోండి. నేనేమీ మీకు అడ్డం రావడం లేదు. తెలంగాణా గురించి తీర్మానం చేస్తామని గవర్నమెంటు చెప్పమనండి..........

మిస్టర్ స్పీకర్: రాజేశ్వర రావు గారూ, మీరు సప్లిమెంటరీ అడగండి.......

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు (సిరిసిల్ల): అధ్యక్షా, ఈ సాంప్రదాయం బాగుండదు. వారు(శ్రీ జి.కిషన్ రెడ్డి గారినుద్దేశించి) చేసేపని ఇంకో రకంగా చేయమనండి......

మిస్టర్ స్పీకర్: సభా సాంప్రదాయాలు, రూల్స్ గురించి గట్టిగా మాట్లాడితే బాధపడతారు......

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, కిషన్ రెడ్డి గారంటే బాగా చదువుకున్న వ్యక్తి. వారు విషయ పరిజ్ఞానం వున్నవారు. కొంత కాలం పాటు ఈ దేశాన్నిపరిపాలన చేసిన పార్టీ తాలూకు శాసన సభ్యులు. సభ జరుగుతూ వుంటే నేనేమీ చేయనండీ...... లేచి ఇట్లాగే పట్టుకుని నిల్చుంటానంటే అది డిస్టర్బెన్స్ కాదా? సభా సాంప్రదాయాలకు అది విరుద్ధం కాదా? ఇది సాంప్రదాయాలకు విరుద్ధం కాబట్టి దయచేసి ఆలోచించండి. ఇవ్వాళ అయినా సభా కార్యక్రమాలను జరుపుకోవాలని అందరి కోరిక. నేనేమీ మాట్లాడడం లేదంటే..... మాట్లాడకుండా జెస్చర్స్ కూడా పనికిరావు. మీరు అలా కూర్చోని మాట్లాడకుండా వుంటే మర్యాదగా వుంటుంది. కాని నిల్చొని ప్రదర్శన కొనసాగిస్తూండగా పెద్దలు రాజేశ్వర రావు గారిని ప్రశ్న గురించి మాట్లాడమంటే ఆయన ఏమి మాట్లాడతారు? కనుక దయచేసి అర్థం చేసుకోండి........ ఇప్పటికే 14, 15 నిమిషాలైపోయింది. ఇది సబబేనా? బైట మీరేమి మాట్లాడుతున్నా మేమేమీ అడ్డం రాలేదుకదా? ఇక్కడ మీరు అడ్డం రావటం కాదు నిలువూ రావటం కాదు కూర్చోవాలి. కూర్చొని సహకరించండి. సభా కార్యక్రమాలు జరుపుకుందాము. స్పీకర్ గారు పదే పదే చెబుతున్నారు. గవర్నమెంటు వైపు నుంచి నేను అపీల్ చేస్తున్నాను.

దయచేసి ఏసమస్య అయినా ఎక్కడ ఏ రూపంలో ప్రస్తావన చేయాలో ఆ రకంగా చేసుకుందాము. మీరు లేవనెత్తిన సమస్య కాని, మీరు నిల్చున్నసమస్య కాని ఇక్కడ చర్చించే సమస్య కాదు. కాదు. తీర్మానాలు చేసే సమస్య కాదు. దయచేసి మీరు తీర్మానం ఏదైనా పెట్టదలిస్తే పెట్టండి. ఎవరొద్దంటారు? You have got every freedom కానిగవర్నమెంటును మీరే తీర్మానం పెట్టమని ఒత్తిడి చేయటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదు. మీకు స్వేచ్ఛ వుంది. చట్ట నిబంధనలకు అనుగుణంగా స్పీకర్ గారి అనుమతి తీసుకొని మీరు తీర్మానం ప్రవేశపెట్టండి. మీరు రోజూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తారు కదా? అట్లాగే ఒక మోషన్ పెట్టండి. ఎవరొద్దన్నారు? అంతే కాని మీరేమో గవర్నమెంటే తీర్మానం చేయాలని మమ్మల్ని ఒత్తిడి చేయటం సబబు కాదు. కాబట్టి దయచేసి కూర్చొని సహకరించమని మరొకసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ జి.కిషన్ రెడ్డి నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్‌: కిషన్‌రెడ్డి గారూ, ఇప్పుడు మినిస్టర్ గారు సజెస్ట్ చేసినట్లు ఈ రోజు శుక్రవారం కాబట్టి నాన్ అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేసే అవకాశముంటుందని మీకు తెలుసు. You kindly avail those opportunities. You are obstructing the House continuously with its business.

(శ్రీ జి.కిషన్ రెడ్డి గారి నుంచి మళ్లీ అంతరాయం )

మిస్టర్‌స్పీకర్‌: రాజేశ్వర రావు గారూ, you are a senior Member. What should I do? I have given all the suggestions. ఈ సభను ఉపయోగించుకోవటానికి ఏయే అవకాశాలున్నాయో చెప్పాను. తీర్మానం కావాలన్నారు. నాన్ అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేయమని చెప్పాను. వారు గతంలో మూవ్ చేశామన్నారు. మళ్లీ ఒకసారి మూవ్ చేయండి. Nobody stops you. Now, Kishan Reddy Garu, kindly sit down.

శ్రీ జి.కిషన్‌రెడ్డి‌: రెండుసార్లు తీర్మానం పెట్టాను. అది చర్చకే రాలేదు సార్.......

మిస్టర్‌స్పీకర్‌: కిషన్‌రెడ్డి గారూ, ఇప్పుడు పెద్దలు రాజేశ్వర రావు గారిని ప్రశ్న గురించి మాట్లాడమని పిలిచాను. మీరు దయచేసి కూర్చోండి...... మీరు నిలబడతానంటే ఎట్లా?........

శ్రీ జి.కిషన్‌రెడ్డి‌: నేను నిరసన తెలుపుతున్నాను సార్.......

మిస్టర్ స్పీకర్‌: మీరు కేవలం నిలబడి వుండే నిరసన తెలుపుతానంటే అది పద్ధతి కాదు కదా?

శ్రీ జి.కిషన్‌రెడ్డి‌: ఇది ప్రొటెస్ట్ సార్........

మిస్టర్‌స్పీకర్‌: లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు సభలో కూర్చొని పేపర్ చదివారని మీరు అభ్యంతరం తెలిపారు. మరి మీరు నిలబడి పేపర్ పట్టుకుంటే అభ్యంతరం కాదా? You have done this. It cannot be allowed.

శ్రీ జి.కిషన్‌రెడ్డి‌: నేనేమీ డిస్టర్బ్ చేయడం లేదు సార్ కేవలం ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాను.

మిస్టర్‌స్పీకర్‌: కిషన్‌రెడ్డి గారూ, ఈ సభలో ప్రొటెస్ట్ అనేది తెలిపి బైటికి వెళ్లిపోతారు లేకపోతే నిరసన తెలిపి కూర్చుంటారు కాని నిలబడరు కదా? మీరు ప్రొటెస్ట్ తెలిపిన తరువాత కూర్చోవాలి కాని నిలబడకూడదు.

శ్రీ కె.రోశయ్యః  అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు మొదటిసారి ఈ శాసనసభకు వచ్చారు. ఇంకా ఎన్నో తెలుసుకోవాల్సిన అవసరముంది. ఎంత చదువుకున్నా, ఎంత విజ్ఞానమున్నా సభా సాంప్రదాయాలు ఇంకా తెలుసుకోవాలి. అనేకమైన రూలింగ్స్ వున్నాయి. న్యూస్‌పేపర్ చూడవచ్చు కాని చదవకూడదు. నేను చదవలేదు. మీరు నిల్చుని డిస్టర్బ్ చేస్తున్నారు. ఇది సభ నియమావళికి విరుద్ధం. ఎక్కడైనా ఏసందర్భంలో అయినా కూడా మెంబర్ నిల్చుని వుండటం సబబని ఏ స్పీకర్ అయినా రూలింగ్ ఇచ్చారా చెప్పండి? న్యూస్‌పేపర్ చూడవచ్చని అనేకమైన రూలింగ్స్ చూపిస్తాను. న్యూస్ పేపర్ చదవకూడదు, ఇతరులను డిస్టర్బ్ చేయకూడదు. మీకు అన్నీ తెలుసండీ.......

(శ్రీ జి.కిషన్‌రెడ్డి గారి నుంచి మళ్లీ అంతరాయం)

I have got every right sir, వారి కోరిక ఒకటే ఇవ్వాళ వార్తల్లో ఆయన రావాలి. ఆయన ఇవ్వాళ సభను నడనిచ్చేదానికి తయారుగా లేరు.బైట ప్రదనర్శన చేస్తున్నారు. దానికి నాయకత్వం వహించటానికి ఆయన వెళ్లాలనుకుంటున్నారు కాబట్టి తమరు అనుమతిస్తే వారికి సెలవిచ్చి పంపించటానికి ......

## ప్రభుత్వ తీర్మానము

## బి.జె.పి. శాసన సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డిగారి సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker Sir, I beg to move:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of the House for today.

Sri G.Kishan Reddy.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named be suspended from the service of the House for today.

Sri G.Kishan Reddy.

(PAUSE)

The motion was carried and the Member named by the Hon'ble Speaker was suspended from the service of the House for today.

MR. SPEAKER: I request the Hon'ble Member, who is named and suspended from the service of the House to kindly leave the House.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ సభలో సస్పెండ్ అయిన మెంబర్ హౌస్‌లో నుండి వెళ్లిపోవాలి. you have to leave the House.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః సార్ రోశయ్య గారు న్యూస్‌పేపర్ చదువుతున్నారని నేననలేదు. మీరే అన్నారు........

శ్రీ కె.రోశయ్యః స్పీకర్ గారికి లేనిపోనివి ఆపాదించకండి........ మీరు అభ్యంతర పెట్టారన్నారు కాని స్పీకర్‌గారు అభ్యంతరకరం అనలేదు. మీరు దయచేసి వినండి. వారు అనని మాటను వారికి ఆపాదించి

అందరి ఎదుట ఇట్లా మాట్లాడటం పద్ధతా? వారన్నది......... రోశయ్య గారు పేపర్ చదువుతున్నప్పుడు మీరు అభ్యంతరపెట్టారని అన్నారు. నేను న్యూస్‌పేపర్ చదువుతున్నానా? ఎందుకండీ సభలో ఇంత పచ్చి అబద్ధంఆడటం మర్యాదేనా? నేను చదువుతున్నానా? చూస్తున్నాను...... సభ యావత్తూ సాక్ష్యం ......

MR.SPEAKER: Now, Kishan Reddy Garu, please leave the House.

(తెలంగాణా రాష్ట్రంపై తీర్మానం చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణాలో ఒక్క సీటు కూడా రాదని అంటూ గౌ. బిజెపి సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి సభ నుంచి బయటికి వెళ్లిపోయారు.)
ఉ. 8.50

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ కార్మిక శాఖామాత్యులుగారు ఈ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం సుదీర్ఘంగానే ఉంది గానీ, ఇది అసంపూర్ణంగా, అసమగ్రంగా వుంది. కార్మికులకు ప్రయోజనం చేకూర్చే విధంగా లేదు. ప్రత్యేకించి మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే, ఇటీవల కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన అర్జున్‌సేన్ గుప్తాగారికి – మన భారతదేశంలో అసంఘటిత కార్మికుల పరిస్థితులేమిటి, స్థితిగతులేమిటి, వారి సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన సూచనలు ఇవ్వాలని చెబితే, వారు చాలా కష్టపడి,బహుశా భారతదేశంలో అంతటి చక్కటి రిపోర్టు ఎక్కడా లేదు, అటువంటి సమగ్రమైన నివేదికను సమర్పించారు. నివేదిక సమర్పించి ఆరు మాసాలు కూడా గడచిపోయింది. కేంద్ర ప్రభుత్వం దీనిపై కొన్ని చర్యలు తీసుకుంటోంది. అయితే మన రాష్ట్రంలో, మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని బట్టి చూస్తే, ఏమీ పట్టించుకున్నట్లు లేదు. అసంఘటిత రంగంలో కార్మికుల సంఖ్య మూడున్నర కోట్లు ఉండవచ్చని అన్నారు, అందులో అభిప్రాయం లేదు, ఇంకొక 50 లక్షలు పెరగవచ్చు . సంఘటిత కార్మికులు రెండు, మూడు శాతం మాత్రమే వుంటే, రైతులలో 40 శాతం వుంటే, మిగతా వాళ్లందరూ కూడా అసంఘటిత కార్మికులే. అన్ని కులాలలో, వృత్తులలో వున్న ఈ అసంఘటిత కార్మికులందరినీ దృష్టిలో పెట్టుకుని వారికి కావలసిన పని ముట్లు, ఆధునిక ఉత్పత్తి సాధనాలు సమకూర్చి ఉత్పత్తిని పెంచే వారిగా, వాళ్ల సొంత కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా, వాళ్ల కుటుంబాలను వాళ్లే పోషించుకునే విధంగా , వాళ్లు దేశానికి సంపదను సృష్టించి, తర్వాత తమ కుటుంబ సంక్షేమం తామే నిర్వహించుకునే విధంగా , వాళ్లు ఒక గౌరవప్రదమైన పౌరులుగా జీవించడానికి, అవసరమైన సిఫారసులెన్నో అర్జున్ సేన్ గుప్తాగారు తన రిపోర్టులో పొందుపరచారు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదికను గానీ, సిఫారసులను గానీ చూసినట్లు లేదు, పట్టించుకున్నట్లు లేదు. ఇదివరకు పాత ప్రభుత్వం ఉన్నపుడు అసంఘటిత కార్మికుల సమస్యలపై ఒక చట్టం రూపొందించారు. వారి జీతభత్యాలు, ఆదాయం పెంచడం, సంపద సృష్టించడం కోసం ఒక చట్టం రూపొందించారు. అయితే దాన్ని కూడా ఈ ప్రభుతవం అమలులో పెట్టలేదు. కావున ప్రభుత్వం వారు ఇచ్చిన సమాధానం అసంపూర్ణంగా, అసమగ్రంగా ఉండడమేగాకుండా సమస్యకు పరిష్కారం ఏమాత్రం చూపడం లేదు. కాకపోతే వారు చెప్పినట్లు ఐదారు పాయింట్లలో, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఉటంకించారు. అలాగే బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల గురించి చెప్పారు, అందులో మాకెటువంటి అభిప్రాయభేదం లేదు. అయితే వాళ్ల కోసం ప్రభుత్వం ఇది వరకే నిర్వహిస్తున్నటువంటి, అనేక దశాబ్దాల నుంచి నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారానే వాళ్లు బాగుపడతారు అనే పొరపాటు అవగాహన, అశాస్త్రీయమైన అవగాహన, దేశం ఇదివరకు తృణీకరించిన అవగాహనలో వున్నారు . అర్జున్‌సేన్ గుప్తాగారు కరాఖండిగా దాన్ని తృణీకరించి, వాళ్లు మౌలికంగానే వారంతట వాళ్లే బాగుపడడానికి,

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో చాలా పెద్ద మొత్తాలు కేటాయించి అందరికీ ఆధునిక పని ముట్లు, ఆధునిక సాంకేతికను సమకూర్చి గాంధీగారు చెప్పిన స్వావలంబనను అమలుపరచాలని చెబితే, దానికి సంబంధించిన వివరాలు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో లేవు. అందుకు ప్రభుత్వం తమ విధానాలలో మౌలిక మార్పులు తీసుకొస్తుందా? అవసరమైతే ఈ ప్రశ్నను వాయిదా వేసి సమగ్రమైన, న్యాయమైన సమాధానం ఇస్తుందా? మంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ ప్రశ్నకు సంబంధించిన సారాంశం గానీ, దాని బ్యాక్‌గ్రౌండ్ గానీ పెద్దలు రాజేశ్వర రావుగారు చక్కగా చెప్పారు. దానిపై మళ్లీ ఉపన్యాసాలు లేకుండా ఒక ఇద్దరు సభ్యులు ఒక్కొక్క ప్రశ్న మాత్రమే అడగండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేశారు. దానికి సంబంధించిన విధివిధానాలుగానీ, కార్యక్రమాలు గానీ ఇంతవరకు తెలియజేయలేదు. అసంఘటిత కార్మికులను వెల్ఫేర్ బోర్డు ద్వారా ఎలా గుర్తిస్తున్నారు, గుర్తింపు కార్డులు ఏవిధంగా ఇస్తున్నారనే విషయంపై స్పష్టత లేదు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ఈ మూడు రాష్ట్రాలకు ఉన్నతాధికారులను పంపించి అక్కడ అసంఘటిత కార్మికులకు సంబంధించి జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేసి, వాటిని మన రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే దాని ఊసే లేదు. ఏమి రిపోర్టు ఇచ్చారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. నిర్మాణ రంగంలో వున్న అసంఘటిత కార్మికులు గ్రామాలలో, ఎమ్మెల్యేల ఆఫీసులకు వచ్చి రెప్రజెంటేషన్స్ ఇస్తున్నారు. రేపు మార్చి 19 నాడు ' ఛలో అసెంబ్లీ ' కార్యక్రమం వుంది. అడ్డాలలో భవన నిర్మాణ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : వెల్ఫేర్ బోర్డు గురించి చెప్పారు, అసంఘటిత కార్మికుల పడుతున్న ఇబ్బందుల గురించి ఎవ్వరికీ రెండో అభిప్రాయం లేదు. ప్రశ్నలు సూటిగా అడగమని చెప్పాను. సూటిగా ప్రశ్నలు అడగండి, ఒకటి కాదు పది అడగండి. రంగారెడ్డిగారు మీరు అడగండి.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): సార్, పెద్దలు రోశయ్యగారు సభలోనే వున్నారు. మన రాష్ట్రంలో అసంఘటిత కార్మికులు మూడు కోట్లకు పైనే వున్నారు. సిఐటియు నాయకత్వంలో గత సంవత్సరం అనేక జిల్లాలు, అనేక ప్రాంతాలలో పర్యటించి అసంఘటిత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి 50 లక్షల సంతకాలను సేకరించి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆ 50 లక్షల సంతకాలు గల పత్రాలను అందజేయడం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రిగారు – రెండు, మూడు మాసాలలో ప్రక్క రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళలలో ఈ అసంఘటిత కార్మికులకు సంబంధించి ఏవిధమైన చట్టాలు తీసుకొచ్చారో అధ్యయనం చేయించి అదే పద్ధతిలో మన రాష్ట్రంలో కూడా తీసుకొస్తామని చెప్పారు. మంత్రిగారు కొన్ని రంగాలకు సంబంధించిన కార్మికుల విషయం మాత్రమే చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు, రిక్షా కార్మికులు, ట్రాన్స్‌పోర్టు రంగంలో పని చేసే కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఈవిధంగా రకరకాల పనులుచేసే అసంఘటిత కార్మికులు మన రాష్ట్రంలో మూడున్నర కోట్ల మంది వున్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక సమగ్రమైన చట్టాన్ని తీసుకరావాలి. వారి సంక్షేమంపై గవర్నమెంటు ఆలోచించడం లేదు. వీళ్లు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు, పశ్చిమ బెంగాలు గవర్నమెంటు తీసుకొచ్చిన చట్టాలను ఈ గవర్నమెంటు కూడా తీసుకొస్తే బాగుంటుంది . గవర్నమెంటు స్టేటుమెంటు ఇచ్చిందే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి) : అధ్యక్షా, ఇదే సభలో ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి మేమంతా కూడా ఈ అంశాన్ని రెప్రజెంట్ చేశాం . సిఐటియు, ఎఐటియు, ఇతర కార్మిక సంఘాలన్నీ కూడా ఈ విషయాన్ని ప్రభుత్వానికి రెప్రజెంట్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రధానంగా వివిధ వృత్తులలో, అనేక అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులు మూడున్నర కోట్ల మంది వుంటారని చెప్పారు. మొత్తం దాదా పుగా నాలుగు కోట్లు ఉండవచ్చు . ఈ అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలు కోకొల్లలుగా వున్నాయి. ప్రమాదవశాత్తు చనిపోయిన వారు, అంగవైకల్యం కలిగిన వారున్నారు. అయితే వారికి ఒక సమగ్రమైన శాసనమంటూ ఏమీ లేదు. ప్రక్క రాష్ట్రాలకు ఒక సీనియర్ ఐఏయస్ అధికారిని పంపించి అక్కడ ఏవిధమైన చట్టాలు ఈ అసంఘటిత రంగంలో పని చేస్తున కార్మికులకు చేశారో అధ్యయనం చేయిస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరి ఆ అధికారిని ప్రక్క రాష్ట్రాలకు అధ్యయనం నిమిత్తం పంపారా లేదా? వారు స్టడీ చేసి వచ్చారా లేదా? స్టడీ చేసి వస్తే ఏమి రిపోర్టు ఇచ్చారు? ఆరు మాసాలలో ఈ శాసనస భలో చట్టం తీసుకొస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పటి వరకు ఆ చట్టానికి సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టలేదు. అనేక బిల్లులను ప్రభుత్వం సభలో పెడుతోంది, కానీ ఆ బిల్లుకు సంబంధించిన అంశంపై మాత్రం ఇంతరకు ప్రస్తావనే లేదు.
ఉ. 9.00 .

ఈ అసంఘటిత కార్మికులకు సంబంధించిన చట్టాన్ని ఈ ప్రభుత్వం తీసుకొస్తుందా లేదా? అసంఘటి త రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారా లేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. వినోద్: సార్, first let me thank the Members. పెద్దలు రాజేశ్వరరావు గారు and all the other Members చాలా చక్కగా చెప్పారు. ఈ అసంఘటిత కార్మికుల గురించి Central Government is aware of it. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామి ప్రకారం అధికారులు వెస్ట్ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వెళ్లి స్టడీ చేసి రిపోర్ట్ తీసుకొచ్చారు. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్ గురించి మన స్టేట్ని, ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే, మనకి డిఫరెన్స్ కనబడుతుంది. మేరకు వీళ్లకు ట్రైనింగ్ ఇవ్వాలని, ఆపద్బంధు పథకం, వాళ్లకు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తింపచెయ్యాలని ముఖ్యమంత్రి గారి తీసుకున్నారు. అసంఘటిత కార్మికులు through out the country లో మాక్సిమమ్ నెంబర్లో ఉన్నారు. దీనికోసం ఒక లెజిస్లేషన్ పాస్ చెయ్యాలని మన్మోహన్సింగ్ గారిని, ఆస్కార్ ఫెర్నాండేజ్ గారిని కూడా కలిసి, ఈ సబ్జెక్ట్ గురించి చెప్పాను. They have passed one bill in the Rajya Sabha. వాళ్లకు ప్రత్యేకంగా they should get some pension. అని. భారతదేశంలో the number is of very high వాళ్ల దగ్గర ప్రాక్టికల్ మెజర్స్ లేవు. మన ఆంధ్ర రాష్ట్రంలో కన్స్ట్రక్షన్ వర్కర్స్ రకరకాలుగా ఉన్నారు. నేను ఎందుకు కంబైన్డ్ ఎఫర్ట్గా చెబుతున్నానంటే, వీళ్లకు పెద్ద ఎత్తున సపోర్ట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు పెట్టుకొని, పది లక్షల మందికి ఈ ఐ.టి.ఐ ఇన్స్టి ట్యూషన్స్, న్యాక్ ద్వారా కూడా ట్రైనింగ్ ఇస్తున్నారు. They are given Training and all kinds of facilities. వాళ్లు నేర్చుకుంటే పనిచేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ అన్ ఆథరైజ్డ్ సెక్టార్ని మేము ప్రత్యేకంగా తీసుకున్నాము. పెద్దలు మన్మోహన్ సింగ్ గారు ఈ బిల్లును పాస్ చేసిన తరువాత, సోషల్ సెక్యూరిటీ యాక్ట్ క్రింద కొన్ని కార్డ్స్ ఇప్పించడం జరుగుతోంది. వాళ్లకు కార్డ్స్ ఇప్పించిన తరువాత they will get good opportunity to work and they are being an

organized sector. వాళ్లకు హెల్త్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి ఒక ఇన్సూరెన్స్ స్కీమ్, వాళ్ల ఫ్యూచర్ ప్లాన్ గురించి సోషల్ సెక్యూరిటీ కార్డ్‌ని మన్మోహన్‌సింగ్ గారు క్లారిఫై చేస్తున్నారు. ఆ సోషల్ సెక్యూరిటీ కార్డ్ రాగానే వీళ్లకు ప్రొటక్షన్ ఉంటుంది. రాజశేఖరరెడ్డి గారు కూడా వీళ్ల గురించి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా మన దగ్గర వచ్చి చూసి అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌ని సపోర్ట్ చేశారని చెబుతున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేశామని మంత్రి గారు అన్నారు. ఆ బోర్డు ద్వారా ఏ విధమైన కార్యక్రమాలు చేపడుతున్నారు? అన్ని ప్రభుత్వ శాఖల నుండి సెస్ వసూలు చేస్తామని చెబుతున్నారు. సెంట్రల్ యాక్ట్స్ రెండున్నాయి. ఆ యాక్ట్స్ ప్రకారం కేరళ, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాంచల్ ఈ విధంగా అన్ని రాష్ట్రాలలో సిస్టమ్‌ని ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కేరళలో చనిపోయిన వ్యక్తులకి రెండు లక్షల రూపాయలు ఇస్తున్నారు, నాలుగు వందల రూపాయల పెన్షన్ కూడా ఇస్తున్నారు. వెల్ఫేర్ బోర్డ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేసుకొంటున్నారు. బిల్డింగ్ వర్కర్స్ అడ్డాల మీద చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య శ్రీ పెట్టాము, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాము అని కబుర్లు చెబుతున్నారు తప్ప వీటిలో స్పష్టత గాని, చిత్తశుద్ధి గాని లేదు. ముఖ్యమంత్రి గారు పంపించిన టీమ్ ఏ విధమైన రిపోర్ట్ ఇచ్చిందో సర్క్యులేట్ చెయ్యమని మంత్రిగారికి చెప్పండి. వెల్ఫేర్ బోర్డ్ ఏ విధమైన యాక్టివిటీస్ తీసుకుంది, ఎంత సెస్ వసూలు చేసింది, మే 1వ తేదీ నుండి ఎంత మంది చనిపోయారు, ఎంత మందికి పెన్షన్స్ ఇచ్చారో మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు లేరు. వినోద్ గారిని కేంద్రానికి పంపిస్తే బాగుంటుంది. మేము మన రాష్ట్రం గురించి, రాష్ట్ర శాసనసభలో ప్రశ్న అడిగితే కేంద్రం గురించి చెబుతారేంటి ఆయన?

మిస్టర్ స్పీకర్: లెజిస్లేషన్ అఫ్ ది నేషనల్ లెవల్ అనే మాట పై చెప్పారు.

శ్రీ ఎం.ఎ.గఫూర్: మేము ఈ రాష్ట్రంలో ఉండేటువంటి అసంఘటిత కార్మికుల, బాధలు, కష్టాలు చాలాసార్లు ఈ సభలో చెప్పాము. ఒక పెద్ద ప్రదర్శన జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేశారు. అది ఆచరణలోకి రావడం లేదు. ఒక ఇండస్ట్రీ క్లోజ్ అయితే, ఆ ఇండస్ట్రీలో ఉన్న అన్ ఆర్గనైజ్డ్ వర్కర్‌కి ఏ బెనిఫిట్ ఉండదు. బెంగాల్‌లో ఏడు వందల యాభై రూపాయలు నెలకు ఇస్తారు. అట్లాగే కేరళలో బడ్జెట్‌లోనుండి 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వెల్ఫేర్ మెజర్స్ చేస్తున్నారు. తమిళనాడులో కూడా చేస్తున్నారు. అవి అన్నీ చూసి వచ్చినతరువాత అందరికంటే బెస్ట్ మెథడ్ ఈ రాష్ట్రంలో చేస్తామన్నారు. ఎప్పటిలోగా చేస్తారు? రాష్ట్రంలో వాళ్ల గురించి వీళ్లు ఏమి ఆలోచిస్తున్నారో అది చెప్పమనండి.

శ్రీ జి. వినోద్ : అధ్యక్షా, గఫూర్ గారికి ఒక పాయింట్ చెప్పవలసిన అవసరం ఉంది. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్ సోషల్ సెక్యూరిటీ కింద సెంట్రల్ గవర్నమెంట్ has taken a responsibility. స్టేట్ గవర్నమెంట్‌కి వాళ్లు డైరెక్షన్స్ ఇస్తున్నారు. సోషల్ సెక్యూరిటీ కార్డ్స్ గురించి కొన్ని గైడ్‌లైన్స్ ప్రిపేర్ చేస్తున్నారు. సోషల్ సెక్యూరిటీ గురించి వేరే పార్టీ సోదరులతో మాట్లాడి, పార్లమెంట్‌లో దీని గురించి ప్రత్యేకంగా ఒక కమిటీ ఫార్మ్ చేసి దాని గురించి చర్చ చేస్తున్నారు. స్టేట్ గవర్నమెంట్‌కి వాళ్లు ఫండ్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వాళ్లు ఇచ్చే సపోర్ట్‌ని, స్టేట్ గవర్నమెంట్ సపోర్ట్‌ని కూడా కంబైన్ చేసుకొని అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ పెద్దఎత్తున బలపడాలని అందుకోసం ముఖ్యమంత్రి గారు ఒక బోర్డ్‌ని క్రియేట్ చేశారు. దానికి ఛైర్మన్‌గా గోపాల్

గారిని పెట్టారు. ఉమామహేశ్వరరావు గారు వెల్ఫేర్ బోర్డ్ ఏ విధమైన కార్యక్రమాలు చేస్తుందని అడిగారు. ఇప్పటి వరకూ ఈ నాలుగు ఏళ్లలో ఏ ప్రభుత్వం చెయ్యనిది, ప్రత్యేకంగా వారి అభివృద్ధి గురించి ఆలోచిస్తున్నారు. బ్లైండ్ పర్సన్స్ అభివృద్ధి గురించి, వాళ్ల ఎడ్యుకేషన్ గురించి, వాళ్లకు ఏ విధమైన ఫెసిలిటేస్ ఇవ్వాలా అని ప్రత్యేకంగా స్టెప్స్ తీసుకున్నాము. He is asking overnight big revolution. అంటే, కొంచెం కాలేదు. But we are doing our best within the means available. మాకు కొన్ని పద్ధతులున్నాయి, ప్రొసీజర్స్ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన డైరెక్షన్స్ ఫాలో అవుతుంది. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌కి ఎంత సపోర్ట్ ఇవ్వాలో ప్రైమ్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రి గారు మంచి కార్యక్రమాలు తీసుకున్నారు. వాళ్లకు ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా We are taking all possible steps to see that they get maximum benefit.

## ఫామ్ ఆయిల్ తోటలకు మొక్కల సరఫరా

ప్రశ్న నెం. 192 (9317)

శ్రీ డి. వెంకటేశ్వర్లు (తాళ్లరేవు), కె. చిట్టబ్బాయి (అమలాపురం) – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఆయిల్ పామ్ పండ్ల తోటలు పెంచడానికి అవసరమైనంత సంఖ్యలో నారు మొక్కలను సరఫరా చేయడం లేదన్న విషయం వాస్తవమేనా,

ఆ. రాష్ట్రంలోని అన్ని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాలలో ఒకే విధమైన రవాణా వ్యవస్థను నిర్వహించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా,

ఇ. రైతులు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల యాజమాన్యం మధ్య బ్రోకర్ల ప్రమేయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)**

అ. ఆమోదించిన కార్యాచరణ ప్రణాళిక ఆవశ్యకతననుసరించి నారు మొక్కలను సరఫరా చేయడమవుతున్నది.

ఆ. ఫ్యాక్టరీ జోన్లులోని ప్రాసెసర్లు, తమ సంబంధిత ఫ్యాక్టరీ జోన్లలో కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి బాధ్యత వహిస్తారు. వారు కలెక్షన్ సెంటర్ల నుండి ప్రాసెసింగ్ యూనిట్లకు తాజా పండ్ల గుత్తులను తమ స్వంత ఖర్చుతో రవాణా చేసే ఏర్పాట్లకు కూడా బాధ్యత వహిస్తారు.

ఇ. ప్రాసెసర్లకు ప్రాంతాలను కేటాయించినందున, మొక్కల సామాగ్రిని ఏర్పాటు చేసి, తాజా పండ్ల గుత్తుల సేకరణకు వారు బాధ్యత కలిగి ఉన్న కారణంగా రైతులు, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల యాజమాన్యం మధ్య బ్రోకర్ల ప్రమేయం ఏమీ లేదు.

శ్రీ జలగం వెంకట్రావు (సత్తుపల్లి ) : అధ్యక్షా, ఈ పామాయిల్ మొక్కలు ఏవైతే ఉన్నాయో, సరిగ్గా న్ ప్లాన్ ప్రకారం ఇస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం కాలం నుండి ఎంతో అభివృద్ధి జరిగిందని చెబుతున్నారు. గిరిజన ప్రాంతాలలో ఆయిల్ పామ్ మొక్కలను పెట్టాలని గిరిజన రైతులు అడుగుతున్నా మొక్కలిచ్చే పరిస్థితి లేదు. సీడిలింగ్స్ ఇంపోర్ట్ చేసుకునే విషయంలో జాప్యం జరుగుతోంది. నా

నియోజకవర్గంలో నే దాదాపు అయిదు నుండి ఆరు వందల హెక్టర్లకు చెట్లు కావలసిన అవసరం ఉంది. ఆయిల్ పామ్ గుత్తులు ఏవైతే ఉన్నాయో, ట్రాన్స్‌పోర్టేషన్ కోసం కలెక్షన్ సెంటర్స్, నుండి ప్రాసెసింగ్ యూనిట్లకు తాజా పండ్ల గుత్తులను తమ స్వంత ఖర్చుతో రవాణా చేసే ఏర్పాట్లకు కూడా బాధ్యత వహిస్తారని చెబుతున్నారు. దీంట్లో జాప్యం జరుగుతుంది. 12 గంటలలో ట్రాన్స్‌పోర్ట్ చెయ్యకపోతే పాడైపోయే అవకాశం ఉంది. అది ఎవరూ పట్టించుకోవడం లేదు. రైతులకేమో ఈల్డ్‌ని బట్టి రేటు ఇస్తున్నా రు. ఆ రేటు విధానం ఏవిధంగా ఉంది? రేటు ఏ విధంగా పెంచబోతున్నారు? ఈల్డ్ ప్రకారం రైతులకు ఏ విధంగా లాభం చేకూరుస్తున్నారు? ఆయిల్ పామ్ విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుంది. దాని కోసం మన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి? గిరిజనులకు, ఎస్.సి, ఎస్.టి వర్గాల వారికి దీని ద్వారా ఏ విధమైన కార్యక్రమాలు చేస్తున్నారు. రేట్స్, ఆయిల్ పర్సెంటేజ్‌లో ట్రాన్స్‌పరెన్సీ కావలసిన అవసరం ఉంది.
ఉ.9.10

ఆయిల్‌పాం గెలలను రవాణా చేయడం గురించి ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నారు? దానితోబాటు దేశానికి, మన రాష్ట్రానికి అవసరమైన వంటనూనెలను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న ఆయిల్‌పామ్ మనకు ఎంతవరకు ఉపయోగపడుతుంది? ఈ అంశాలన్నింటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలని, తరువాత మరలా నాకొకసారి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మరలా ఒకసారి అవసరమనుకుంటేనే ఇస్తాం.

(తెలుగుదేశం సభ్యులు మంత్రిగారు వ్యవసాయం గురించి తప్ప ఇతర విషయాలగురించి బాగా చెబుతారని అన్నారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అ్నధ్యక్షా, నేను చదువులో సగటు విద్యార్థిని.

మిస్టర్ స్పీకర్ః హరీశ్వర్‌రెడ్డిగారూ, మంత్రిగారు చూడకుండా సమాధానం చెబితే మీరే ఇబ్బందుల్లో పడతారు. చూసి చెబితేనే కరెక్ట్‌గా ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, మంత్రిగారు ఏదైనా మాట్లాడతారు కానీ వ్యవసాయం గురించి చెప్పమంటే చెప్పలేరు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ప్రశ్నవేసిన గౌరవసభ్యులకు ఆయిల్‌పాం విషయంలో అపారమైన అనుభవముంది. వారు చాలా విషయాల్లో ప్రశ్నలు అడిగారు. మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేసేదేమంటే సీడ్లింగ్‌లకు ఎక్కువగా డిమాండ్ ఉన్నందున వాటిని పెంచాలని అడిగారు. వారు చెప్పింది వాస్తవం. కానీ సీడ్లింగ్స్‌ను దిగుమతి చేసుకోవడంలో ఈ సంవత్సరంతోబాటు వచ్చే సంవత్సరం ఉండే డిమాండ్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని వాటిని తయారుచేసుకోవాలి. సీడ్స్, సీడ్‌లింగ్స్‌ను మనం ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి. కావున వాటిని ఇక్కడ అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరముంది. ఈ సంవత్సరానికి అనగా 2007-08 సంవత్సరానికి పదిహేను వేల హెక్టార్లలో అనగా సుమారు 37,500 ఎకరాల్లో సాగుచేయాలని

నిర్ణయించాం. దాని ప్రకారం అవసరమైన సీడ్లింగ్స్ ఉంటాయి. వచ్చే సంవత్సరానికి యాభైవేల ఎకరాలకు పెంచాలని అనుకుంటున్నాం. అందుకు కావలసిన సీడ్లింగ్స్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఈ కార్యక్రమంకోసం భారత ప్రభుత్వం చాలా పెద్దఎత్తున సహకారం అందిస్తున్నది.

గౌరవసభ్యులకు మనవి చేసేదేమంటే భారత దేశంలో రెండు లక్షల అరవై మూడు వేల ఎకరాల్లో ఆయిల్‌పాం తోటలుంటే కేవలం మన రాష్ట్రంలోనే లక్షా అరవై మూడు వేల ఎకరాల ఆయిల్‌పామ్ తోటలున్నాయి. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్‌పాం తోటలు పెంచడానికి మన రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున సహకరిస్తున్నాం. ఆయిల్‌పాం తోటలకు కావలసిన మొక్కలకు డెబ్బై అయిదు శాతం సబ్సిడీ ఇస్తున్నాం, మిగిలిన ఇన్‌గ్రేడియంట్స్‌కు దాదాపు యాభై శాతం సబ్సిడీ ఇస్తున్నాం. మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాలపాటు వారికి కావలసిన సపోర్ట్ ఇస్తున్నాం. పండ్లతోటలు పెంచుకోవడానికి డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవడానికి సబ్సిడీ ఇస్తున్నట్లు, ఆయిల్‌పాం తోటలు పెంచుకోవడానికి కూడా డ్రిప్ ఇరిగేషన్ కోసం డెబ్బై శాతం సబ్సిడీ ఇస్తున్నాం. గౌరవసభ్యులు మాట్లాడుతూ ఆయిల్‌పాం గెలలకు ధర ఏవిధంగా నిర్ణయిస్తారని అడిగారు. 2005వ సంవత్సరంలో టన్ను అయిల్ పాం గెలల ధర 3800 రూపాయలు ఉండేది. ప్రస్తుతం ప్రతి మూడు నెలలకొకసారి అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమీషనర్ అధ్యక్షతన ఉన్న కమిటీ ఆయిల్‌పాం ధరలను నిర్ణయిస్తుంది.

వీటిని ప్రాసెస్ చేయడానికి ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్‌కు ఇంతకు ముందు ప్రాసెసింగ్ యూనిట్‌లు రెండు ఉన్నాయి. గత సంవత్సరం మరొకటి ప్రారంభించాం. ఆయిల్‌పాం ధరలను నిర్ణయించడానికి పన్నెండు శాతం మనం ధరలకు అనుగుణంగా పెంచుకొని ధరలు నిర్ణయించవచ్చు. ఆ విధంగా ఆయిల్‌పాం గెలల ధర నిర్ణయిస్తున్నాం. అందుకు సంబంధించిన ఫైలు కూడా మొన్ననే క్లియర్ చేశాను. ప్రస్తుతం టన్ను ఆయిల్‌పాం ధర రూ. 5381/-లు ఉంది.

ఆయిల్‌పాం తోటల పెంపకం గురించి గిరిజనులను, దళితులకు మీరు ఏవిధంగా సహాయం అందిస్తున్నారని గౌరవసభ్యులు అడిగారు. మొన్ననే శాఖాపరంగా సమీక్ష జరిగినపుడు కూడా ఈ విషయాన్ని చర్చించాం. గిరిజనులు, హరిజనులు ఆయిల్‌పాం సాగుకు అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. అందుకయే ఖర్చులో వారు కనీసం ఇరవై అయిదు శాతం లేదా యాభై శాతం భరించవలసి ఉంటుంది. ఆ స్థోమతు వారికి లేకపోవడంతో వారు ముందుకు రాలేకపోతున్నారు. ఇటీవలనే ఎస్సీ, ఎస్టీలకు, సన్న చిన్నకారు రైతులు లక్షా ఇరవై వేల ఎకరాలలో ఆయిల్‌పాం తోటల పెంపకానికి నూరు శాతం సబ్సిడీని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఆ విషయాన్ని గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారితో, వారి శాఖాధికారులతో చర్చించినపుడు నిర్ణయించడం జరిగింది. అదే విధమైన సపోర్టును దళితులకు, గిరిజనులకు ఇచ్చే ప్రయత్నం చాలా సీరియస్‌గా చేస్తున్నాం.

గౌరవసభ్యులు మరొక ప్రశ్న కూడా అడిగారు. ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న వంటనూనెల ఎంత విదేశీ మారకం విలువ గలవి దిగుమతి చేసుకుంటున్నారని అడిగారు. ప్రతి సంవత్సరం సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించి వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నాం. వంటనూనెల గురించి చాలా పెద్దఎత్తున ప్రయత్నించవలసిన అవసరముంది. ఇప్పుడు మన రాష్ట్రంలో పండిస్తున్న విస్తీర్ణంతోబాటు ఇతర ప్రాంతాలలో కూడా మరో లక్షా యాభై వేల

ఎకరాలలో విస్తీర్ణం పెంచేందుకు సర్వే చేయడం జరిగింది. పెదవేగిలోని నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌వారి సహకారం తీసుకుంటూ కొత్త ప్రాంతాలలో ఆయిల్‌పాం తోటలను విస్తరింపజేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. దీనిలో ఎక్స్‌ప్లాయిటేషన్‌కు అవకాశం లేదు. This is the only industry అని నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను.

ఆయిల్‌పాం ధరలను ప్రతి మూడు నెలలకొకసారి అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమీషనర్ హార్టికల్చరల్ అధికారులతో, రైతులతో, ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశాలుపెట్టి అప్పటికప్పుడు రైతులనుంచి సలహాలను, సూచనలను తీసుకుని ధరలను నిర్ణయిస్తున్నారు. వారికేమైనా ఇబ్బందులుంటే, మా దృష్టికి తీసుకవచ్చినట్లయితే మేం పరిష్కరించడానికి సిద్ధరగా ఉన్నామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, నేను అడిగిన ఒక ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ముఖ్యంగా ఆయిల్‌పాం గెలల రవాణాలో జాప్యం జరగడంవలన రైతులకు చాలా నష్టం జరుగుతున్నది. దానిని నివారించడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారని నేను అడిగాను. మంత్రిగారిని ఇంతకు ముందు కలిసినపుడు ఒక విషయం గురించి చర్చించాం. రాజమండ్రి కేంద్ర కారాగారం చుట్టూ ఆయిల్‌పాం సీడ్ రీసెర్చ్ సెంటర్ ఉంది. దానిని అక్కడనుంచి తరలించమంటున్నారు. దానిని అక్కడనుంచి తరలించాలని అనుకున్నట్లయితే ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట ప్రాంతానికి తరలించండి. అందుకు కావలసిన భూమి కూడా ఇస్తాం. నేను ఈ విషయాన్ని గత మూడు సంవత్సరాలనుంచి ప్రస్తావిస్తున్నాను. దాని విషయమై ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకున్నది? ప్రస్తుతమున్న ప్రాంతం నుంచి వెళ్లగొడితే, ఆయిల్‌పాం రీసెర్చ్ జరగకపోతే రైతులకు ఇబ్బంది కలుగుతుంది. దానితోబాటు యాభై వేల లిమిటేషన్ గురించి ఏమి కార్యక్రమాలు చేసప్తున్నారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు వారి తండ్రిగారు నలభై సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని నాలుగు సంవత్సరాలలో సాధించాలని తొందరపడుతున్నారు. వారి ప్రాంతానికి గతంలో నేను రెండు మూడు సార్లు వెళ్లి చూశాను. అక్కడ బాగా అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతాన్ని చూసినపుడు మాకు ఈర్ష్య కూడా కలుగుతుంది. గౌరవసభ్యులు చెప్పినట్లు వారి దగ్గర ఆయిల్‌పాం మొక్కలు పెంచడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మా అధికారులను కూడా అక్కడికి పంపిస్తాను. అక్కడ ఆయిల్‌పాం మొక్కలు పెంచడానికి అవసరమైన అన్ని లాజిస్టిక్స్ తీసుకుని తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఆయిల్‌పాం గెలలు కోసిన తరువాత పన్నెండు గంటలలోపు ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలించనట్లయితే ఫర్మెంటేషన్ వస్తుందని, గెలలు పాడవుతాయని, దానితో రైతులు నష్టపోతూ ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు చెప్పారు. అటువంటి ఇబ్బంది లేకురా రాష్ట్రంలో పన్నెండు ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేశాం . ఆయిల్‌పాం గెలలను సేకరించడానికి 191 కలెక్షన్ సెంటర్లు ఉన్నాయి. అయినా పన్నెండు గంటలలోపు ఆయిల్‌పాం గెలలను తీసుకవెళ్లడానికి ఇబ్బంది ఉంటే కలెక్షన్ సెంటర్లు ఎక్కువ చేయడానికి కూడా ఏర్పాట్లు చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారికి వ్యవసాయం గురించి మంచి అనుభవముందిగానీ, ఆయిల్‌పాం తోటల గురించి అవగాహన ఉందని నేను అనుకోవడంలేదు. వంటనూనెలను సుమారు ఎనిమిది

నుంచి తొమ్మిదివేల రూపాయల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించి మనం విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ విషయాలన్నింటిపై మాట్లాడడానికి దయచేసి నాకు రెండు నిమిషాల సమయం కేటాయించాలని కోరుతున్నాను.

అంతర్జాతీయంగా వంట నూనెల ధరలు ఈ సంవత్సరం పెరిగినంత ధరలు చరిత్రలో ఎప్పుడూ పెరగలేదు. మా నల్గొండ జిల్లాకు సరిహద్దులో కోదాడ పక్కన కృష్ణా జిల్లాలో ఆయిల్‌పాం వేసిన రైతులను అనుభవాలను బట్టి ధరల విషయంలో గానీ, ప్రాసెసింగ్ విషయంలోగానీ ఆయిల్‌పాం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తుంది. పండ్ల తోటలు వేసినవారికి ఎంత ఆదరణ దొరుకుతుందో పామాయిల్ వేసిన రైతులకు కూడా అదే ఆదరణ దొరుకుతుంది. మంత్రిగారు చెప్పినది అంతా ఆరంభ శూరత్వంగా ఉంది. మంత్రిగారు ఇంతకు ముందు బయోడీజిల్ గురించి చెప్పారు. బయో డీజిల్ ఎక్కడ ఉందో కనిపించడంలేదు. ఆయన కారుకైనా బయో డీజిల్ వినియోగిస్తున్నారో లేదో నాకు తెలియదు. కావున పామాయిల్‌కు సంబంధించి అయినా దయచేసి ప్రాక్టికల్‌గా చూడండి. మీరు కూడా రైతు కుటుంబంనుంచి వచ్చారు. గిట్టుబాటు ధర లేక పామాయిల్ తోటలను రైతులు పక్కనపెట్టే పరిస్థితి ఇంతకు ముందు వచ్చింది. పామాయిల్ తోటలను పెద్ద రైతులు సాగుచేస్తున్నారు తప్ప చిన్న రైతులు సాగుచేసే స్థితిలో లేరు. నిమ్మ సాగుచేస్తున్న రైతులు కూడా గిరాకీ ఉంటే కాస్త లాభం పొందుతున్నారు, గిరాకీ లేనపుడు నష్టాల్లో మునుగుతున్నారు. ఆయిల్‌పాం రైతులు అట్లా కాకూడదు.

ఉ.9.20

ఆయిల్ సీడ్స్‌కు సంబంధించి మనం అభివృద్ధి చేయదలచుకుంటే దాని మీద శ్రద్ధ పెట్టి వాళ్లకు సరియైన శిక్షణ ఇచ్చి, సరియైన పద్ధతుల్లో ఏర్పాటు చేస్తే ఉపయోగం జరుగుతుంది తప్ప, "ఆడండోయ్ భాగవతుల్లారా, చూడండోయ్ జనులారా" అని అంటే అది ఆడేది ఎక్కడ, వీళ్లు చూసేది ఎక్కడ వస్తేనే మీ అభివృద్ధి, లేకపోతే లేదు అని అంటే ఎట్లా? ఈ పామాయిల్ అభివృద్ధి విషయంలో మీకు శ్రద్ధ ఉండాలి. ప్లాంట్స్ గానీ దీనికి సంబంధించి ప్రాసెసింగ్ గానీ పామాయిల్ అభివృద్ధి విషయంలో లేదు. దీన్ని మీరు రైతు కాన్సెప్ట్ ప్రభుత్వం కాబట్టి అదనంగా ఏమి చేయబోతున్నారో చెప్పండి. ఇంతకు ముందు ఉన్నదే చెప్పకండి.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు మీ పర్యటనలో ఒకసారి నర్సింహయ్య గారిని కూడా మీరు తీసుకు వెళ్లాలి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు చెప్పిన మాటలు నూటికి నూరు పాళ్లు నిజమే. వ్యవసాయంలో అనుభవం ఉన్నా, ఆయిల్ పామ్‌లో ప్రాక్టికల్‌గా నాకు అనుభవం లేదు. అంటే నేను ఆయిల్ పామ్ రైతును కాను. దురదృష్టమేమంటే నేను అనంతపురంలో పుట్టి అక్కడ 1200 అడుగుల బోరు వేసినా నీళ్లు దొరక్కపోవడం. ఆయిల్‌పామ్‌కు విపరీతమైన నీళ్లు కావాలి. వచ్చే జన్మలో అటువంటి ప్రాంతంలో పుడితే తప్పకుండా ఆయిల్ పామ్ తోటలు కూడా పెంచుతాను. ఈ జన్మలో నేను ఆయిల్‌పామ్ తోటలు పెంచే అవకాశం నాకైతే లేదు.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : పండ్ల తోటలు ఉన్నాయి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఉన్నాయి, నాకు పండ్లతోటలు ఉన్నాయి. మా ఫ్యామిలీకి 70 ఎకరాల పండ్లతోటలు ఉన్నాయి, నో ప్రాబ్లమ్. అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను మనవి చేసేది, ఈరోజు మనం మలేసియా నుంచి ఇతర ప్రాంతాల నుంచి వంట నూనెలు దిగుమతి చేసుకొనే పరిస్థితి ఉంది. అక్కడ ఎంత ప్రమాదకరమైన పరిస్థితి ఉందంటే, అక్కడ పండిస్తున్న ఆయిల్‌పామ్‌ను బయో డీజిల్‌కు కన్వర్ట్ చేస్తున్నారు. దాని ద్వారా విపరీతంగా ధరలు పెంచడం జరిగింది. ఎల్లో రెవల్యూషన్ అని స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారు ప్రయత్నం చేసినా గానీ ధరలు అదుపులోకి రాలేదు. అందుచేతనే మన రాష్ట్రంలో 1992 సంవత్సరంలో శ్రీ నేదురుమల్లి జనార్థన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించింది ఇది. 2004 సంవత్సరం వరకు ఈ రాష్ట్రంలో 70000 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు వస్తే , కేవలం ఈ నాలుగు సంవత్సరాల్లోనే 90000 ఎకరాలకు పైబడి తెచ్చాము. నేను హామీ ఇచ్చేదేమంటే వచ్చే సంవత్సరం 50000 ఎకరాలు అదనంగా తీసుకు రాబోతున్నాము. రైతులకు బాగా లాభాలు ఉన్నాయి. ఆబ్సెంట్ ల్యాండ్ లార్డు ఉంటే ఎకరాకు రు.30000/- వస్తుంది. బాగా చేస్తే ఎకరాకు రు.40000/- నుంచి రు.50000/- దాకా ఖచ్చితంగా మిగులుతోంది. ఈ ధరల పెంపుకు కూడా మేము మెకానిజమ్ చేస్తున్నాము. అందులో రైతులున్నారు, అధికారులున్నారు, ప్రాసెసర్స్ ఉన్నారు. ప్రతి మూడు మాసములకు ఒకసారి ఇంటర్నేషనల్ లెవల్‌లో ఆయిల్ ధరలు పెరిగే కొద్దీ, భారత ప్రభుత్వంలో పెట్రోలియమ్ ఉత్పత్తులు ఏ విధంగా నిర్ణయం చేస్తారో, ఆ విధంగా ఆయిల్ ధరలు పెరిగే కొద్దీ రైతుల ధరలు కూడా పెరుగుతాయని నేను హామీ ఇస్తున్నాను. ఎస్సీలు, ఎస్టీలకు వచ్చే సంవత్సరం
నేను రూరల్ డెవలప్‌మెంట్ మంత్రి గారు సమావేశమయ్యి మనకు ఎక్కడ భూగర్భజలాలు బాగుండి చేయడానికి అవకాశం ఉండి వంద శాతం సబ్సిడీతో ఇచ్చి వాళ్లకు ఈ తోటలు పెంచడానికి చర్యలు తీసుకొంటున్నాము.

## మెట్రిక్ అనంతర, మెట్రిక్ పూర్వ విద్యార్థులకు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ వసతి గృహాలు

ప్రశ్న నెం. 193(9176)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayangutta), Mumtaz Ahmed Khan (Yakutpura), Md.Muqtada Khan (Kaaarwan), Syed Ahmed Pasha Quadri (Charminar), Mohd.Moazam Khan(Asifnagar) - Will the Minister for Energy and Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that the Minorities Welfare Department is opening hostels for Post-Matric and Pre-Matric students from the academic year 2007-08;
b) If so, the details of such hostels and their location, present sanctioned strength in each hostel and date of commencement of functioning;
c) Whether additional budget being allocated for financial year 2008-09 for increasing the strength in these hostels and for opening of new hostels; and
d) If so, the details thereof?

**MINISTER FOR ENERGY AND MINORITIES WELFARE (SRI MOHD.ALI SHABBIR):**

a) Yes Sir.
b) Pre-Matric hostels -11
(Girls - 5 and Boys -6)
Post-matric hostels - 17
(Girls -5 and Boys -12)
With regard to location, sanctioning strength etc., a statement is enclosed.
c) Yes Sir.
d) The Government has allocated budget of Rs.600.00 lakhs for starting of Pre and Post-Matric hostels during the current year 2007-08 for minorities on par with

B.C. students in the State. For the financial year 2008-090, substantial budget is being allocated.

جناب سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! منسٹر صاحب نے جو جواب دیا، اس میں سب سے پہلے میں اس کی وضاحت چاہتا ہوں کہ کیا یہ صحیح ہے کہ حیدرآباد میں پری میٹرک ہاسٹل کو پوسٹ میٹرک ہاسٹل میں تبدیل کر دیا گیا ہے؟ دوسری بات یہ ہے کہ ضلع واری جو پری میٹرک ہاسٹلس شروع کئے گئے ہیں، ان میں کتنے طلبہ شریک ہوئے، اور اس میں کتنے کی گنجائش ہے؟ پوسٹ میٹرک ہاسٹلس کیوں شروع نہیں کئے گئے، اس کی کیا وجہ ہے جبکہ جاریہ تعلیمی سال ختم ہو رہا ہے؟ کیا آئندہ سال بھی اس کو شروع کیا جا رہا ہے یا نہیں؟ میں اس کی وضاحت چاہتا ہوں۔ محبوب نگر میں ابھی تک پوسٹ میٹرک ہاسٹل کیوں شروع نہیں کیا گیا؟ ہاسٹل کی عمارتوں کو جو کرائے پر لینے کی کوشش کی جا رہی ہے، اس میں کرایا بہت کم مقرر کیا گیا جس کی وجہ سے عمارتیں نہیں مل رہی ہیں۔ کلکٹروں کی جانب سے بھی زمینوں کا الاٹمنٹ نہیں ہو رہا ہے، اس کی کیا وجوہات ہیں؟ میں وضاحت چاہتا ہوں۔

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ప్రభుత్వం యొక్క ఆలోచన మంచిదే, ఎందుకంటే గతంలో ఎప్పుడూ లేదు ఈ హాస్టళ్లు ఏర్పాటు చేయడం మంచి ఆలోచన. సమాధానాలు ఇచ్చిన దాంట్లో 11 హాస్టళ్లను ప్రారంభించలేదు. ఊరు ఫిక్స్ చేశారు, ప్రాంతాన్ని గుర్తించలేదు. దీంట్లో ఇబ్బంది ఏమిటంటే ఎస్టాబ్లిష్‌మెంట్ లేదు. మైనారిటీ డిపార్టుమెంటులో ఈ హాస్టళ్ల బాధ్యత మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌లకు అప్పజెబుతున్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ వాళ్లు వాళ్ల పని వాళ్లే చేయలేకపోతున్నారు. కొత్తగా వచ్చిన ఈ హాస్టళ్ల వ్యవహారం వారికి తెలియదు, పైగా ఇంటరెస్ట్ కూడా లేదు, పని జరగడం లేదు. కాబట్టి దయచేసి మైనారిటీ వెల్‌ఫేర్‌కు సంబంధించి హాస్టళ్లను మెయిన్‌టెయిన్ చేయడానికి ఒక డైరెక్టరేట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

రెండో విషయం, హైదరాబాదు తరువాత అత్యధిక మైనారిటీ పాపులేషన్ కర్నూల్ జిల్లాలో ఉన్నది. మాకు కొన్ని మైనారిటీ హాస్టళ్లు ఇచ్చారు, దానికి నేను కాదనడం లేదు. కానీ పోస్టు మెట్రిక్ బాలికల హాస్టళ్ల అవసరం ఉంది. మా దగ్గర అక్కడ యునానీ కాలేజీ ఉంది. యునానీ కాలేజీకి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమ్మాయిలు ఎక్కడ ఉండాలో అర్థం కావడం లేదు. అట్లాగే ఉర్దూ కాలేజీ కూడా ఉన్నది. కాబట్టి దయచేసి మంత్రి గారిని కర్నూల్‌లో పోస్ట్ మెట్రిక్ బాలికల్ హాస్టల్ ను మంజూరు చేయమని కోరుతున్నాను. డైరెక్టరేట్ ఏర్పాటు చేస్తే ఈ పనులన్నీ తొందరగా అయిపోతాయి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

శ్రీ షేక్ నాసర్ వలి (విజయవాడ – వెస్ట్): చాలా సంతోషం. అయితే హాస్టల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి బాధ్యతలు అప్పజెప్పాల్సిన అవసరం ఉన్నది. అలా కాకుండా మైనారిటీ సంస్థల ద్వారానే చేయాలంటే అది ఇప్పుడున్న పరిస్థితి అనుకూలంగా లేదు. కాబట్టి దానికి ప్రత్యేకమైన విభాగాన్ని కేటాయించి దానికి కావలసిన వసతులు ఇవ్వాలి. హాస్టళ్లకు కావలసిన అన్నీ వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. తరువాత విజయవాడ నగరంలో గానీ లేదా ఇతర ప్రాంతాలలో గానీ ఉర్దూకు సంబంధించి టీచర్లను నియమించి ఆ టీచర్ల ద్వారా ఉర్దూకి కోచింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉంది. దాని ద్వారా ఉపయోగం ఉంటుంది. విజయవాడ నగరంలో ఉర్దూ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయవలసిన

అవసరం ఉంది. దానికి కూడా చర్యలు తీసుకొని, ఉర్దూకి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ మైనారిటీ హాస్టళ్ల అవసరం దాదాపు అన్నీ డివిజన్లలో అవసరం. పిల్లలు చాలా మంది కాలేజీలకు వస్తున్నారు. కరీంనగర్‌లో పార్లమెంటు బై ఎలక్షన్స్ కంటే ముందు మెడ్‌పల్లిలో హాస్టల్ ఓపెన్ చేస్తామని ఒక ఆర్డర్ వెళ్లింది. ఆర్డర్ వెళ్లిన తరువాత కూడా అది ఇంతవరకూ అమలు కాలేదు. దయచేసి ఒక వేళ ఆర్డర్ లాప్స్ అయిపోతే మరలా కొత్త ఆర్డర్ ఇచ్చైనా గానీ ఆ హాస్టళ్లు ఓపెన్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలలో అసలు అధికారులు ఎవరూ ఉండడం లేదు. ఎవరో ఒక్కరే కనిపిస్తుంటారు. మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసులో స్టాఫ్ ఎప్పుడూ ఉండరు. దయచేసి స్టాఫ్‌ను వేసి, కరీంనగర్ జిల్లాలో హాస్టళ్లను ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ. 9.30

శ్రీ వి. నరేందర్ రెడ్డి: హాస్టళ్లకు సంబంధించి మెట్రిక్‌గానీ, పోస్ట్‌మెట్రిక్ గానీ మేజర్ మైనారిటీలు ఉన్న ఏరియా అయిన వరంగల్ లో ఒక్కటి కూడా పెట్టలేదు. ఇది చాలా అన్యాయం సార్. హైదరాబాదు తరవాత అంతే ప్రాధాన్యమున వరంగల్ జిల్లాలో పెట్టకపోవడం గురించి మంత్రిగారు చెప్పాలి. ఇంకా 13,14 చోట్ల ఇంకా ప్రాంతాలనే గుర్తించలేదని చెబుతున్నారు. మరి వచ్చే అకడమిక్ సంవత్సరంలోపల అవి మొదలవుతాయా? లేదా? అనేది మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

جناب محمد علی شبیر: اسپیکر صاحب! آپ جانتے ہیں کہ ہماری گورنمنٹ اور وزیراعلیٰ جناب راج شیکھر ریڈی صاحب چاہتے ہیں کہ اقلیتی طلبہ کو تعلیم کی سہولتیں دی جائیں۔ اس لئے طلبہ کو اسکالرشپس کے ساتھ ساتھ ڈسٹرکٹ یا تعلقہ ہیڈکوارٹرس پر پری میٹرک، پوسٹ میٹرک اور ریسڈنشیل اسکولوں کے طور پر ان کو رہنے کی سہولت دی جائے تاکہ وہ معیاری تعلیم حاصل کرسکیں۔ ان کے quality education کے لئے ریسڈنشیل اسکول ہاسٹل کو ضروری سمجھ کر حکومت نے گذشتہ سال یہ پروگرام شروع کیا۔ اس سلسلہ میں جناب سید احمد پاشاہ قادری صاحب نے استفسار کیا کہ محبوب نگر اور حیدرآباد میں ان ہاسٹلوں کو کیوں شروع نہیں کیا گیا۔ حیدرآباد میں پیپر پبلیسٹی کرنے کے باوجود بھی طلبہ کی تعداد جو بہت کم آئی ہے، دوبارہ اس سلسلہ میں نوٹفکیشن جاری کرکے طلبہ کی تعداد کو بڑھانے کی کوشش کی جائے گی۔ محبوب نگر میں ہم ہاسٹل کا location دیکھ چکے ہیں۔ کلکٹر نے ہمیں زمین کا الاٹمنٹ دے دیا ہے۔ وہاں پر بہت جلد ہاسٹل کی تعمیر شروع کی جائے گی۔ اسی طریقہ سے ایم اے غفور صاحب نے کہا کہ یہ بھی حقیقت ہے کہ ماضی میں محکمہ اقلیتی بہبود کا بجٹ بہت کم تھا۔ ہماری گورنمنٹ آنے سے پہلی اس کا بجٹ صرف چھتیس کروڑ تھا، جبکہ آج 181 کروڑ کا بجٹ ہے۔ اسٹاف کو بھی بدلنا ضروری ہے اور مزید اسٹاف کی ہم کو ضرورت ہے۔ اس کے لئے ہم عنقریب حکومت سے یہ گذارش کررہے ہیں کہ اس کے لئے مزید اسٹاف دیا جائے۔ لیکن حال ہی میں منعقدہ کیبنٹ میٹنگ میں ہمارے لئے حکومت نے وارڈن کے پوسٹوں کی منظوری دی ہے۔ لہذا ہم جو ہاسٹلس شروع کررہے ہیں، وہاں پر ہم نئے وارڈنس کا تقرر کریں گے۔ حیدرآباد کے بعد کرنول میں مسلم آبادی زیادہ ہے، اور ہندوستان میں دو ہی ضلع مسلم آبادی کی کثرت کے سلسلہ میں identify کئے گئے ہیں، ان میں کرنول ضلع شامل ہے۔ اس لئے وہاں پر ہم پری میٹرک ہاسٹل دے چکے ہیں۔ وہاں پری میٹرک ہاسٹل میں طلبہ کی تعداد 100 ہے لیکن ہمارے غفور صاحب پری میٹرک سے ہٹ کر پوسٹ میٹرک کے بارے میں کہہ رہے ہیں۔ ہم دیکھتے ہیں کہ وہاں پر اس کی ضرورت محسوس ہو رہی ہے۔ اس کو ہم ضرور examine کرکے آئندہ مالیہ سال کے لئے کوشش کریں گے۔ پوسٹ میٹرک میں اگر طلبہ پورے نہ ہوں تو پری میٹرک اور پوسٹ میٹرک دونوں کو ملانے کے لئے ہم غور کرسکتے ہیں۔ اس کے ساتھ ساتھ ہم نے بارہ ریسڈنشیل اسکولس کو بھی منظور کیا ہے۔ اس کے لئے ہم نے آندھرا پردیش ریسڈنشیل اڈوکیشنل انسٹیوشن سوسائیٹی کا تعاون حاصل کیا ہے۔ حکومت آندھرا پردیش نے یہ فیصلہ کیا ہے کہ بی سیز اور اقلیتوں کے ریسڈنشیل اسکولس کے لئے فنڈس وہ دے گی، لیکن اس کے arrangements، اس کو چلانے کا انتظام، یہ سارا APRC والے کریں گے۔ اس کے ساتھ ساتھ ناصر ولی صاحب کا سوال ہاسٹل وارڈنس کے بارے میں تھا۔ بے شک ہاسٹل وارڈنس ماضی میں نہیں تھے لیکن اب وہ آ چکے ہیں۔ کرشنا ڈسٹرکٹ کے لئے بھی ہم نے ایک ریسیڈنشیل اسکول کی منظوری دی ہے۔ وجئے واڑہ میں پوسٹ میٹرک اور پری میٹرک دونوں ہیں۔ وہاں پر تعلیمی سلسلہ شروع بھی ہو چکا ہے لیکن طلبہ کی تعداد کو بڑھانے کے لئے ہم ایم ایل ایز اور سب سے گذارش کرتے ہیں کہ جتنی sanctioned strength ہے، اتنی تعداد نہیں آرہی ہے۔ اس کے لئے آپ لوگوں کی مدد کی ضرورت ہے تاکہ ہم وہاں تعداد کو بڑھاسکیں۔ اگر اس سلسلہ میں آپ کے پاس کوئی مشورے ہوں تو آپ بتائیں کہ تعداد میں کس طرح اضافہ کیا جاسکتا ہے۔ معزز رکن نے Higher Education کے بارے میں بھی کہا ہے۔ میں اس کو

Higher Education Minister کو اس سلسلہ میں سفارش کرتا ہوں، آپ بھی ان سے بات کیجئے۔ ہمارے کومی ریڈی راملو صاحب نے میٹپلی میں ہاسٹل کے لئے کہا ہے۔ میٹپلی میں پری میٹرک یا پوسٹ میٹرک ہاسٹل جو بھی قائم کیا جا سکتا ہے، اس پر بھی ہم غور کریں گے۔ ورنگل کے لئے جو بات کی گئی ہے، ہم نے وہاں ریسڈنشیل اسکول sanction کیا ہے۔ وہاں پر ہمارے چیف منسٹر صاحب نے سنگ بنیاد بھی رکھا ہے، جہاں کلکٹر نے ہم کو زمین الاٹ کی۔

కలెక్టరు గారు 10 ఎకరాల భూమిని అలాట్ చేశారు. కానీ లాండ్ డిస్ప్యూట్ వచ్చింది దాంతో ఆగిపోయింది. కలెక్టరుగారితో పదే పదే అడుగుతున్నాము. తక్షణమే మాకు లాండ్ హాండోవర్ చేస్తే అక్కడ ఆరు కోట్ల రూపాయల వ్యయంతో బిల్డింగ్ కట్టి వచ్చే సంవత్సరంలో 5 వతరగతి లో ఎ,బి,సి,డి అనే నాలుగు సెక్షన్లతో 140 మంది విద్యార్థులతో మొత్తం 1200 మంది విద్యార్థులతో మేము ఒక రెసిడెన్షియల్ స్కూలు మొదలు పెడుతున్నాము. తక్షణమే అక్కడ కలెక్టరుగారితో ....

శ్రీ వి. నరేందర్ రెడ్డి : ఆ డిస్ప్యూట్ తేలేటట్లు లేదు సార్.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : టెంపరరీగా స్టార్ట్ చేసేందుకు బిల్డింగు కూడా తీసుకుంటున్నాము. మా ఉద్దేశ్యమేమంటే 12 రెసిడెన్షియల్ స్కూల్స్ని మేము శాంక్షన్ చేస్తే 7 ప్రాంతాలలో స్థలం వచ్చింది. రంగారెడ్డి జిల్లాలో శంషాబాదులో, మెదక్ జిల్లాలో జహీరాబాదులో, మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తిలో , నెల్లూరులో స్థలాలు హాండోవర్ చేసుకున్నాము. నల్గొండ, కర్నూలు, నిజామాబాదులలో లాండ్ హాండోవర్ చేసుకున్నాము. కానీ వరంగల్, కృష్ణా, అనంతపురం, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో ఇంకా లాండ్ హాండోవర్ కాలేదు. లాండ్ హాండోవర్ చేసుకోగానే 1200 మంది విద్యార్థులతో రెసిడెన్షియల్ స్కూల్స్ని గురుకుల పాఠశాల స్టాండర్డ్స్తో మొదటిసారిగా ఇంగ్లీషు మాధ్యమంలో, ఉర్దూ రెండవ మాధ్యమంగా ప్రారంభించడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం ఏమిటంటే Integrated Hostels 5 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు కంప్లీట్గా తీసుకురావాలని మా ఉద్దేశ్యం. వీటిని A.P Residential Educational Institution వాళ్లు నడుపుతారు. కానీ ఎక్స్పెండిచర్ మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ఇస్తారు. అధ్యక్షా, ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాల మేరకు తప్పనిసరిగా వచ్చే అకడమిక్ సంవత్సరంలో ఫుల్ఫ్లెడ్జ్గా అమలు చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.40

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, I have heard the reply given by the Hon'ble Minister. I would like to inform that there are some points, which are not covered by the Hon'ble Minister and through you I would like to bring the same to his kind notice.

The first and foremost point is that the Government has declared that the students belonging to the minority community would be treated on par with the backward classes students. I would like to know from the Hon'ble Minister whether the students in post matric and pre-matric hostels would be treated on par with the backward classes students or not?

Secondly, the Hon'ble Minister in his reply stated that the Government has sanctioned twelve post matric hostels, however only one hostel is so far started and

became operational. I do agree with the reasons explained by the Hon'ble Minister because there are no takers for these hostels. Further, the Government is planning to set up these hostels in the rented buildings and they are following the G.O., issued on 27-02-1997. We can very well imagine that the rents fixed in the year 1997 would be much less. The Government is planning to follow the ten years old G.O. Sir, the reason for not taking the hostel facility by the students is that the buildings are not proper and we are aware that the Government is not paying the rents properly to the owners of these buildings. And many school buildings are getting closed because of non-payment of rents.

Thirdly, I would like to know from the Hon'ble Minister whether the pre-matric and post matric hostels for the minorities would have the mess facility or not? As far as my knowledge goes, the pre-matric hostels would have the mess facility and the post matric hostels do not have the mess facility. They have been given Rs.500/- and the students have been asked to cook themselves, eat themselves. The students are made to cook, eat and then go to the schools. How is it possible? However, in respect of backward classes students the Government is paying them mess charges and cosmetic charges but the same is denied to the minorities hostels.

I would also like to know whether there is any proposal with the Government to ask the District Collectors to allocate land for taking up construction of these minorities hostels? And if the District Collectors' allocate land for taking up construction of these hostels through the Minorities Welfare Department, is there budget provision for the Minorities Welfare Department to take up the construction activity? Further, my learned friend Gafoor saheb has asked about establishment of Directorate and I feel that it is a must. I strongly believe that establishing the Commissionerate is most important and way back in the year 1993 the cabinet has given approval. Again in the year the Government has issued G.O.Ms.No.37, dated 13-06-1996. Why are these G.Os' not implemented? Wherever the Government Orders are benefiting the Minorities …

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! جن .G.Os سے اقلیتوں کو فائدہ پہنچتا ہے، ان کو آپ implement نہیں کرتے۔ 1997ء کا جی او جو -/400 اور -/600 روپے کی بات کرتا ہے، اس کو آپ implement کرتے ہیں۔

جناب اسپیکر صاحب: جی ابھی بتائیں گے منسٹر صاحب۔

جناب محمد علی شبیر: اسپیکر صاحب! پہلی بات تو یہ ہے کہ R&B Department یہ ریٹ مقرر کرتا ہے۔ جو جی او، بی سی ویلفیر ہاسٹلس کے لئے ہے، وہی جی او اقلیتی بہبود ہاسٹلس کے لئے ہے۔ دونوں کے لئے ایک ہی uniformity ہے۔ معزز رکن نے ریٹ بڑھانے کی بات کی ہے، میں بھی اس سے متفق ہوں کہ ریٹس پرانے ہیں، لیکن یہ سب کے لئے یکساں ہیں۔ اقلیتی بہبود کے لئے پرانا ریٹ، اور بی سی ویلفیر کے لئے نیا ریٹ، ایسا نہیں ہے۔

جناب محمد علی شبیر: اسپیکر صاحب! دوسری بات یہ ہے کہ بارہ پری میٹرک ہاسٹلس میں سے اب تک ہمارے پاس حکومت نے زمین دی ہے گورنمنٹ لیول میں چار جگہوں پر ہمیں 23 ایکڑ زمین ملی ہے۔ 16 پوسٹ میٹرک ہاسٹلس کے لئے ہم کو انیس ایکڑ زمین ملی ہے۔ بارہ ریسڈنشیل اسکولس کے لئے سات جگہوں پر 43.40 ایکڑ، یعنی اب تک 85 ایکڑ زمین حکومت کو اس سلسلہ میں ملی ہے۔ آج کل کلکٹرس بہت اچھا response دے رہے ہیں۔ اس کے ساتھ ساتھ بی سیز کے بالکل برابر اقلیتی بہبود ہاسٹلس کے طلبہ کو Mess Charges دئے جا رہے ہیں۔ ہوسکتا ہے جیسا کہ ہمارے اکبرالدین اویسی نے کہا کہ کچھ ہاسٹلوں میں طلبہ کو خود پکا کر کھانا پڑھ رہا ہے۔ ماضی میں ہاسٹلوں میں وارڈنس نہیں تھے۔ گورنمنٹ نے وارڈنس کے تقرر کے لئے محکمہ اقلیتی بہبود کو اجازت دی ہے۔ ہم وارڈنس کے تقرر کے لئے پیپر نوٹفکیشن بھی دے چکے ہیں۔ وارڈنس کا انتخاب ہونے کے بعد طلبہ کو quality food دیا جائے گا۔ Mess charges لے کر ہر چیز کا انتظام کیا جائے گا۔ ہماری یہ خواہش ہے کہ اگر permanent building بن جائے تو وہ total infrastructure کے ساتھ ہوگی۔ Private buildings میں جتنی سہولیات ہم دینا چاہ رہیں ہیں، وہ نہیں دے پا رہے ہیں۔ یہ ایک حقیقت ہے۔ اسی لئے اب تک بارہ میں سے چار گورنمنٹ، اور پوسٹ میٹرک میں سولہ میں سات، اور ریسڈنشیل اسکولس میں بارہ میں سے سات جگہ ہم نے زمین حاصل کر لی ہے اور APRC والوں کو، A.P.Residential Educational Institutions والوں کو ریسڈنشیل اسکولس کی تعمیر کے لئے، حال ہی میں چیف منسٹر صاحب نے ایک pattern بنایا ہے۔ بی سیز، ایس سیز، ایس ٹیز، سب کے لئے design pattern ایک ہی دیا گیا ہے۔ اس pattern کو چلانے کا سسٹم تعمیر کرنے کے لئے بھی ایک علحدہ محکمہ چاروں ہاسٹلس کے لئے، residential school, SC, ST, BC, Minorities ہاسٹل maintenance کے لئے چند دن میں تعمیر کئے جانے کی امید ہے۔

جناب محمد علی شبیر: اسپیکر صاحب! اس کے ساتھ ساتھ ہم نے ہاسٹلس کی تعداد بڑھانے کے لئے کافی بجٹ دیا ہے۔

جناب اسپیکر صاحب: آپ نے کافی انفرمیشن بھی دیا ہے۔

جناب محمد علی شبیر: جی ہاں، جی ہاں۔ اس مرتبہ چھ کروڑ روپے ہاسٹلس کے maintenance کے لئے، 10 کروڑ روپے خاص کر لڑکیوں کے ہاسٹل بلڈنگس کے لئے اس سال بجٹ میں دئے گئے ہیں، اور پانچ کروڑ روپے residential schools کے لئے ہے، تین کروڑ روپے Girls Residential Schools کے لئے ہیں۔ اس طریقہ سے 24 کروڑ روپے اس سال صرف عمارتوں کی تعمیر کے لئے ہیں۔ گذشتہ سال ہم جن عمارتوں کی تعمیر نہیں کر سکے، اس کے بھی چودہ کروڑ روپے اور اس سال کے پیسے بھی ہمارے پاس موجود ہیں۔ اس طریقہ سے حکومت کے پاس کافی پیسے ہیں۔ جہاں جہاں ہم کو کلکٹروں نے زمین الاٹ کی ہے، ہم بڑے پیانے پر وہاں چھ چھ کروڑ کے residential buildings تعمیر کریں گے۔ ہر کلاس میں چار سیکشن ہوں گے۔ ان ہاسٹلوں میں پانچویں سے بارھویں جماعت تک کے تقریباً بارہ سو طلبہ کی رہائش کا انتظام کیا جائے گا۔

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! Directorate or Commissionerate کے بارے میں منسٹر صاحب نے کچھ نہیں کہا۔ Mess Charges کے بارے میں بھی کہنا چاہئے۔

جناب محمد علی شبیر: اسپیکر صاحب! Directorate or Commissionerate کے بارے میں بہت دنوں سے اس کا مطالبہ ہے۔ ماضی میں جب Commissionerate بنانے کی بات کہی گئی تھی، بہت سے لوگوں کی طرف سے اس کی مخالفت کی گئی تھی، اس لئے اس وقت اس تجویز کو ملتوی کر دیا گیا تھا۔ لیکن آج کے حالات میں جبکہ محکمہ اقلیتی بہبود اتنا بڑا ہو گیا ہے، اس کو مانیٹر کرنے کے لئے Commissionerate یا Directorate جیسی ایک ایجنسی ہونا چاہئے۔ یہ اسکیم زیر غور ہے، بہت جلد اس پر کوئی فیصلہ کیا جائے گا۔ Mess Charges کے بارے میں میں وضاحت کرنا چاہوں گا کہ، وہ on par with Backward Classes ہوں گے، مکمل طور پر ہم دے رہے ہیں۔ اگر کسی جگہ پر کوئی شکایت ہے، تو وہ ہمارے علم میں لائیے، ہم اس کو صحیح کر دیں گے۔

## అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 194 (8836)

సర్వశ్రీ నాదేండ్ల మనోహర్ (తెనాలి), ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), ఎన్.సుబ్రమణ్యం (సూళ్లూరుపేట), మాగుంట పార్వతమ్మ (కావలి), కె.విష్ణువర్ధన్‌రెడ్డి (ఆలూరు), ఎం .చంద్రశేఖర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, సయ్యద్ అహ్మద్‌పాషా ఖాద్రి, మహ్మద్ మోజమ్ ఖాన్, చాడా వెంకటరెడ్డి, జి.దేముడు (చింతపల్లి), పి.వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలి, ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందా;

ఆ) అనధికార కట్టడాలను పట్టించుకోని అధికారులపై ఏదేని చర్య తీసుకోవడమయిందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) లేదండీ, అనధికారంగా కట్టిన భవనాల క్రమబద్ధీకరణ, పినలైజేషన్; ఆమోదించిన ప్లాన్‌ని ఇఅతిక్రమిస్తూ కట్టిన కట్టడాల కోసం 31.12.2007 తేదీ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం .901ద్వారా బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కాకుండా, బిల్డింగ్ పినలైజేషన్ స్కీముకు సంబంధించి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 31.01.2008 తేదీ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎం 1) శాఖ జి.ఒ.ఎం .ఎస్. నెం .112 ద్వారా తదుపరి సవరించిన రేషనలైజింగ్ స్కీమ్‌ను కూడ ప్రభుత్వం జారీ చేసింది.

ఆ) అవునండి.

ఇ) వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు నివేదికల ఆధారంగా, 157 మంది అధికారులపై 65 కేసులలో ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది.
2. ఎ.సి.బి. నివేదికల ఆధారంగా 29 మంది అధికారులపై 26 కేసులను ప్రారంభించడమయింది .
3. 126 మంది అధికారులపై, 59 క్రమశిక్షణ కేసులను ప్రారంభించడమయింది.
4. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ విషయంలో, అనధికార కేసులలో సమయానుకూల చర్యలను తీసుకొని 77 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలను ప్రారంభించడమయింది.

ఉ. 9.50

శ్రీ నాదెండ్ల మనోహర్ : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రధానంగా మన మున్సిపాలిటీలలో అనధికార కట్టడాలు విపరీతంగా సాగిపోతున్నాయి. మరి ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం గురించి ఈ బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము గురించి ఏదైతే మంత్రిగారు చెప్పారో, ఒకటి ప్రస్తుతం దాంట్లో మార్పులేమైనా జరుగబోతున్నాయా? రెండవది మంత్రిగారేమో చాలామంది అధికారులు గతంలో చేసిన లోపాలను గుర్తించాము, వాళ్ల గురించి

చర్యలు ప్రారంభించాము అంటున్నారు. ఫిగర్ చూస్తే సుమారు 389 మంది అధ్యక్షా. విజిలెన్స్ కానివ్వండి, ఏసిబి కానివ్వండి, ఇంటర్ డిపార్టుమెంటల్ ఎంక్వైరీ కానివ్వండి, మొత్తం 389 మంది అధికారుల మీద ఏ సంవత్సరం నుంచి చర్యలు తీసుకుంటున్నారు? చర్యలు అసలేమైనా తీసుకున్నారా? కేసులేమైనా బుక్ చేసారా? యాక్షనేమైనా తీసుకున్నారా దాని గురించి మంత్రి గారిని స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మొదట మేము ఈ పీనలైజేషన్ మీద 901, 902 జిఓలను ఇష్యూ చేయడం అయ్యింది. అనేకమంది ప్రజాప్రతినిధులు సూచనలను మనసులో పెట్టుకుని మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిజంగానే ఇవి చాలా హెవిగా వున్నాయనే ఉద్దేశంతో మళ్లా జి.ఓ. నెం. 112,113 లను అనుసరించి మార్పులు చేయడం జరిగింది. అందుచేత హెవీగా వున్నటువంటి పీనలైజేషన్ స్కీమును తగ్గించి, ప్రజలందరికీ అనుకూలంగా వుండాలని, లిబరల్‌గా వుండాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి గారు ఒక మీటింగ్‌ను పెట్టి మళ్లీ పునరాలోచన చేయాలని చెప్పి ఈ జిఓలను ఇవ్వడం జరిగింది. అందుచేత అధికభారం వేసే సమస్యే లేదు. చాలా భారాన్ని తగ్గించాలనేటువంటిదే ప్రభుత్వం ఉద్దేశం. ఈ స్కీము చాలా బాగా ప్రజలకు ఉపయోగమైనది, మంచి స్కీము. అందరూ కూడా దీన్ని ఆహ్వానించారు. ఆ విధంగానే దీన్ని అమలుజరపడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా మన పెద్దలు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చర్యలు తీసుకున్న మాట వాస్తవమే. చర్యలు తీసుకోవడానికి ఎంక్వైరీ జరుగుతుంది. మరి అది ఇమిడియట్‌గా జరిగేది కాదు గదా, విచారణ జరపాలి, వారికి కూడా కావాల్సినటువంటి అవకాశం ఇవ్వాలి. అందుచేత వీరిపై చర్యలు తీసుకోవడానికి చాలా యాక్టివ్‌గా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధికారులు దాని గురించి ఆలోచిస్తున్నారు. అందుచేత ఇప్పటికి 16 మంది పైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకా చాలా మందిపైన చర్యలు తీసుకోవాల్సి వుంది, కానీ విచారణ జరుగుతోంది. ఆ విచారణ తరువాత మేము తప్పకుండా వారి మీద యాక్షన్ తీసుకోవడమనేది జరుగుతుంది. ఇప్పుడు విచారణ జరుగుతున్న సమయంలో ఏం చర్యలు తీసుకున్నారంటే చెప్పడం కష్టం. విచారణ జరిగిన తరువాత బాధ్యులైన వారి మీద తప్పకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER : Yes, anything else Manohar garu...

శ్రీ నాదెండ్ల మనోహర్ : సార్, మంత్రి గారి సమాధానం చాలా వేగ్‌గా వుంది. 389 కేసులున్నాయని వారే ఒప్పుకున్నారు, ఇప్పుడు సప్లిమెంటరీలో ఏమో కేవలం 16 మంది అధికారుల మీద మేము చర్యలు తీసుకున్నామంటున్నారు. ఏ సంవత్సరం నుంచి కేసులు బుక్ అయ్యాయి? ఇప్పటివరకు వారు తీసుకున్న చర్యలు ఏమిటి? అంత సీరియస్ ఇష్యూ మీద ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరం. దయచేసి మంత్రిగారిని కోరేదేమంటే స్పష్టంగా ఏమన్నా యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నారా? 389 మంది అధికారులు ఇటువంటి అనధికార కట్టడాల్లో వారు పాల్గొన్నారని మంత్రిగారు స్పష్టంగా చెబుతున్నారు, కానీ మళ్లీ వాళ్లకు అవకాశం కల్పిస్తామని చెబుతున్నారేమిటి. దయచేసి దాని పైన మంత్రిగారిని స్పందించమని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, విచారణ జరపాలి కదా. విచారణ జరిపేటప్పుడు వారు కూడా మరి మీరెందుకు నిర్లక్ష్యం చేసారు? అనధికార కట్టడాల విషయంలో మీరు సరైన బాధ్యత తీసుకోలేదు, ఎందుకు ఇవి జరిగినవి? అని వారిని కూడా ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. 2002 నుంచి ఈ చర్యలు తీసుకునే కార్యక్రమం జరుగుతుంది. వారిచ్చిన సమాచారాన్ని బట్టి, వారిచ్చిన ఎక్స్‌ప్లనేషన్‌ను బట్టి తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కానీ ఏం చర్యలు తీసుకున్నారనేదానికి 16 మంది మీద చర్యలు తీసుకున్నాము, మిగతావి

కూడా ప్రాసెస్‌లో వుంది, అందరి మీద చర్యలు తీసుకోవడమనే దానికి సంబంధించి ఎవరైతే ఈ అనధికార కట్టడాలకు బాధ్యులుగా వున్నారో వారి మీద స్పష్టంగా తేలిన తరువాత మేము చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER : Question No. 195 (9442) has been postponed at the request of the Member. Now, Question No. 196 (9021) Minister for Law, Courts and Technical Education.

## ఇంజనీరింగ్ కళాశాలల్లో డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టుట

**ప్రశ్న నెం. 196 (9021)**

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం -1) - గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా, ఐ.టి.ఐ.ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా,

(అ) ప్రభుత్వం ఇంజనీరింగు కళాశాలలో డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి?

(ఇ) ఇంజనీరింగు కళాశాలలలో డిప్లొమా కోర్సులను ఎప్పటిలోగా ప్రవేశపెట్టడమవుతుంది?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా, ఐ టి ఐ ల శాఖామాత్యులు (శ్రీ ఆర్. చెంగారెడ్డి ):**

(అ), (ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

(ఇ) ఈ దశలో నిర్థిష్ట కాలవ్యవధిని నిర్ణయించలేదు.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు : అధ్యక్షా, గౌరవ సాంకేతిక విద్యాశాఖామంత్రి వర్యులు డిప్లొమా కోర్సులు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశపెట్టడం గురించి కొన్ని వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు వచ్చిన తరువాత ముఖ్యంగా ఈ ప్రొఫెషనల్ కోర్సెస్‌లో వాళ్లకు క్యాంపస్ ఇంటర్వ్యూలు పెట్టి, ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఈ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని విస్తరింపచేయాలనే ఉద్దేశంతో విశాఖ నగరంలో, అట్లాగే తిరుపతి, విజయవాడ ప్రాంతాల్లో కూడా సత్యం కంప్యూటర్స్, విప్రో వంటి సంస్థలను అక్కడ పెట్టడం, అక్కడ ఇంజనీరింగ్ కళాశాలల్లో వున్నటువంటి విద్యార్థినీవిద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కానీ ముఖ్యంగా ఈ డిప్లొమా హోల్డర్లుకు చాలా ఉద్యోగావకాశాలు వుంటే, ఇంజనీరింగు కళాశాలల్లో ఆరుగురు ఉత్తీర్ణులైన విద్యార్థులుంటే, వారిలో ఒక్కరే డిప్లొమా హోల్డరు వుంటున్నారు. ఇవాళ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విస్తరించే కార్యక్రమం రు. 8,600 కోట్లతో జరుగుతుంది అట్లాగే ఎన్‌టిపిసి, హెచ్‌పిసిఎల్ రిఫైనరీ అట్లాంటి వాటిలో ఈ డిప్లొమా హోల్డర్ల కొరత చాలా ఎక్కువగా వుంది. అందువల్ల ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా ఈ డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టి తద్వారా ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా ప్రోత్సహించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు వారిని అభినందిస్తూ, మరికొన్ని వివరాలు సభకు సాంకేతిక విద్యాశాఖామంత్రి గారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా పాలిటెక్నిక్ కళాశాల ద్వారా ప్రతి యేటా ఎంతమంది డిప్లొమా హోల్డర్లు ఉత్తీర్ణులవుతున్నారు? మార్కెట్లో ఉపాధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటే ఏ మేరకు డిప్లొమా హోల్డర్లకు

కొరత వుంది? ఇంజనీరింగ్ కళాశాలల్లో పాలిటెక్నిక్ డిప్లొమా హోల్డర్లకు కోర్సులు ప్రవేశపెట్టే పక్షంలో, ఏ సబ్జెక్టుల్లో స్పెషలైజేషన్ కోర్సులు ప్రవేశపెడతారు? డిప్లొమా కోర్సులకు అవకాశం అన్ని ఇంజనీరింగ్ కళాశాలలకు కల్పిస్తారా? లేక ఎంపిక చేసిన ఇంజనీరింగ్ కళాశాలలకు మాత్రమే అది వర్తింపచేస్తారా? డిప్లొమా కోర్సులకు ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్లకు ప్రత్యేకమైన ఏర్పాట్లేమన్నా చేస్తారా? లేక ప్రస్తుత ఎంసెట్ ప్రవేశ పరీక్ష ద్వారానే అడ్మిషన్లు పొందవలసి వుంటుందా? డిప్లొమా కోర్సుల్లో చేరే విద్యార్థుల కనీస విద్యార్హత ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరే విద్యార్థుల మాదిరిగానే ఇంటర్మీడియట్ కే పరిమితమై వుంటుందా? లేక ఏదైనా మార్పులు చేస్తారా? ప్రస్తుతం సంఖ్యాపరంగా రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, బోధన సిబ్బంది కొరత కారణంగా ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్ తక్కువగా వున్నాయనే అభిప్రాయం వుంది కదా? మరి అటువంటప్పుడు కొత్తగా డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టే సందర్భంలో ఆ మేరకు ఇంజనీరింగ్ కళాశాలల్లో అధ్యాపక సిబ్బంది సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ పరంగా ఏం చర్యలు తీసుకుంటారు? ఇంజనీరింగ్ కళాశాలల్లో 40 శాతం బోధనా సిబ్బంది కొరత వున్న విషయం వాస్తవమేనా? గౌరవ మంత్రివర్యులు సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అట్లాగే బోధనాసిబ్బంది పూర్తి స్థాయిలో లేని కళాశాలల్లో తగినంత సంఖ్యలో సిబ్బందిని నియమించే విధంగా ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో సభకు మంత్రివర్యులు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : Yes, lot of supplementaries.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉత్తీర్ణులయిన వాళ్లకి, క్యాంపస్ ఇంటర్వ్యూలు పెట్టడం, అతి ముఖ్యమైన సెంటర్లలో, గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన వాళ్లందరికీ కూడా బాగా తర్ఫీదు అయిన వాళ్లందరికీ కూడా ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు దొరకడం మన ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా అదృష్టంగా భావిస్తున్నాము. గౌరవ సభ్యులు ప్రశ్నిస్తూ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా? అని అన్నారు. దానికి సమాధానం చెప్పాను.

ఉ. 10.00

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి పరిధిలో వారి పరిశీలనలో ఉన్న విషయం వారికి తెలుసు. కాబట్టి అది అక్కడ నుండి క్లియరెన్స్‌కిగాను గవర్నమెంట్ ఆఫ్ ఆండియా, ఆల్ ఇండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ నుండి వచ్చిన తరువాతనే అవుతుంది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోదు. అది కూడా పరిశీలనలో ఉందని తెలియచేస్తున్నాను. కొన్ని ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా, ఈ పాలిటెక్నిక్ ద్వారా ఎంత మంది డిప్లమా హోల్డర్స్ ఉత్తీర్ణులు అవుతున్నారన్నారు. సంవత్సరానికి 8,000 నుండి 9,000 వరకూ ఉత్తీర్ణులవుతున్నారు. 2004-05లో 8,081 మంది, 2005-06లో 8,032 మంది, 2007-08లో 9,370 మంది ఉత్తీర్ణులవుతున్నారు. రెండవది, ఈ మార్కెటింగ్, ఉపాధి అవకాశాలు పరిగణనలో తీసుకుంటే ఏ మేరకు డిప్లొమా హోల్డర్స్ కొరత ఉందని అడిగారు. అందరికి తెలుసు. పాలిటెక్నిక్ కోర్స్‌ని బాగా స్ట్రెంగ్తెన్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తీర్ణులయిన అభ్యర్థులు 5,000 నుండి 6,000 మంది ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇంజనీరింగ్ కళాశాలలో లేటెరల్ ఎంట్రీ ద్వారా వారికి కేటాయించిన 10 శాత కోటా క్రింద రెండు సంవత్సరాలు ప్రవేశం ఉంటుంది. 2006-07లో 8030 మంది డిప్లొమా కోర్సుల్లో ఉత్తీర్ణలు అయ్యారు. 5,628 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి బిటెక్ కోర్సులో చేరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిప్లొమా విద్యార్థులకు రెండు సంవత్సరాలలో ప్రవేశం పొందడానికి 11,610 సీట్లు

కేటాయించారు. అడ్మిషన్స్ పూర్తయిన తరువాత కేటాయించిన 6,983 సీట్లు విద్యార్థుల కొరత కారణంగా మిగిలాయి. పరిశ్రమల నుండి డిప్లొమా అర్హత కలిగిన విద్యార్థులకు డిమాండ్ అధికంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకు అనుగుణంగా కావలసిన డిప్లొమా అర్హత కలిగిన విద్యార్థులు లభించడం లేదు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలల్లో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ఎప్పటిలోగా ప్రవేశపెడతారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టే విధానం ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిశీలనలో ఉందని ఇంతకుముందు చెప్పడం జరిగింది. అది అనుమతించిన తరువాత నియమనిబంధనల మేరకు డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టే విధానం పరిశీలించడం జరుగుతుంది. నిబంధనల మేరకు బోధనా సిబ్బంది ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలకు మాత్రమే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రతి సంవత్సరం రెన్యూవల్‌ని అనుమతిస్తుంది. ఆ మేరకు ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బంది నియామకాలు చేపట్టవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారంగా విద్యార్థుల నిష్పత్తి 1:15 ఉంది. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న 47 బోధనా సిబ్బంది ఖాళీలకు 407 పోస్టుల భర్తీకి ఏపిపిఎస్‌సిని కోరడం జరిగింది. నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది.

MR.SPEAKER: Question No.197(9400) stands suspended. Question No.198(9347) has been postponed at the request of the Member.

## బి.ఓ.టి. ఒప్పందం క్రింద రహదారుల నిర్మాణం

ప్రశ్న నెం.199 (9402-ఇ)

సర్వశ్రీ పి.కేశవ్ (ఉరవకొండ), ఎన్.జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్), ఎన్.అమరనాథరెడ్డి (పుంగనూరు), డి.నరేంద్ర కుమార్, బిసి గోవిందప్ప (కళ్యాణదుర్గ్), సిహెచ్.అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) రాష్ట్రంలో బిఓటి ప్రాతిపదికపై వేయాల్సిన రోడ్ల వివరాలేమిటి ?

(ఆ) ఆ రోడ్లు వేసిన తరువాత టోలు ఫీజు వసూలు చేయడం గురించి ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం వివరాలేమిటి ?

(ఇ) దాని మూలంగా ప్రైవేటు వ్యక్తులు వసూలు చేసే మొత్తం ఎంత, దాని ద్వారా ప్రభుత్వానికి సంక్రమించే ఆదాయం ఎంత ?

**రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి ( శ్రీ టి. జీవన్‌రెడ్డి ):**

(అ)కేంద్ర ప్రభుత్వం నుండి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రంగ ప్రాజక్ట్‌కు చెందిన ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం అంశం క్రింద నాలుగు లేన్ల రోడ్డు వేయడానికి ఈ క్రింది రోడ్లను ప్రతిపాదించడమయింది.

| వరుస సంఖ్య | పనిపేరు | పొడవు కి.మీ.లలో |
|---|---|---|
| 1. | హైదరాబాదు–కరీంనగర్–రామగుండం రోడ్డు ( రాజీవ్ రహదారి ) | 201 |
| 2. | నార్కెట్‌పల్లి – అద్దంకి రోడ్డు | 213 |
| 3. | పూతలపట్టు – నాయుడుపేట రోడ్డు | 101 |
| 4. | ఖమ్మం – దేవరపల్లి రోడ్డు | 177 |
| 5. | కడప – రేణిగుంట రోడ్డు | 138 |
| 6. | వరంగల్లు – ఖమ్మం రోడ్డు | 112 |
| 7. | సూర్యపేట – ఖమ్మం రోడ్డు | 62 |
| 8. | పెరిచర్ల – తోకపల్లి రోడ్డు | 133 |
| | | 1137 |

పైన పేర్కొన్న రోడ్ల విషయంలో సవివరమైన సాధ్యాసాధ్యతల నివేదికలు ఖరారు దశలో వున్నాయి. అంతేగాక, రాష్ట్ర స్పాన్సర్‌షిప్‌తో ఈ క్రింది రోడ్లను బిఒటి క్రింద ప్రతిపాదించడమయింది.

1. అనకాపల్లి – అనంతపురం రోడ్డును అప్‌గ్రేడ్ చేయడం 48 కిమీ
2. గుండుగొలను–దేవరపల్లి–కొవ్వూరు రోడ్డు అప్‌గ్రేడ్ చేయడం 68 కిమీ

(ఆ) ప్రభుత్వం ఇంకా ఒప్పందం కుదుర్చుకోలేదు

(ఇ) ప్రస్తుత రాష్ట్ర రోడ్లపై టోలు గేట్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఏదీ ఇప్పటివరకూ లేదు. అయితే పిపిపి/బిఒటి క్రింద 4 లేన్ల రోడ్డుకు అప్‌గ్రేడేషన్ పూర్తయిన తరువాత, టోలు పాలసీని ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదన వుంది. జాతీయ రహదారుల విషయంలో, టోలు పాలసీని భారత జాతీయ రహదారుల సంస్థ నిర్ణయిస్తుంది. ప్రతిపాదిత టోలు పాలసీలో వ్యవసాయ, వైద్య, విద్యా సంబంధమైన వాహనాలు, రెండు, మూడు చక్రాల వాహనాలు, స్థానిక వాణిజ్యేతర వాహనాలను టోలు నుండి మినహాయించడమవుతుంది. మిగిలిన వాహనాలకు ప్రతిపాదిత టారిఫ్ ఈ క్రింది విధంగా వుంటుంది.

| వరుస సంఖ్య | వాహనం క్యాటగిరీ | కిమీ కు రు. (4 లేన్ల రహదారి) |
|---|---|---|
| 1 | కారు / జీపు / వ్యాను | 0.50 |
| 2 | ఎల్‌సివి / మినీ బస్సు | 1.00 |
| 3. | బస్సు / ట్రక్కు | 2.00 |
| 4. | మల్టీ యాక్సిల్ వెహికిల్స్, హెవీ కన్‌స్ట్రక్షన్ వెహికిల్స్ | 5.00 |

అయితే టోలు వసూలు వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం సమకూరదు.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావుః ఇప్పటివరకూ జాతీయ రహదారులకు పరిమితమైన టోల్ రాష్ట్ర రహదారులకు వచ్చే అవకాశం ఉందని మంత్రిగారి స్టేట్మెంట్ ప్రకారంగా ఉంది. ఉదాహరణకి రామగుండం వెళ్లాలంటే దాదాపు రు.110 అయ్యే పరిస్థితి ఉంది. ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రం చూస్తే దాదాపు 10,000, 12,000 కిమీ స్టేట్హైవేని నేషనల్ హైవేగా మార్చుకుని కేంద్ర ప్రభుత్వ నిధులతో వారు పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుంటున్నారు. మంత్రిగారికి సూచన చేసేదేమంటే, రాజకీయాలలో మేము వారిని తిట్టడం, వారు మమ్ములను తిట్టడం కాదు. అన్ని రాజకీయ పార్టీల ఎంఎల్ఏలను ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రానికి పంపించి చూడమనండి. నేను బాధతో చెబుతున్నాను. అసెంబ్లీకి, హైదరాబాదుకి రావాలంటే ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణం మానివేస్తున్నాము. విజయవాడ నుండి హైదరాబాద్కి రాత్రి 7 గంటలు దాటిన తరువాత హైదరాబాద్కి క్షేమంగా వస్తామని నమ్మకం లేదు. మా ప్రభుత్వ హయాంలో వేసిన 50 కి.మీ. హైదరాబాద్, నందిగామా రోడ్ తప్ప ఆ మిగతా 180 కి.మీకుగాను ఈ రోజు ఒక్క కి.మీ కూడా వేయలేని అసమర్థ పరిస్థితి ఈనాడు ఉంది. మంత్రిగారు తెలివిగలవారు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేలేకపోతున్నారో, 8 మంది కేంద్ర మంత్రులు ఉన్నారు. ప్రక్క రాష్ట్ర కేంద్ర మంత్రి బాలు గారు తమిళనాడుకి వేలాది కోట్ల రూపాయలది తెప్పించారు. ఇది చెప్పడం కాదు. చూసి తీరాలి.
ఉ.10.10

కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం, మన రాష్ట్ర ఎమ్పీల మద్దతుతో అధికారంలో ఉంది. గోల్డెన్ క్వార్డిలేటర్ పథకం క్రింద వాజ్పేయ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు, ఈ రోజు వరకూ కూడా చెక్కు చెదరలేదు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విజయవాడ నుండి నందిగామకు 50 కి.మీ రోడ్డు, హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రహదారి 40 కి.మీ రోడ్డు, అంటే మొత్తం 90 కి.మీ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా నిర్మించడం జరిగింది. అవి ఇప్పటివరకూ చెక్కు చెదరలేదనే విషయాన్ని మేము గర్వంగా, ధైర్యంగా చెప్పుకుంటున్నాం. మీ చేతకాని తనం, అసమర్థత వల్ల ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారు. ఈ రోజున 30 మంది ఎంపీలు, 8 మంది కేంద్ర మంత్రులు ఉండి కూడా నిధులను ఎందుకు తేలేకపోతున్నారు? అధ్యక్షా, మీరు డైరెక్ట్ చేసి మన శాసనసభ్యుల బృందాన్ని తమిళనాడుకు రెండు రోజులు పంపించే ఏర్పాటు చేయమని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీరు తమిళనాడు ఎలా వెళ్తారు? By road or by flyght.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వ నిధుల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టబడినట్లయితే, టోల్టాక్స్ విధానం ఉండకపోవచ్చుని అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వం నిర్మాణం చేసే రోడ్లు లేక ఫోర్లేన్ రోడ్లు లేక పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం క్రింద మనం చేపట్టే రోడ్ల నిర్మాణంలో, టోల్టాక్స్ విధానం యావత్ భారతదేశంలో ఉంది . తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక ఎక్కడయినా కేంద్రప్రభుత్వంలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా చేపడుతున్న రోడ్ల అన్నింటిపై టోల్టాక్స్ విధానం ఉంటుంది. విజయవాడ నుండి నందిగామ వెళ్లే రోడ్డు నిర్మాణం గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టడం జరిగింది. దానిపై కూడా టోల్టాక్స్ చార్జీలు వసూలు చేయడం జరిగింది. టోల్టాక్స్ విధానం యూనిఫార్మ్ పాలసీ. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి, హైదరాబాద్ నుండి విజయవాడ రోడ్డు

నిర్మాణం చేపట్టడం జాప్యం జరుగుతోందని వారు మనవి చేశారు. ఈ రోజు వాస్తవంగా ప్రాధాన్యతతో ఆ హైవే నిర్మాణం చేపట్టాలని భావించినప్పటికీ, కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. రోడ్లను, ఫోర్‌లేన్ రోడ్డుగా విస్తరింపచేయడానికి నిధులు మంజూరు పొందడమేగాక, దాని Pre-Qualification టెండర్లను కూడా పూర్తి చేయడం జరిగింది. ఏప్రిల్, మే నెలలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకొని, 2008 సంవత్సరం పూర్తయ్యేలోపు రోడ్ల నిర్మాణం పనులు కూడా ఆరంభించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. హైదరాబాద్ నుండి అనంతపూర్, హైదరాబాద్ నుండి అదిలాబాద్ మరియు నాగ్‌పూర్ , బాంబే రోడ్లను కూడా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదనతో విస్తరించి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. మన రాష్ట్రంలో ఇంప్రూవ్ చేయవలసిన నేషనల్ హైవేస్‌లో, హైదరాబాదు విజయవాడ రహదారి మాత్రమే మిగిలిపోయింది. విజయవాడ రోడ్డుకు కూడా ప్రభుత్వం నుండి నిధుల మంజూరు జరిగింది. సాధ్యమైనంత తొందరగా నిర్మాణ ప్రక్రియ ఆరంభింపచేసి, ప్రయాణీకులకు ఏ విధమైన సమస్యలూ లేకుండా చేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను. టోల్ విధానానికి జాతీయ స్థాయిలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఒక కి.మీ కు 63 పైసలు వసూలు చేస్తుంటే, మన రాష్ట్రప్రభుత్వం కేవలం 50 పైసలు మాత్రమే ప్రతిపాదించడం జరిగింది. లైట్ మోటార్ వెహికిల్స్‌కు సంబంధించి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో, ఒక రూపాయి పదకొండు పైసలు వసూలు చేస్తుంటే మన ప్రభుత్వం కేవలం ఒక రూపాయి మాత్రమే ప్రతిపాదించడం జరిగింది. బస్సులు, ట్రక్కుల విషయంలో జాతీయ స్థాయిలో రూ.2.20 పైసలు వసూలు చేస్తుంటే, మన రాష్ట్రప్రభుత్వం కేవలం రెండు రూపాయలు మాత్రమే టోల్‌టాక్స్‌ను వసూలు చేస్తోంది. రాష్ట్రప్రభుత్వ పరిధిలో రోడ్ల విస్తరణను ప్రతిపాదించుటలో నాణ్యతను పెంచే విధంగా మాత్రమే, జాతీయ స్థాయిలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు అమలు చేస్తున్నటువంటి విధానాన్ని దృష్టిలో ఉంచుకొని దానికంటే సరళీకృతంగా మన రాష్ట్ర ప్రభుత్వం టోల్‌టాక్స్‌ను అవలంబించాలనే ప్రయత్నం చేస్తోంది.

MR.SPEAKER: That is enough. Question No. 200 (9137) has been postponed at the request of the Member. Please, kindly cooperate today. Anyway the demands are coming. It cannot be allowed like that. You will get an opportunity. You leave it here.

శ్రీ నోముల నర్సింహయ్య: స్పీకర్‌గారూ, మీరు జీవన్‌రెడ్డి గారిని ప్రొటెక్ట్ చేస్తే ఎలా? కేవలం ప్రొటెస్ట్ కోసమే నాకు రెండు నిముషాల సమయం ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిముషం, Now, you want to register your protest. Before you register your protest even he also wants to protest.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్) : నేషనల్ హైవేల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఈ శాసనసభలోనే, ఈ అంశంపై చాలాసార్లు చర్చ కూడా జరిగింది. అయినా ప్రభుత్వంలో కదలిక లేదు. అధికార పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు కూడా పాదయాత్రలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల గురించి పట్టించుకోకపోవడం చాల దారుణం. కనీసం ఆ ఆలోచనే ప్రభుత్వం చేయలేదు. విజయవాడ హైవే చాలా దారుణంగా ఉంది. ఈ మధ్య నేను విజయవాడ నుండి హైదరాబాద్‌కు రాత్రిపూట ప్రయాణం చేసినప్పుడు, ఆ హైవేలో చాలా గుంతలు ఉండటం వలన ఆ రోజు రాత్రి కంటి మీద కునుకు పట్టలేదు. అయినా ప్రభుత్వ అధికారులు ఇంకా టెండర్లు పిలుస్తామంటున్నారు. మే నెలలో టెండర్లు పిలుస్తామంటున్నారు. అప్పుడు వర్షాలు పడడం వల్ల పనులు కొనసాగవు. రెండు, మూడు నెలలో ఆ పనులు

ఎలా పూర్తవుతాయి? కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంపై వివక్షత చూపుతోంది. పక్కనే ఉన్న తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాలు నిధులు మంజూరు చేయించుకుంటున్నాయి. అక్కడ ఉన్న అన్నీ స్టేట్‌హైవేస్‌ను, నేషనల్‌హైవేస్‌గా కన్వర్ట్ చేసి మరీ నిధులను తీసుకుంటూ ఉంటే, ఇంతమంది కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఉండి వీరంతా ఏమి చేస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హైవేల నిర్మాణంలో పూర్తి స్థాయిలో విఫలమవుతోంది. ఇప్పటికైనా మీరు రోడ్లు మరియు భవనాల శాఖ నుండి నిధులను కేటాయించి కూడా, రోడ్లను బాగుపరిచే కార్యక్రమం చేపట్టడం లేదు. మేం ఎంతచెప్పినా వినకుండా మీరు ప్రవర్తిస్తున్న తీరుకూ, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంపై చూపుతున్న వివక్షతకూ, దానిని సరిచేయలేని మీ అసమర్థతకు నిరసనగా మేము సభ నుండి వాక్‌అవుట్ చేస్తున్నాం.

(టిడిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, యమలోకం ఎలా ఉంటుందో తెలియదు కానీ, సాయంత్రం సమయంలో మా జిల్లాలోని హైదరాబాదు విజయ జాతీయ రహదారి మీద వెళ్లేవారికి ఆ రహదారి యమలోకాన్ని మించిపోతున్నట్లుగా కనిపిస్తుంది. రెప్పపాటులోనె వెహికల్స్ వస్తుంటాయి. గుంటూరు నుండి వచ్చే నేషనల్ హైవే నార్కెట్‌పల్లి దగ్గర కలిసింది. అంతకుముందే అక్కడ నేషనల్ హైవే రోడ్డు ఉంది. ఈ రెండిటితోనే మేము సతమతమవుతూ, రోజూ దిన దిన గండంగా గడుస్తోంది. జాతీయ రహదారులు బాగలేకపోతే, ఎవరయినా మంత్రిగారినే అడుగుతారు. కానీ మన మంత్రిగారు వీటి గురించి చెప్పకుండా కేంద్రప్రభుత్వం విధించే టోల్‌టాక్స్‌ను, రాష్ట్రప్రభుత్వం టోల్‌టాక్స్‌ను పోలుస్తున్న విధానం ఎలా వుందంటే, తెలంగాణాలో కొంతమంది వ్యాపారులు నేను దండాలను కట్టినా చూడు అని చెప్పినట్లుంది. మనకు వచ్చే నిధులు రావడంలేదు. మా దగ్గర ఉన్నటువంటి కేంద్రమంత్రి జయపాల్‌రెడ్డిగారు, జాతీయ రహదారి నాలుగులేన్ల రహదారిగా అయిపోయిందని చెప్పారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మధ్యలోనే పాద యాత్ర చేసి వెళ్లిపోయారు. అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని నేను సిన్సియర్‌గా ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక్కసారి రాత్రి పది గంటల తర్వాత ఆ రోడ్డుపైన ప్రయాణం చేసి చూస్తే, తర్వాత కేంద్రప్రభుత్వం దగ్గరికి మీరే వెళ్లి నిరాహారదీక్ష చేస్తారు. ఇంత దారుణమైన పరిస్థితి రాష్ట్రంలో ఉంటే కేంద్రప్రభుత్వానికి మన రాష్ట్ర రహదారులపట్ల ఎందుకు ఈ వివక్షత? మీరు టోల్‌టాక్స్ తక్కువ వసూలు చేయడాన్ని నేను కాదనడం లేదు. కేంద్రంనుంచి వచ్చే గ్రాంట్స్‌కి ఏం పుట్టింది?

ఉ. 10.20

ఆ గ్రాంట్లు రాబట్టడంలో మీరు శక్తిహీనులా? అందుకోసమని ఈ ప్రభుత్వంలో, కేంద్రంలో చేతనై మాట్లాడగల్గిన మహా మేధావులు ఉండి కూడా కావాలని చెప్పేసి జాతీయ రహదారి 9ను నిర్లక్ష్యం చేస్తున్నారు. రోజు వందలాది మంది చనిపోయే పరిస్థితి ఉంది ఆ రోడ్డు మీద. ఆ రోడ్డు మీద ప్రయాణించే మహా మేధావులు, విదేశీయులు చనిపోతుంటే ఇంత కంటే లజ్జాకరమైన విషయం మరొకటి ఉండదు పాలకులకు. మహా మేధావుల్ని బలి తీసుకుంటున్న ఈ హత్యలన్నీ కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వాళ్లు, దానికి తోడుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్లనే జరుగుతున్నాయి. అందుకని చాలా బాధతో ఉన్నాము. ఈ బాధను కనీసం ప్రభుత్వం అయినా అర్థం చేసుకోనేటట్లు లేదు. సోనియా గాంధీ ఎన్నిసార్లు వచ్చినా ఆమెకు పట్టదు. వీరికీ పట్టదు. అందుకని ఈ రకంగా దిన దిన గండంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జాతీయ రహదారి 9 మీద ప్రయాణం చేయవలసి వస్తున్న జాతీయ రహదారిని విస్తరింప చేయడంలో ఈ ప్రభుత్వం వహిస్తున్న

నిర్లక్ష్యానికి, అదే విధంగా తమిళనాడు రాష్ట్రానికి నిధులు తరలిస్తూ ఉన్నా, కళ్లు అప్పగిస్తూ, చేతగాని వాళ్లులాగా చూస్తున్నందుకు నిరశిస్తూ, సిపిఎం (పార్టీ) సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎం) పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, తొమ్మిదవ నంబరు జాతీయ రహదారి అతి ముఖ్యమైనది. ఇది దాదాపుగా 13 జిల్లాలను అనుసంధానిస్తుంది. కాబట్టి ఈ రోడ్డు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నల్గొండ జిల్లాలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులం గౌ. జయపాల్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగారిని, రోడ్ల శాఖ మంత్రిగారిని కలిసి విన్నవించుకున్నాం. అట్లాగే ప్రధానమంత్రిని, కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి బాలుగారిని కలిసాము. అయితే వారు ఇచ్చిన హామి విఫలం అయిన తర్వాత, మా కంటే అధికార పార్టీ నుండే నిరశన, పోరాటం అన్నారు అధ్యక్షా. ఇది కాగానే కేంద్ర మంత్రి జయపాల్‌రెడ్డిగారు టెండర్లు పిలిచాము, టైమ్ ఫిక్స్ చేశాం అని చెప్పగానే, వారి వల్లనే పనులు జరగబోతున్నట్లుగా హైదరాబాద్ నుండి కోదాడ దాకా జయపాల్‌రెడ్డిగారి ఫోటోలతో బ్యానర్లు పెట్టారు. ఆ బ్యానర్లు ఎక్కడికి పోయాయో, ఆ టెండర్లు ఎక్కడకు పోయాయో తెలియదు. అదంతా పోయింది, బిఓటి సిస్టమ్ అన్నారు. బిఓటి సిస్టమ్‌కు మేము వ్యతిరేకం అని చెప్పాము. బిఓటిలో పెడతామన్నారు, అదీ లేదు, ఇదీ లేదు. ఏదో ఒక కారణంతో కాలయాపన చేస్తున్నారు. అసెంబ్లీకి ఉదయం ఎనిమిదన్నరకు రావాలంటే, నల్గొండలో ఉదయమే బయల్దేరి రావాలి. లేకపోతే ముందు రోజు సాయంకాలం బయల్దేరి రావలసి వస్తోంది. ఇక్కడకు వస్తే అక్కడకు పోలేము, అక్కడకు వెళ్లితే ఇక్కడకు రాలేము. ఈమధ్య కాలంలోనే ఈ రోడ్డు మీద జరిగిన యాక్సిడెంటులోనే ఒక గౌరవ సభ్యుడి కాలు విరిగిపోయింది. అదే విధంగా కొద్ది కాలం కిందట నల్గొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ రోడ్డు యాక్సిడెంటులో చనిపోయారు. అదే విధంగా ఒక విదేశీయుడు కూడా చనిపోయారు. రోజూ చనిపోయే వాళ్ల సంఖ్య చెప్పడానికి వీల్లేదు. కాని గుర్తు ఉన్న వారి సంఖ్య మాత్రమే చెపుతున్నాను. కాబట్టి అత్యంత రద్దీగా ఉండే ప్రాధాన్యత కల్గిన రోడ్డు విస్తరణ పనుల్ని విస్మరించడం నేరం అధ్యక్షా. అందువల్ల ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని విస్తరణ పనులు చేపట్టవలసిన అవసరం ఉంది. అవసరమైన మేరకు కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని మేము భావిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ చర్యలకు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి సిపిఐ పార్టీ నిరశన తెలియచేస్తోంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌ.ప్రతిపక్ష సభ్యులు విమర్శ చేస్తే వారికేదో తృప్తి కల్గుతుందని అనుకుంటే అది వారి ఇష్టం. కాని వాస్తవాల్ని వక్రీకరించి మాట్లాడటం మంచిది కాదు. 9వ నంబరు జాతీయ రహదారికి సంబంధించి విజయవాడ రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రతిపక్ష సభ్యులు చెప్పడం పొరపాటు. గౌ. ముఖ్యమంత్రి సూచన మేరకు కేంద్ర మంత్రి జయపాల్‌రెడ్డిగారు స్వయంగా చొరవ తీసుకోని దాదాపు రూ. 1200 కోట్లు మంజూరు కాదు, ప్రీ క్వాలిఫికేషన్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకోవడం జరిగింది. బిడ్డర్స్ ఎంపిక కూడా పూర్తి చేయడం జరిగింది. నిర్మాణానికి సంబంధించిన టెండరు ప్రక్రియ ఏప్రిల్, మే నెలలో చేపట్టడం జరుగుతుందని ఇంతకు ముందే చెప్పాను. తాత్కాలిక మరమ్మతులకు సంబంధించి ఆర్డనరీ రిపేర్సు కానివ్వండి, స్పెషల్ రిపేర్స్ కానివ్వండి గౌ. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసి, రూ. 20 కోట్లు మంజూరు చేయడంతో రోడ్ల మరమ్మతులు పూర్తి చేయడం జరిగింది. కేంద్రం నుండి రావలసిన నిధుల్ని రాబట్టడంలో రాష్ట్రం నిర్లక్ష్య వహిస్తోందని గౌ.సభ్యులు ఏదయితే చెప్పారో అది పూర్తిగా అవాస్తవం. 7వ నంబరు జాతీయ రహదారి హైదరాబాద్ నుండి అనంతపూర్‌కు పోయే రహదారి, అదే విధంగా హైదరాబాద్ నుండి నిజామాబాద్, ఆదిలాబాద్, చందాపూర్, నాగపూర్ పోయే రోడ్డు

పనులన్నీ ఈనాడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. కళ్లు ఉండి చూడలేని వాడు ఎట్లా ఉంటాడో, ఈ రోజు గౌ.శాసనసభ్యులు కళ్లు ఉండి, రోజూ ప్రయాణం చేస్తూ, రోడ్ల నాణ్యతను గుర్తిస్తూ, కేవలం ప్రతిపక్ష సభ్యులు కాబట్టి విమర్శ చేయాలనే ఉద్దేశ్యంతో విమర్శ చేస్తున్న వారిని ఏమనాలి అధ్యక్షా? మిత్రులు దేవేందర్ గౌడ్‌గారు మేడ్చల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరి ఆయన మేడ్చల్ నియోజకవర్గానికి పోతాడో లేదో నాకు తెలియదు కాని, ఒకసారి మేడ్చల్ రోడ్డు మీద పోతే ఆ రోడ్డు యొక్క నాణ్యత ఆయనకు తెలుస్తుంది. గతంలో ఆయన కరీంనగర్ నుండి పాదయాత్ర చేపట్టారు. అది రాజీవ్ రహదారి. దయచేసి రోడ్డు పరిశీలించండి. I am prepared. గౌ.సభ్యుల్ని రమ్మని చెప్పండి. మేమిద్దరం వెళ్లి రోడ్లను పరిశీలించి వస్తాము. వాళ్ల గత ప్రభుత్వ కాలం కంటే ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నాణ్యతకు సంబంధించి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి కార్యక్రమాలు చేపడుతున్నామా లేదా గమనించండి. నువ్వు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి, నువ్వు చేసిన నిర్లక్ష్యం పర్యవసానం ఏదయితే ఉందో ఈవేళ వెనకబాటుతనానికి గురయితే, ఈ ప్రభుత్వం ప్రాధాన్యతతో వ్యవహరిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాబట్టడంలో కానీయండి, లేదా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించే నిధులు ప్రత్యేకంగా రాజీవ్ రహదారిని నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరింప చేయడానికి పబ్లిక్ –ప్రయివేట్ పార్టిసిపేషన్ కింద ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాధాన్యతతో రాజీవ్ రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఏ రోడ్డు అయినా కానివ్వండి. విజయవాడ రోడ్డుకు సంబంధించి, రెండు మాసాల్లో వర్షాలు వస్తాయి. అది జాతీయ రహదారి అధ్యక్షా. ప్రస్తుతం ఉన్న రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్ల రహదారిగా చేయాలంటే, ముందుగా రోడ్డు క్రస్ట్ బిల్డప్ చేయాలి. క్రస్ట్ బిల్డప్ చేశాక then we will go for B.T. ఈ వాస్తవాల్ని మీరు గ్రహించకుండా, మేము నిరశన తెలియచేసి బయటకు వెళ్లిపోతాము, మా పని అయిపోయిందనే పద్ధతిలో వెళ్లడం ఏ మాత్రం సమంజసమైనది కాదు. దయచేసి మీరు సభలో ఉండి వాస్తవాలు తెలుసుకోండి. ఇక ముందు అయినా మీరు సత్యాలు మాట్లాడుతారని అనుకుంటున్నాను. గౌ.సభ్యులు సూచనలు చేయండి. We will well receive it. కాదనే ముచ్చట లేదు. నేను ఇంతకు ముందే చెప్పాను. విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి గతంలో జాప్యం జరిగింది. అయినప్పటికీ కూడా గౌ.ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని కేంద్రప్రభుత్వానికి, కేంద్ర మంత్రి జయపాల్‌రెడ్డిగారి దృష్టికి తీసుకుని వెళ్లారు. కేంద్ర మంత్రి చొరవ తీసుకొని ప్రత్యేకంగా నిధులు పొందడం జరిగింది. కాని ప్రతిపక్ష సభ్యులు మేమేదో మాట్లాడుతాం, మీరు జవాబు చెప్పాలంటే ఎట్లా అధ్యక్షా?

శ్రీ పి. వెంకట రెడ్డి :అధ్యక్షా ............

MR.SPEAKER: The rest is in the demands. మీ నిరశన అయిపోయింది. Question No. 200-A (9398 - M) has been postponed at the request of the Member. That is enough. Minister for Vidhya Vidhana Parishad.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## లైసెన్సు లేని డ్రగ్స్, కాస్మెటిక్స్‌ను అక్రమంగా విక్రయించుట

ఎస్ఎన్‌క్యూ 200 –బి (9397 పై)

శ్రీ పి. వెంకట రెడ్డి – వైద్య విధాన పరిషత్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయాలు తెలియచేస్తారాః

(అ) బహుళ జాతీయ కంపెనీలతోపాటుగా పలు కంపెనీలు తయారుచేసి, టాల్కం పౌడర్లుగా పేర్కొంటున్న ఉత్పత్తులు, ఔషధాలు, కాస్మెటిక్ చట్ట ప్రకారం ప్రమాణాలు కలిగి వున్నవా అనే అంశాన్ని నిర్ధారించేందుకు ఏదైనా పరీక్షను నిర్వహించారా?

(ఆ) ఆ ఉత్పత్తులలో, చట్టం నిర్దేశించిన పరిమితుల పరిధిలోనే జింకు ఆక్సైడ్, సాలిసైలిక్ ఆసిడ్, బోరిక్ ఆసిడ్ వంటి ఆమ్ల పదార్ధాలు వున్నవా?

(ఇ) ఆ ఉత్తత్తులకు తప్పుడు లేబుళ్లు అంటించి వాటిని అమాయక ప్రజలకు విక్రయిస్తునానరా?

(ఈ) అయినచో, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**వైద్య విధాన పరిషత్ శాఖ మంత్రి (శ్రీ వనమా వెంకటేశ్వరరావు):**

(అ) అవునండీ

(ఆ) అవునండీ

(ఇ) లేదండీ

(ఈ) లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పి .వెంకట రెడ్డి : అధ్యక్షా, బహుళ జాతీయ కంపెనీలు తయారు చేసే టాల్కం పౌడర్లు గురించి మంత్రిగారు మాట్లాడుతూ ఇందులో కలిపే సాలిసైలిక్ ఆసిడ్, బోరిక్ ఆసిడ్, జింక్ ఆక్సైడ్ పరిణామాల గురించి ఏమైనా టెస్టు చేయించారా అని అడిగితే, అవునండీ అన్నారు. తర్వాత బహుళ జాతి కంపెనీ అయినా షఫర్ టు షఫర్‌లో పిల్లలు వాడే పౌడరు కలిసి ఉంది. అయితే ఇది నిర్దిష్ట ప్రమాణాల మేరకే కలిసి ఉందా, లేకపోతే అదనంగా కలిసి ఉందా అని అడిగితే అవును అన్నారు. ఏమి ప్రమాదం లేదన్నారు. మీరు చేయించిన పరీక్షలు డాక్టర్లుతో చేయించారా, లేక ఎక్కడైనా ఏ ల్యాబ్‌లో అయినా చేయించారా? వీటివల్ల మెడికేటెడ్ పౌడరు వచ్చినపుడు అది నియమ నిబంధనల ప్రకారం దాన్ని విచ్చలవిడిగా ఎక్కడైనా అమ్మవచ్చా?

ఉ . 10 . 30

అలాంటిదానికి వివరాలు చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను . పిల్లలు వాడేది కాబట్టి మెడికేటెడ్ అన్నపుడు కొంత నింబధనల మేరకు టెస్ట్ చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది . అమ్మకాలు నియంత్రణ చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది . ఈ విషయం మీద గౌరవ మంత్రిగారిని వివరణ కోరుతున్నాను .

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా బోరిక్‌యాసిడ్ , సాల్సిలిక్ యాసిడ్ మొదలైన ఇన్‌గ్రిడియంట్స్ కలిగిన మెడికేటెడ్ టాల్కం పౌడర్ కాబట్టి వీటికి కొన్ని స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేసేవిధంగా మేము చాలావరకు పరీక్షలు చేయిస్తున్నాము . దీనికి ఎటువంటి ఇబ్బంది ఉన్నట్లు మా దృష్టికి రాలేదు . అటువంటి విషయాలు వస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము .

శ్రీ పి . వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రసాయనాలు, వాటికి తగిన ప్రమాణాలు ఉంటే ఫరవాలేదు. టెస్ట్ నిబంధనల మేరకు చేయించామని అంటున్నారు . విదేశాలలో నయితే మెడికేటెడ్ వస్తువులు లైసెన్సులు కలగిన షాపులు, మెడికల్ షాపులలో అమ్ముతారు . మన దగ్గర సేల్స్ బాయిస్, గరల్స్, రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫారాల మీద బస్‌స్టాండులలో ఎక్కడబడితే అక్కడకు తెచ్చి అమ్ముతున్నారు .

( శ్రీ పి . వెంకట రెడ్డి టాల్కం పౌడర్ డబ్బాను ప్రదర్శించారు )

మిస్టర్ స్పీకర్ : మీరు డబ్బాను ఎక్కడనుండి తెచ్చారు ?

శ్రీ పి . వెంకట రెడ్డి : పాన్‌డబ్బాలో తెచ్చాను . అలాంటి నియంత్రణ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా అని సూటిగా అడుగుతున్నాను .

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : స్పీకర్ సర్, విజయవాడ, విశాఖపట్టణాలలో మనకు పరీక్షా కేంద్రాలు ఉన్నాయి . పరీక్షలు చేయిస్తున్నాము . దీనివలన ఇబ్బంది కలిగినట్లుగా ఇంతవరకు మా దృష్టికి రాలేదు . మీరు ఏదన్నా ఉంటే చెబితే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము . ఎందుకంటే ఉత్పత్తిదారులకు లైసెన్సు కావాలి తప్ప అమ్మకానికి ఎటువంటి లైసెన్సు అవసరం లేదు . అయినప్పటికీ మీరు స్పెసిఫిక్‌గా ఏదన్నా చెబితే, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము .

శ్రీ పి . వెంకట రెడ్డి : అధ్యక్షా, గతంలో కాంగ్రెస్‌సభ్యులు ప్రశ్నవేశారు . ప్రభుత్వం నుండి అప్పుడు నియంత్రణ చేస్తామని సమాధానం వచ్చింది . ఇప్పుడు ఓపెన్‌గా అమ్ముతుంటే ప్రభుత్వానికి వచ్చే ట్యాక్స్ రాకుండా పోతుంది . ఒక రు . 10 కోట్ల వ్యాపారానికి గవర్నమెంట్ నియంత్రణ చేస్తే ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది .

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : వారు ఏదన్నా స్పెసిఫిక్‌గా చెబితే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము .

MR. SPEAKER : All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy in each of the 16th, 17th, 18th and 19th Annual Reports of the Andhra Pradesh Technology Services Limited for the years 2001-2002, 2002-2003, 2003-2004 and 2004-2005 in compliance with Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

2. A copy of the 28th Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2002-2003 in compliance with Section 619-A of the Companies Act, 1956.

## 2008-09 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్ )
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XII** | **(12)** | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. **XIII** | **(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. **XIV** | **(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. **XV** | **(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. **XVI** | **(16)** | – | వైద్యం, ఆరోగ్యం |

(ప్రతిపాదించబడినవి) (అనుబంధము -1)

SRI R. CHENGA REDDY : (Deputizing the Hon'ble Minister for School Education) :

Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs. 8841,23,47,000/- under Demand No.XII (12) - School Education."

SRI MOHD ALI SHABBIR : (Deputizing the Hon'ble Minister for Higher Education) :

Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.1605,87,25,000/- under Demand No. XIII (13) - Higher Education."

SRI R. CHENGA REDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.238,54,40,000/- under Demand No. XIV (14)- Technical Education."

SRI DAMODAR REDDY RAMREDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.152,77,113,000/- under Demand No.XV - 15 - Sports and Youth Services. "

SRI CHANDRASEKHER SAMBANI : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 3368,94,59,000/- under Demand No. XVI (16) - Medical and Health."

MR. SPEAKER : Demands moved. Cut Motions from 607-798 are deemed to have been moved.

## జీరో అవర్

శ్రీ డి . ఉమా మహేశ్వర రావు (నందిగామ) : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా సుబాబులు పంట అన్ని జిల్లాల్లో కూడా, ప్రధానంగా 6, 7 జిల్లాల్లో ముఖ్యంగా ప్రకాశం, కృష్ణా, గుంటూరు, ఖమ్మం జిల్లాలో ఉంది . దీనికి టన్ను రు . 1600 రేటు ఇచ్చేవిధంగా పేపర్‌మిల్స్ అన్నీ కూడా ప్రభుత్వం దగ్గర ఎగ్రిమెంట్ చేసుకున్నాయి . దానికి భిన్నంగా ఈ జిల్లాల్లో ఆ రేటు ఇవ్వని పరిస్థితి ఉంది . పేపర్‌మిల్స్ అన్నీ కూడా సిండికేట్‌గా ఏర్పడి మధ్యదళారుల ఏర్పాటుచేసుకుని, వారు ఆ విధంగా దోపిడీ చేస్తూవుంటే, రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదు . మంత్రి మారెప్పగారు మార్కెటింగ్ శాఖమంత్రిగా విజయవాడ లో మీటింగ్ పెట్టి ఇప్పటికి మూడు నెలలు అయింది . పేపర్‌మిల్స్ స్పందించకుండా, ఏకపక్షంగా దోపిడీ చేస్తుంటే, మార్కెటింగ్ శాఖ గుడ్లప్పగించి చూస్తున్నది . దయచేసి లక్షలాది ఎకరాలలో సుబాబుల పంటకు సంబంధించిన విషయం . అందుకని ప్రభుత్వం వెంటనే స్పందించి టన్నుకు రు . 1600 రేటు ఇప్పించేవిధంగా మార్కెటింగ్ శాఖ మంత్రిగారు గానీ, ముఖ్యమంత్రిగారు కానీ పేపర్‌మిల్స్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటుచేసి రేటు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగువిధంగా చర్యలు తీసుకుంటాము .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): స్పీకర్ సర్, ఇది చాలా ముఖ్యమైనది, అందుకని మా కోయభాషలో మాట్లాడుతాను .

మిస్టర్ స్పీకర్ : మీరు కోయభాషలో మాట్లాడండి . కానీ దానికి ట్రాన్స్‌లేషన్ లేదు . మళ్లీ తరువాత తెలుగులో చెప్పండి . మీరు చెప్పిన భాష అర్థమయ్యే మంత్రి ఉంటే వారు స్పందిస్తారు . వారు దాని వివరణ హౌస్‌కు ఇస్తారు .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మా భద్రాచలం నియోజకవర్గంలో చర్లమండలం ముఖ్యమైన ........... 22 ........... వద్దిపేట చెక్‌డ్యాం కావాలి . ఆ చెక్‌డ్యాంకు మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు 2004 లో రాజీవ్ పల్లెబాటలో ............. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు . హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలయినా ఇంతవరకు చుక్క నీరు రాలేదు . పంట ................... 22 గ్రామాలలో మా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు . అందువలన ప్రభుత్వం మాట ఇచ్చిన మేరకు

ఆ 22 గ్రామాలలో వ్యవసాయానికి ఇబ్బంది లేనివిధంగా వెంటనే చెక్ డ్యామును నిర్మించేందుకు కనీసం ఈ బడ్జెట్‌లోనయినా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ పి . వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది కొంతవరకు అర్థం అయింది . అర్థం అయినంతవరకు సంబంధిత మంత్రిగారికి చెబుతాను . ఆయన చెప్పింది మొత్తం పొల్లు పోకుండా కావాలంటే, అది మొత్తం ఒక లెటరు రూపంలో ఇస్తే బాగుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : మీరు రాసి పంపండి . ఈ సభ నార్మల్‌గా సభ్యులకు అర్థం అయ్యే భాషలకే పరిమితం కాబడింది . మీరు కోయభాషలో మాట్లాడుతామని అన్నారు కాబట్టి ఆ స్పిరిట్‌ను ఎంకరేజ్ చేసేందుకు అనుమతి ఇవ్వడం జరిగింది . దీనిని సాంప్రదాయంగా చేయకండి .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మొదటిగా సభ్యుడికి హౌస్ తరఫున ధన్యవాదాలు చెప్పాలి . గిరిపుత్రులు, ఎక్కడో అడివిలో వున్న పేదవర్గాలవారి గొంతు వారి భాషలో ఇక్కడ వినిపించారు . వారికి ధన్యవాదాలు . ఇలాంటి ప్రయత్నం ఎవరు చేసినా దయచేసి తమరు అనుమతి ఇవ్వండి . అప్పుడే ప్రజాస్వామ్యంలో ఈ హౌస్ గౌరవం పెరుగుతుంది తప్ప తరగదు .

MR. SPEAKER :We will keep encouraging such local dialects.

ఉ.10.40

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, నా నియోజకవర్గం పూర్తిగా ఏజన్సీ ప్రాంతంలో వున్నది. నేను మనవి చేసే అంశం డిగ్రీ కాలేజీకు సంబంధించినది. ప్రభుత్వం గత శాసన సభా సమావేశాలలో చెప్పడం జరిగింది, ఏజన్సీ ప్రాంతాలలోని అన్ని నియోజకవర్గాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తామని. నా నియోజకవర్గమైన బూర్గుంపహాడ్‌లో ఈనాటివరకూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు. అందువల్ల ఆదివాసీలైన గిరిజనులు, ఇతర బలహీనవర్గాల వారు ఆర్థిక ఇబ్బందుల వల్ల, దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.

దానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇస్తే, ముఖ్యమంత్రి గారు కూడా 2005 సెప్టెంబరు నెలలో అధికారులకు ఆదేశాలు ఇస్తే, మణుగూరులో డిగ్రీ కాలేజ్ అవసరం వుందని అధికారులు ప్రభుత్వానికి రిపోర్టు పంపించడం జరిగింది. 2006 బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క ఏర్పాటు అవసరాన్ని గురించి అసెంబ్లీలో నేను ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. దానిపై గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గారు స్పందిస్తూ, ఏజన్సీ ప్రాంతమైన మీ నియోజకవర్గంలో తప్పకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే మొన్న బడ్జెట్ సమావేశాలలో ఏజన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసే విషయాన్ని గురించి ప్రస్తావించినపుడు ఏజన్సీ ప్రాంతంలో 5 డిగ్రీ కాలేజ్‌లను మంజూరు చేసినట్లు, అందులో 3 ప్రారంభించినట్లుగాను, ఇంకా 2 ప్రారంభించవలసి వున్నదని చెప్పారు. కాని మా నియోజకవర్గంలో ఇవ్వలేదు.

బూర్గుంపహాడ్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం జనవరి మొదటి వారంలో 5 రోజులపాటు ఎఐఎస్ఎఫ్ వారి నాయకత్వంలో ఆమరణ నిరాహారదీక్షను చేయడం జరిగింది. మాకు అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కావాలని అన్ని వర్గాల ప్రజల నుంచీ డిమాండ్ వుంది. దానికి సంబంధించి నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా నా నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి, అన్ని వ ర్గాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన దానిని బట్టి ఇదివరకే ఈ ప్రపోజల్స్ వున్నాయని అర్థమవుతోంది. దాని గురించి నేను తెలుసుకుంటాను. ఏజన్సీ ప్రాంతంలో ఇదివరకు 5 డిగ్రీ కాలేజీలను శాంక్షన్ చేయడమే కాకుండా స్పెషల్‌గా బడ్జెట్‌లో ప్రొవిజన్ పొందుపరుచుకోవడం జరిగింది. దాని వివరాలు తెలుసుకుని దాని గురించి పాజిటివ్‌గా స్పందించే ప్రయత్నం చేస్తాము. Let me find out the details.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! میں شہر حیدرآباد میں محکمہ آب رسانی کی طرف سے پانی کی سربراہی میں ناکامی کی وجہ سے جن علاقوں میں پانی کی سربراہی نہیں ہو رہی ہے، ان کی فہرست پیش کرتا ہوں۔ جیسا کہ مسجد نورین، بارکس، ہاشم آباد، بنڈلہ گوڑہ، اسماعیل نگر، فاطمہ نگر، فاروق نگر، بنڈل گوڑہ، عثمان باغ، فتح دروازہ، حسینی علم، اور ان کے علاوہ پتھر گٹی، دارالشفاء اور وارڈ ۲۲ کا مکمل ایریا، درگاہ یوسفین، نامپلی، آغا پورہ، اس کے اطراف و اکناف جھرہ، صابر نگر اور دیگر شہر حیدرآباد کے دیگر محلّہ جات میں پانی کی قلت بہت شدت سے محسوس ہو رہی ہے، اور کئی علاقوں میں پانی کی سربراہی برابر نہیں کی جا رہی ہے۔ سوال یہ پیدا ہوتا ہے کہ ڈیلی واٹر سپلائی کی اسکیم کا آغاز کیا گیا، لیکن ایک دن آڑ ہی پانی برابر سربراہ نہیں کیا جا رہا ہے۔ الکٹرک کی سربراہی جو بند ہو جاتی ہے، برقی شٹ ڈاؤن ہوتا ہے، اس کی وجہ سے بھی پانی کی سربراہی پر اثر پڑتا ہے۔ آٹھ آٹھ دن ایک بستی میں پانی نہیں ملتا جس کی وجہ سے لوگوں کو پریشانیوں کا سامنا ہوتا ہے۔ پانی کے ٹینکرس میں کمی کر دی گئی، موسم گرما کے پیش نظر ٹینکرس میں اضافہ کرنا چاہئے۔ اکثر علاقے جہاں پانی میں آلودگی آ رہی ہے، آلودگی کی وجہ سے بہت سارے بچے کورنٹی دواخانے میں شریک ہیں۔ جنگی خطوط پر آلودگی کی شکایتوں کو محکمہ واٹر ورکس والے attend کرنا چاہئے اور متبادل انتظامات کے لئے فوری اقدامات کرنا چاہئے۔ آج موسم گرما کے پیش نظر حیدرآباد میں اور خصوصاً پرانے شہر میں بہت ساری علاقے ایسے ہیں جہاں پر پانی وقت پر نہیں مل رہا ہے۔ عیدی بازار، ریاست نگر، جنگم میٹ، حافظ بابا نگر، ان علاقوں میں چار چار دن، آٹھ آٹھ دن تک پانی سربراہ نہیں کیا جاتا۔ میرا آپ کے ذریعہ حکومت سے مطالبہ ہے کہ موسم گرما کے پیش نظر اس سلسلہ میں شہر کے ایم ایل ایز کی ایک خصوصی میٹنگ طلب کرے تا کہ پانی کی سربراہی کے انتظامات کو موثر طریقہ پر قطعیت دی جا سکے۔ موسم گرما سے پہلے حکومت کی طرف سے ایک خصوصی پلان تیار کیا جاتا ہے، وہ کیا پلان تیار کیا گیا، کیا اقدام کیا گیا، اس سے بھی شہر کے ایم ایل ایز واقف ہو سکتے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کروں گا کہ وہ پانی کی سربراہی کو یقینی بنانے کے لئے جنگی خطوط پر اقدامات کریں۔ آج شہر کے اکثر علاقوں میں عوام پانی سے محروم ہیں، لہٰذا اس سلسلہ میں حکومت کو توجہ کرنی چاہئے۔

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. మంచినీటి సమస్య నివారణకు మేము ప్రాధాన్యతనిస్తున్నాము. ఎక్కడ మంచినీటి కొరత వున్నప్పటికీ వెంటనే చ ర్యలు చేపడుతున్నాము. వారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు ః అధ్యక్షా, ఇది మంత్రి డి.శ్రీనివాస్ గారికి సంబంధించిన ఇష్యూ. మా నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ మరియు జూనియర్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించిన అంశం . నా నియోజకవర్గమైన మెట్‌పల్లిలో డిగ్రీ కాలేజ్ కావాలని చాలా కాలం నుంచి అడుగుతున్నాము. దయచేసి అక్కడ డిగ్రీ కాలేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా 2, 3 జూనియర్ కాలేజీలను మండలాలలో ఇవ్వాలని కూడా నేను తమరి ద్వారా మంత్రి గారికి అపీల్ చేస్తున్నాను. వాటిని వీలైనంత త్వరగా మంజూరు చేయించాలని కోరుతున్నాను. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి బైఎలక్షన్‌కు నోటిఫికేషన్ వస్తే, మళ్లీ శాంక్షన్ చేయడం సాధ్యం కాదు కాబట్టి అంతకు ముందే మంజూరు చేయించాలని కోరుతున్నాను. మా నియోజకవర్గానికి డి.శ్రీనివాస్ గారు ఇన్‌ఛార్జ్ కాబట్టి ఆయన స్పందించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రాములు గారూ, డి.శ్రీనివాస్ గారితో సమస్య ఏమీ లేదు. వారు మీకు ఇమ్మీడియట్‌గా అవకాశం ఇస్తారు. మీకు తెలుసు, ఆయన అత్తగారి ఊరు అదే. He will be very liberal there.

శ్రీ డి. శ్రీనివాస్ ః సర్, నా తరపున మీరు జవాబు చెప్పేసారు కాబట్టి తమరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారు చెప్పిందంతా విన్నాను. ఇంతకంటే ఎక్కువగా నేను చెప్పేది కూడా ఏమీ లేదు . Thank you very much for having replied on my behalf.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్)ః అధ్యక్షా, నా గద్వాల్ నియోజకవర్గంలో డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన ఇష్యూ ఇది. నా నియోజకవర్గంలో సెకండ్ జూన్ 2006 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు డ్రింకింగ్ వాటర్ కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. అది నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ జూరాల బ్యాక్ వాటర్ నుంచి పైప్‌లైన్స్ ద్వారా నీటిని తీసుకెళ్లే కార్యక్రమం . ఈ మధ్యనే పనులు ప్రారంభమయ్యాయి. అక్కడ సరిగా స్టాఫ్ లేకపోవడం వల్ల స్పీడ్‌గా పనులు జరగడం లేదు కాబట్టి అక్కడ ఒక ఇ.ఇ., ప్రాజక్ట్ డివిజన్‌ను ఏర్పాటు చేయమని గతంలో మంత్రి గారిని కోరడం జరిగింది. అందువల్ల పనులు వేగంగా జరిగేందుకు అక్కడ ప్రాజక్ట్ డివిజన్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని మరొక్కసారి కోరుతున్నాను. దానిపై మంత్రిగారు రెస్పాండ్ అయితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర రావు ః గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఒకసారి వెరిఫై చేసుకుని గౌరవ సభ్యురాలికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ నారాయణరావు పాటిల్ ః అధ్యక్షా, తమరి ద్వారా ఆర్ అండ్ బి శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో 222 కళ్యాణి నేషనల్ హైవేపై 2 సంవత్సరాల క్రితం పూర్తిగా బ్రిడ్జ్ కొలాప్స్ అయింది. అక్కడ ట్రాఫిక్‌ను గ్రామాలలోకి మళ్లించడంవల్ల పట్టణాలలో ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఆ ప్రాంతవాసులకు అసౌకర్యం కలుగుతోంది. గతంలో దీనిపై ముఖ్యమంత్రి గారు, మంత్రి

గారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకొచ్చి, మంజూరు చేయించి టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే వంతెన గురించి సూచనలు చేయడం జరిగిందో, దానికి సంబంధించిన నిర్మాణపు పనులను వెనువెంటనే చేపట్టే విధంగా తగు చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ షేక్ సుభాని :(గుంటూరు -1) అధ్యక్షా, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో వున్న పెద్ద ఆసుపత్రులలో ఒకటి. ప్రతి రోజు 2000 మంది పేషెంట్లు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలనుంచి ఆ ఆసుపత్రికి వైద్య సదుపాయం కోసం వస్తారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో మూత్రపిండాలకు సంబంధించిన డయాలసిస్ వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల పేద, బలహీన, బడుగువర్గాలు, మైనారిటీ వర్గాలకు సంబంధించిన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఉ. 10.50

అధ్యక్షా, గుంటూరు ఆసుపత్రిలో కిడ్నీకి సంబంధించి ప్రత్యేక వైద్య మిషనరి యూనిట్, సంబంధిత టెక్నికల్ స్టాఫ్ ప్రత్యేకంగా క్వాలిఫైడ్ డాక్టర్‌ని నెఫ్రాలజి డిపార్ట్‌మెంట్‌కి మంజూరు చేయాలని కోరుతున్నాను. పేదవారు కిడ్నీ వ్యాధితో బాధపడేవారికి డయాలిసిస్ చేయాలంటే ఇబ్బంది. కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈనాడు వైద్య విభాగాల ద్వారా అన్ని విధాలా పేద ప్రజలకు సేవ చేస్తోంది. అలాగే డయాలసిస్ చేయడానికి ఆ సదుపాయాలు బడుగు, బలహీనవర్గాలకు కల్పించి వారి అందుబాటులోకి తేవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖా మంత్రిగారికి అందచేస్తాము.

శ్రీ టి. గురుమూర్తిరెడ్డి (పెందుర్తి ): రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి, రాష్ట్ర మంత్రి కొణతల రామకృష్ణగారు విశాఖ కార్పొరేషన్‌ను అభివృద్ధి ఫథంలో ముందుకు తీసుకువెళ్లడానికి వన్ ఆఫ్‌ది బెస్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి ఒక మున్సిపాలిటి, 32 పంచాయితీలు, 1 మండల పరిషత్తు కలిపి గ్రేటర్ విశాఖపట్టణం రూపకల్పన చేసిన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. గ్రేటర్ విశాఖపట్టణంలో కలిపిన మున్సిపాలిటి, పంచాయితీలు, మండల పరిషత్తుకు కావలసిన స్టాఫ్ అందులో మెర్జ్ చేశారు. గ్రేటర్ విశాఖపట్టణంలో ఈ రోజు ప్రస్తుతం స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారంగా, మంజూరయిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. పట్టణ జనాభా 15 లక్షలకు చేరడం వల్ల ప్రజలకు సరిపోయే ఉద్యోగాల శాతం సరిపడా లేనందువల్ల శానిటేషన్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, వాటర్ సప్లై మొదలైనవి అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నందున కార్పొరేషన్ జీతాలు భరించుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం భరించవలసిన అవసరం లేదు. కాబట్టి అదనపు పోస్టులు మంజూరు చేయడానికి గ్రేటర్ విశాఖ పట్టణం అభివృద్ధికి గౌరవ మంత్రిగారు సహకరించవలసిందిగా కోరుతున్నాను. గతంలో గాజువాక మున్సిపాలిటి, మండల పరిషత్తు, 32

పంచాయితీలలో పని చేసిన స్టాఫ్ , ఎన్ఎమ్ఆర్‌లుగా, టైమ్ స్కేలులో పని చేస్తున్నారు. గ్రేటర్ విశాఖపట్టణంలో మెర్జ్ చేశారు. వారిని పర్మనెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. రాష్ట్రంలో ఈ సమస్య ఉంది . త్వరలో పరిష్కరించాలని కోరుతున్నాను. త్వరలోనే వారికి వివరాలు తెలియచేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులకి సంబంధించింది. కొన్ని నెలల నుండి వారికి జీతాలు లేవు. బకాయిలతోబాటు వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా కాకుండా డైరెక్ట్‌గా కార్పొరేషన్‌లో పర్మనెంట్‌గా తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

( పిటీషన్‌ను పంపించడం జరిగింది )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా,.....

( అంతరాయం )

Mr Speaker: You can finish it up now. You wanted to make a mention. Please mention. (pointing towards the Minister for R & B) - they want to make a special mention. Now, this is not discussion. Only mention. If you want discussions, R & B and Ports demands are there. Immediately after Tea Break, if it is important, you can take it up under R & B and Ports. Let us not have any more turmoil to the provision of special mention. స్పెషల్ మెన్షన్ పైన చర్చ కావాలని చెప్పారు. ఎయిర్ పోర్ట్ రీనేమింగ్ ఇష్యూలో గతంలో ఇక్కడ రైజ్ చేయడం జరిగింది. దాని మీద చర్చ కావాలని మీరు అడిగారు. ఆ చర్చ రోడ్స్,బిల్డింగ్స్ అండ్ పోర్ట్స్ క్రిందకు వస్తుంది. దాని క్రిందకు తీసుకుందాము.

( అంతరాయం )

మీకు ఈ డిస్‌కషన్ కావాలంటే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌ది ఉంది. టీ బ్రేక్ తరువాత మాట్లాడండి. నార్మలీ స్పెషల్ మెన్షన్ ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఇష్యూ మీద ఉంటుంది. జీరో అవర్ కాకుండా స్పెషల్ మెన్షన్ అన్నారు. After Zero Hour, opportunity to agitate will be given. Now you want to take up the issue on Airport renaming. You can take it up for discussion. Already demands are moved.. You can kindly avail that option. You see, the special mention comes under request. I got it under request. So, I am just taking up. Devender Goud Garu, when I speak, I speak with some responsibility and experience. దేవేందర్‌గౌడ్‌గారూ, ఈ హౌజ్‌లో ఏ విధంగా విషయాలు జరుగుతున్నాయో అది గమనించి చెబుతున్నాను. మళ్లీ అవకాశం ఇవ్వలేదు, మైక్ ఇవ్వలేదుఅనేది కాకుండా దీని మీద మాట్లాడాలంటే ప్రొవిజన్ చెప్పాను. స్పెషల్ మెన్షన్ ఉన్నప్పుడు లిమిటేషన్స్ చెప్పాను. I need not even mention this. స్పెషల్ మెన్షన్ మీద లెటర్ ఇచ్చినప్పుడు there is no need for the Hon'ble Speaker to mention about that. But, in spite of that, I mentioned it. మీరు ఒకవేళ చర్చించాలంటే దీనిలో మాత్రం స్కోప్ ఉండదు. If you want to make a brief mention, you will be permitted.

# ప్రత్యేక ప్రస్తావన
## షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ లోని డొమెస్టిక్ టెర్మినల్‌కు
## శ్రీయుత యస్.టి. రామారావు గారి పేరు పెట్టడం గురించి

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మొట్టమొదటగా నేను స్పీకర్‌గారికి ఒక విషయం చెప్పదలచాను. I am also a responsible Member in this House. I am also an experienced responsible Member in the House. I know my limitations and I know my responsibilities. ఈ రోజు ఎయిర్‌పోర్ట్ అథారిటి శంషాబాద్‌లో ఇనాగ్యురేషన్‌కి రావడం చాలా సంతోషం. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడానికి ఇక్కడ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వంలో ఉన్నప్పుడే అనేక విధాలుగా కృషి చేసాము. దానికి మాకు సంతోషంగా ఉంది. టైమ్‌కి దానిని పూర్తి చేయడం ఇంకా సంతోషంగా ఉంది. ముఖ్యంగా తమరి దృష్టికి, అదే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచినది ఏమంటే, కొన్ని సాంప్రదాయాలు ప్రభుత్వంలో కొనసాగుతూ ఉంటాయి. కాని కొన్ని సాంప్రదాయాలకు మాత్రం ఎవరయినా కూడా గౌరవం ఇస్తాము. వాటిని కొనసాగిస్తాము. అవి కొనసాగుతూ ఉంటాయి. గతంలో మేము కూడా చేసాము. అప్పుడు మమ్ములను కాంగ్రెస్ పార్టీ వారు అడగలేదు. ఇంతకుముందు ముఖ్యమంత్రులుగా పని చేసిన బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, జలగం వెంగళరావు, పెద్దలు బూర్గుల రామకృష్ణారావు, డా.చెన్నారెడ్డి వారి విగ్రహాలను ఏర్పాటు చేసి అనేక విధాలయిన స్మారకాలను ప్రకటించాము. ఈ రోజు అడిగేదేమంటే, ఆల్‌రెడి బేగంపేటలో డొమెస్టిక్ టర్మినల్‌కి ఎన్.టి.ఆర్‌గారి పేరు ఉంది. ఇంటర్నేషనల్ టర్మినల్‌కి రాజీవ్‌గాంధిగారి పేరు ఉంది. అదే పద్ధతిలో షంషాబాద్‌లోని ఇంటర్నేషనల్ టర్నినల్‌కి రాజీవ్‌గాంధిపేరు, డొమెస్టిక్ టర్మినల్‌కి ఎన్‌టిఆర్., పేరు కొనసాగించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాము.

**ఉ.11.00**

అయినా ఇంతవరకు దానిపై ఎలాంటి రెస్పాన్స్ లేదు అధ్యక్షా, మేము ప్రజాస్వామ్యయుతంగా, ప్రజాస్వామిక పద్ధతులలో నిరసన తెలుపుతూంటే రాత్రి మూడు గంటల నుండి ఆ చుట్టుపక్కల నాలుగు మండలాలలోని మా కార్యకర్తలను ఎంతో క్రూరంగా తరిమి తరిమి ఇళ్లకు వెళ్లి అరెస్ట్ చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు ఎంతో క్రూరత్వం చూపుతున్నారు. ఎంత అన్యాయమండీ?...... ఇది ఎంత నిరంకుశ ప్రభుత్వమండీ?.......

MR SPEAKER: This is the special mention. You wanted renaming of the Airport.

శ్రీ కె.రోశయ్యః సార్, ఇది సాంప్రదాయం కాదు. యాక్చ్యువల్‌గా ఇది ఏ నిబంధన క్రింద వుంది? వాళ్లు అబ్‌రప్ట్‌గా లేచి స్పెషల్ మెన్షన్ అంటూ దీనిని ప్రస్తావన చేశారు. మామూలుగా ఏదైనా ప్రస్తావన చేయటానికి తమ అనుమతి తీసుకొని ఒక పద్ధతిలో ఫలానా నిబంధన క్రింద తీసుకొస్తున్నామంటూ గవర్నమెంటుకు ఒక నోటీసు ఇస్తే గవర్నమెంటు వైపు నుంచి కూడా దానిపై ఏమి చెప్పాలనే విషయం పై తయారు కావటానికి వీలుంటుంది. వారు ఏర్‌పోర్ట్ రీనేమింగ్ గురించి అడుగుతున్నారు. దాని గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు. వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. మాకు కొంత టైం ఇస్తే గతంలో ఏమి జరిగింది? దానికి సంబంధించిన అగ్రిమెంటు చేసుకున్నప్పుడు ఏమనుకున్నారు? ఇప్పుడు దానికి విరుద్ధంగాఏమైనా

జరుగుతుందా? ఆ విషయాన్ని పరిశీలించటానికి అలాంటి అనేక విషయాలు కూడా తోడవుతాయి. కనుక గవర్నమెంటును వారెవరు కూడా మేం కంపెల్ చేస్తాం మీరు చెప్పాలి అని వారడిగే అవకాశం లేదు.

MR.SPEAKER: Now, Tea break for Ten Minutes.

(The House then adjourned for Tea break for Ten Minutes at 11.02 A.M.)

(తేనీటి విరామం అనంతరం సభ ఉదయం 11.36 గంటలకు పునఃప్రారంభమైనది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

★★★

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః అందరికీ నమస్కారం, ఇప్పుడు వెల్ఫేర్ డిమాండ్స్‌పై చర్చ ఉంటుంది. శశిధర్‌రెడ్డిగారూ, చర్చ మొదలుపెట్టండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్) ః మేడమ్ స్పీకర్, హౌసింగ్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిమాండ్స్‌పై చర్చకు అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు – ఎయిర్‌పోర్ట్ డొమెస్టిక్ టెర్మినల్‌కు యన్.టి.ఆర్ . పేరు పెట్టాలి అని రాసి వున్న ప్లకార్డులను ప్రదరిస్తూ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః నేను డిమాండ్స్ మీద చర్చను ప్రకటించాను, సభ్యులు మాట్లాడడానికి లేచారు.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట)ః రోశయ్యగారు మాట్లాడిన తర్వాత దేవేందర్‌గౌడుగారికి మైకు ఇస్తామన్నారు, ఇవ్వండి మాట్లాడతారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఎవరు చెప్పారు, స్పీకర్‌గారు చెప్పారా? నేను కనుక్కుంటాను , శశిధర్ రెడ్డిగారు మాట్లాడిన తర్వాత కనుక్కొంటాను, దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి ః మేడమ్ స్పీకర్, ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం . ఈ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పాలనలో విసిగి వేసారిపోయి, కాళ్లకున్న చెప్పులు అరిగీ అరిగీ, నిస్సత్తువతో ఉన్నటువంటి .......

(ఈ సందర్భంగా పోడియం దగ్గర వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు – షంషాబాద్‌లోని ఎయిర్‌పోర్ట్ డొమెస్టిక్ టెర్మినల్‌కు యన్.టి.ఆర్ . పేరు పెట్టాలి, ఎయిర్‌పోర్ట్ డొమెస్టిక్ టెర్మినల్‌కు యన్.టి.ఆర్ . పేరు కొనసాగించాలి అని పెద్ద పెట్టున నినాదాలు చేస్తున్నారు. )
ఉ. 11.40

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్: స్పీకర్ గారు మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తానన్నారని మీరు చెబుతున్నారు కదా, నేను వారిని అడుగుతాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్ద బైటాయించారు)

The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 11.41 AM)

(సభ విరామం అనంతరం తిరిగి 11.51 గంటలకు ప్రారంభమైనది)
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

(అంతర్జాతీయ విమానాశ్రయంలోని డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీ రామారావుగారి పేరు కొనసాగించాలని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయాసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్: ఇప్పుడు డిమాండ్ల మీద చర్చ కొనసాగుతుంది.

(తెలుగుదేశం సభ్యులు నినాదాలు కొనసాగించారు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు మామూలు స్థితిలో ఉంటే నేను కొన్ని విషయాలు చెబుతాను. వారి ఆలోచనలు వారికుంటాయి. వారిని నేను కాదు అనను. నేను చెప్పే విషయాలను ప్రశాంతంగా విని అర్థం చేసుకోమంటున్నాను. మీరు కూర్చుంటే, మరలా అవసరమైనచో రావచ్చు, దానిలో ఇబ్బంది ఏమీ లేదు.

మేడం డిప్యూటీ స్పీకర్: మీరు మీ సీట్లకు వెళ్లండి.

శ్రీ కె.రోశయ్య: ఉమామహేశ్వరరావుగారూ, మీరు నిలుచున్నప్పుడు సభ ఆర్డరులో ఉన్నట్లు కాదు. మీరు అలా ఉన్నప్పుడు నేను సమాధానం చెప్పడం అంతకంటె బాగుండదు. కావున మీరు దయచేసి మీ సీట్లకు వెళ్లండి. నేను చెప్పిన తరువాత అయినా మీకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది. మీ స్వేచ్ఛ తగ్గదు. మీరు ఎటువంటి నిర్ణయమైనా తీసుకోవచ్చు. ప్రభుత్వం తరపున నేను రెండు మాటలు చెపుతాను. మీరు దయచేసి కూర్చోండి. మీ మర్యాద కూడా పెరుగుతుంది.

(తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, వారికి కావలసినది సమస్యపై సమాధానం కాదు. సమస్య పరిష్కారం కాదు. అధ్యక్ష స్థానం వద్ద నిలబడి మాట్లాడడం మంచిది కాదు. మీరు దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లకు వెళ్లారు)
(అంతరాయం)

అక్కడకు వెళ్లి నిలుచుని మాట్లాడడం తప్పు కాదా!

శ్రీ డి.నరేంద్రకుమార్: మీ పార్టీకి సంబంధించినవారు గతంలో ఇలా ప్రవర్తించినపుడు మీరు సభలో లేరు. అప్పుడు మీపార్టీవారు చేయలేదా?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు సమస్య ఏమిటంటే బేగంపేట విమానాశ్రయంలోని డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీ రామారావుగారి పేరు ఉంది. అసలు విమానాశ్రయానికి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అని ఉంది. దానిని ఇష్యూ చేస్తున్నాం తప్ప మూసివేయడంలేదు. డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీరామారావుగారి పేరు అలాగే ఉంటుంది. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కూడా అట్లాగే ఉంటుంది.

అది కాకుండా కొత్తగా శంషాబాదులో నిర్మించిన ఎయిర్‌పోర్టుకు సంబంధించి 1995లోభారత ప్రభుత్వంలోని పౌరవిమానయాన మంత్రిత్వశాఖవారు ఆ విమానాశ్రయానికి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా నిర్మాణానికి ముందే పేరు నిర్ణయించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారం పంపించారు.

బేగంపేట ఎయిర్‌పోర్టుకు, అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధం లేదు. శంషాబాదు ఎయిర్‌పోర్టు గురించి ప్రయత్నాలు చేసినపుడు మీరే అధికారంలో ఉన్నారు. ఎంఓయూ మీద మీరే సంతకం చేశారు. శంషాబాదు ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిన తరువత బేగంపేట ఎయిర్‌పోర్టును మూసివేయాలని స్పష్టంగా ఉంది. కానీ ఈ మధ్య తలెత్తిన పరిణామాల దృష్ట్యా భారత ప్రభుత్వం పునరాలోచించి దానిని అలాగే కంటిన్యూ చేయాలని నిర్ణయించింది. ప్రజల కోరిక కానీ, ఎయిర్‌పోర్ట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగుల ఆందోళన వల్ల కానివ్వండి, బేగంపేట ఎయిర్‌పోర్టును అలాగే కంటిన్యూ చేయాలని స్పష్టంగా నిర్ణయించారు. కనుక బేగంపేట ఎయిర్‌పోర్టు డొమెస్టిక్ టెర్మినల్‌కు ఉన్న ఎన్టీ రామారావుగారి పేరును తొలగించడం గానీ, లేకపోతే మరొక మార్పు చేయడం కానీ చేయలేదు. అది అలాగే కొనసాగుతుంది. శంషాబాదులో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించినంతవరకు భారత ప్రభుత్వ స్థాయిలోనే రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అని నామకరణం చేశారు. దానికి మరలా ఎన్టీ రామారావు గారి పేరు పెట్టమని మీరు అడగడం న్యాయం కాదు. మీరు అన్నట్లుగా బేగంపేట టెర్మినల్‌కు ఉన్న పేరు తీసివేస్తే మీరు బాధ పడవచ్చు.

(డా. నాగం జనార్ధనరెడ్డినుంచి అంతరాయం)

అమ్మా, మీరు చెప్పండి. వారు అన్న మాటలకు మరలా నేనేదైనా అంటే చాలా బాధపడతారు.

డా.నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, నమస్కారం పెడితే తప్పా!

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, సవ్యంగా నమస్కారం పెడితే ఫర్వాలేదు. ఛీత్కారాలతో, ఎగతాళి చేస్తూ పెడితే బాగుండదు. మీరు దయచేసి కూర్చోండి.

డా.నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, రోశయ్యగారికున్నంత తెలివి నాకు లేదు.

శ్రీ కె.రోశయ్యః అవును, మీ అంత తెలివి నాకు ఉండి ఉంటే నేను కూడా ఎంబీబీఎస్ డాక్టరును అయి కోసేవాడిని. నేను అంత బాగా చదువుకోలేదు కదా.

డా.నాగం జనార్ధనరెడ్డిః మీరు చదవకుండానే కోస్తున్నారు.

శ్రీ కె.రోశయ్యః వివాదం లేనిచోట వివాదం తెచ్చుకోవద్దు. దయచేసి అర్థం చేసుకోండి. ఎన్టీ రామారావుగారి పట్ల ఉన్న గౌరవంలో ఏమాత్రం మార్పులేదు. బేగంపేటలోని డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్టీ రామారావుగారి పేరు కొనసాగుతుంది. శంషాబాదులో నిర్మాణమైన కొత్త అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎన్టీ రామారావుగారి పేరు పెట్టాలని మీరు డిమాండ్ చేయవచ్చు కానీ ఆమోదించే పరిస్థితిలో మేం లేం. మార్పులేదు కాబట్టి సభను సాగనివ్వమని చెప్పి సభను అడ్డుకోవద్దు. సభను కొనసాగించడానికి దయచేసి కావలసిన తోడ్పాటు అందించవలసిందిగా తమద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

(ఇప్పటికి మూడు సార్లు లేచి, కూర్చున్నానని సభ్యులు శ్రీ పి.శశిధర్‌రెడడ్డి అసంతృప్తి వ్యక్తంచేశారు)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌ః అధ్యక్షా, మేం రోజూ నిల్చుంటూ, కూర్చుంటూ గుంజీలు తీస్తున్నాం. ఒక్కరోజు మూడుసార్లు నిలుచుని, కూర్చుంటున్నందుకు మిత్రులు శశిధర్‌రెడ్డిగారు విసుగు చెందుతున్నారు. రోశయ్యగారు చాలా అనుభవజ్ఞులు. వారికి అపారమైన అనుభవముంది. ఆ అనుభవాన్ని వారు మామీద ప్రదర్శింపజేసి వారికున్న తెలివితో అసలు విషయాన్ని ఏవిధంగా పక్కదారి పట్టిస్తువన్నారో చూడండి.

మేడం డిప్యూటీ స్పీకర్‌ః ఆ విషయం అందరం ఒప్పుకుంటున్నాం కదా. మీరు అతి తెలివి అంటే వక్రీకరించినట్లు అవుతుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌ః నేను వారిని అతితెలివితో ప్రదర్శిస్తున్నారని అనలేదు. అతి తెలివి అనలేదు. వారంటే మాకు అపారమైన గౌరవముంది. ఒక విషయాన్ని...........

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు, నన్ను ఒక రకంగా మాట్లాడారని నేను అనడంలేదు. మీ పక్కనున్న వ్యక్తి నోటిని కాస్త ఆపండి అంటున్నాను. అంతకంటె ఏమీ లేదు.

మేడం డిప్యూటీ స్పీకర్‌ః మీరు అట్లాగే ఒకరిమీద మరొకరు మాట్లాడుతూ ఉండండి. సమయం పూర్తవుతుంది. సభను వాయిదా వేసుకుని వెళ్లిపోదాం. మీరు ఒకరినొకరు గౌరవించుకోవాలి కదా! తద్వారా సభా గౌరవం కూడా పెరుగుతుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌ః అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ ఇప్పటికే బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు అలానే కొనసాగుతుంది, అక్కడున్న డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఉన్న ఎన్టీ రామారావుగారి పేరు అలాగే కొనసాగుతుంది కాబట్టి దానిని మేం మార్చలేదని మంత్రిగారు చెబుతున్నారు. కానీ బేగంపేట ఎయిర్‌పోర్టు భూమి ఉంటుంది, బిల్డింగులు ఉంటాయి కానీ విమానాల రాకపోకలు జరగవు. మరి అటువంటి అప్పుడు అక్కడ టెర్మినల్ ఎందుకో మంత్రిగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

ప్రభుత్వమనేది కంటిన్యువస్ ప్రాసెస్ అని నేను మొదటినుంచి చెబుతున్నాను. అధికారంలో ప్రస్తుతం మీరు ఉండవచు, మేం ప్రతిపక్షంలో ఉండవచ్చు. రేపు మేం అధికారంలో ఉండవచ్చు, మీరు ప్రతిపక్షంలో ఉండవచ్చు. రాజకీయాలలో నిరంతరం అనేక మార్పులు ఉంటాయి కానీ మనకు కొన్ని సాంప్రదాయలున్నాయి. ఆ సాంప్రదాయాలను మనం కొనసాగించాలి. రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ ఏదైనా ఒకదానికి పెద్దల పేర్లు పెట్టినపుడు తరువాత మార్చిన సందర్భాలు లేవని నాకు తెలుసు. ఈ సాంప్రదాయాన్ని మీరు అగౌరవపరుస్తున్నారు.

ఇప్పటికి అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాదుకు మార్చినట్లే అవుతుంది. కొత్త విమానాశ్రయానికి రాజీవ్‌గాంధీగారి పేరు మాత్రమే పెట్టారు. కానీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని డొమెస్టిక్

టెర్మినల్‌కు ఎన్టీ రామారావుగారి పేరు పెట్టడంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇది ఖచ్చితంగా తెలుగువారిని అవమానపరచే విధంగా మీరు వ్యవహరిస్తూ తప్పు చేస్తున్నారు తప్ప మరొకటి కాదు.
మ.12.00

ఈనాడు రాజీవ్ గాంధీ గారికి, మీకు పేర్లు తక్కువ లేవు. ఇంతకు ముందే ఒక ఎయిర్‌పోర్టుకు వారి పేరున్నది. అనేక రకాలైన పేర్లు పెట్టారు. లేస్తే పేర్లు, కూర్చుంటే పేర్లు అన్నిటికీ రాజీవ్ గాంధీ పేరు, ఇందిరా గాంధీ పేర్లు పెట్టుకొంటున్నారు. సార్, ఇక్కడ తెలుగు వాళ్లు పుట్టారు. మీరు చూడండి, మేడమ్ డిప్యూటీ స్పీకర్, మీరు బాంబేలో తీసుకోండి, చెన్నైలో తీసుకోండి అన్నాదురై గారి పేరున్నది, బిజూపట్నాయక్ గారి పేరున్నది, కామరాజ్ నాడార్ గారి పేరున్నది, ఈ విధంగా అనేక రకాలైన పేర్లు ఎక్కడ ఏ రాష్ట్రానికి సంబంధించిన వారికి వారి పెద్దల పేర్లు అక్కడ పెట్టుకొన్నారు. ఆ విధంగా ఇక్కడ ఒక సాంప్రదాయం ఉన్నది. ఇప్పుడు ఉన్నదాన్ని తొలగించి ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. మీరు టెక్నికల్‌గా మాట్లాడి దీన్ని చాలా తెలివిగా పక్కదారి పట్టించే ప్రయత్నం దయచేసి చేయవద్దు. ప్రభుత్వం ఖచ్చితంగా దీని మీద మేము అడిగిన విధంగా పేరు పెడతామని మాకు హామీ ఇవ్వాలి. మేము కొత్తగా పేర్లు పెట్టమని అడగడం లేదు. ఉన్న పేరునే కొనసాగించమని కోరుతున్నాము. దయచేసి దాన్ని కొనసాగించేలా హామీ ఇవ్వాలని కోరుతున్నాము.

మేము ఒక చిన్న ధర్నా పెట్టుకొందామని అనుకుంటే, ప్రజల దృష్టిని ఆకర్షించడానికే కదా, ప్రతిపక్ష పార్టీ ధర్నాలు చేసేది, దాన్ని కూడా మీరు చేయనీయక పోతే ఎలా? ఇందిరమ్మ రాజ్యం అని అంటే చీకటి రాజ్యమా? రాత్రిపూట ఎమర్జన్సీలో అరెస్టు చేశారు. రాత్రంతా మా వర్కర్లందరినీ అరెస్టు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ ఇంకా అరెస్టు చేస్తునే ఉన్నారు. ఈ విధంగా కనీసం ప్రజాస్వామ్యయుతంగా మేము మా నిరసన తెలియజేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేకపోతే ఇది ఏ విధంగా సమంజసమో రోశయ్య గారు చెప్పాలి. టెక్నికల్‌గా మాట్లాడి, ఆయనకున్న తెలివితేటలు ప్రదర్శించకుండా మీరు ఖచ్చితంగా ఎన్.టి.రామారావు గారి పేరును డొమెస్టిక్ టెర్మినల్‌కు కొనసాగిస్తామనే హామీని ఇవ్వాలి. లేకపోతే, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అనే పేరును పెట్టండి. నాకు తెలిసి అదే విధంగా అగ్రిమెంటులో ఉన్నది. ఇంటర్నేషనల్ టెర్మినల్‌కు రాజీవ్‌గాంధీ గారి పేరు పెట్టండి, డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరును అదే విధంగా కొనసాగించండి. అది ఒక పద్ధతిగా ఉంటుంది. అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. ఎవరికీ ఇబ్బందికరమైన పరిస్థితి ఉండదు. కనుక దీన్ని అనవసరంగా ఒక సమస్యగా మార్చవద్దని, దీన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు చెప్పిన మాటలను విన్నాను. పూర్వ చరిత్ర చెప్పాలని కాదు గానీ క్లుప్తంగా అందరికీ గుర్తు చేస్తున్నాను. బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టును 1972 ప్రాంతంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్టు అని పిలుస్తూ ఉండేవారు. తరువాత 1993లో ఫౌండేషన్ వేసి, 1997 లో ప్రారంభించిన కొత్త బిల్డింగుకు రాజీవ్‌గాంధీ టెర్మినల్ అని పేరు పెట్టారు. 1999 లో రెనోవేటెడ్ బిల్డింగుకి ఎన్.టి.రామారావు టెర్మినల్ అని పేరు పెట్టారు. నేను ఒకటి అడుగుతున్నాను. రాజీవ్‌గాంధీ టెర్మినల్ అని పేరుంటే కొత్తగా కొంత రెనోవేట్ చేసి ఎన్.టి.ఆర్. టెర్మినల్ అని పేరు పెట్టింది మీరు, మీ కాలంలో. కనుక ఉన్న దాన్ని ఉంచకుండా కొత్తగా పేరు పెట్టింది మీ కాలంలో. కానీ మేము చేస్తున్నది ఏమిటి? కొత్తగా పేర్లు చేర్చటం లేదు. భారత ప్రభుత్వం ఇచ్చిన పేరును యధాతథంగా ఉంచాము. పాత ఎయిర్‌పోర్టులో రామారావు గారి పేరును తొలగించాలని గానీ, ఆయన్ని అగౌరవపరచాలని మేమెప్పుడూ అనుకోలేదు.

దేవేందర్‌గౌడ్ గారు చెప్పారు, రాజీవ్‌గాంధీ గారి పేరుతో చాలా ఉన్నాయి, చాలా మందికి తెలుసని. నిజమే రాజీవ్ గాంధీ గారి గురించి దేశమంతా తెలుసు. ఎన్.టి.రామారావు గారి గురించి కూడా ఆయన నటనలో ఒక అగ్రస్థానానికి చెందిన నటుడు గా ఈ రాష్ట్రంలోనే కాదు, రాష్ట్రేతర ప్రాంతాలలో ప్రజానీకానికి కూడా తెలుసు. కనుక దీనికి పేరు పెడితే వస్తుంది, లేకపోతే తగ్గుతుంది అని కాదు. ఉన్న వాస్తవాన్ని దయచేసి గ్రహించండి. హైదరాబాదు ఎయిర్‌పోర్టుగా ఉన్న దాన్ని 1997లో ప్రారంభించేటప్పుడు రాజీవ్‌గాంధీ టెర్మినల్ గా పేరు పెడితే, దాన్ని 1999లో రెనోవేట్‌చేసి ఎన్.టి.ఆర్. టెర్మినల్ అని దానికి పేరు తగిలించారు. ఉన్న పేరును మీరు కొత్తగా మార్చారు. కానీ ఇప్పుడు మేము చేస్తున్నది ఉన్న పేరును తొలగించడం గానీ, లేని పేరున కలపడం గానీ కాదు. అది ప్రత్యేకంగా నిర్మాణం చేసిన ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు. బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టును రాజీవ్‌గాంధీ టెర్మినల్ కానివ్వండి, ఎన్.టి.ఆర్. టెర్మినల్ కానివ్వండి ఇది కొనసాగాలి అనే డిమాండును ఒక ప్రక్కన వారూ వింటున్నారు, మనమందరమూ వింటున్నాము. దాని మీద భారత ప్రభుత్వం ఏమి చేస్తుందో నాకు తెలియదు. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంత వరకు దానిలో రామారావు గారి పేరు తొలగించడం గానీ, అగౌరవ పరచడం గానీ కానే కాదు. ఉన్నది అలాగే ఉంటుంది. కొత్త దానికి మాత్రం రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, శంషాబాద్ అనేది భారత ప్రభుత్వంలో మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎవియేషన్ వారి ఆర్డరు ప్రకారంగా దాన్ని కొనసాగిద్దాం. దీన్ని ఒక వివాదమైన అంశంగా గానీ, రామారావు గారి పట్ల కొందరికే అభిమానం ఉంది, మిగతా వారికి లేదనే భావన వచ్చే దానికి దయచేసి ఆస్కారం కల్గించవద్దు. మా అందరికీ కూడా గౌరవం ఉంది. గౌరవం లేక పోవటం కాదు.

ఒక ఎయిర్‌పోర్టుకు పేరు పెట్టే సందర్భంలో గతంలో రాజీవ్ గాంధీ టెర్మినల్ అని ఉంటే, ఎన్.టి.రామారావు టెర్మినల్ అని పేరు పెట్టింది మీరు, పేరు చేర్చింది మీరు. అయినా మీరు ఎందుకు చేర్చారని మేము అడగడం లేదు. వారిని కూడా మేము గౌరవిస్తాము. ఒక టెర్మినల్‌కు వారి పేరుంది. ఆ పేర్లు అలాగే ఉంటాయి, వాటిని కదిలించడం లేదు. మీరు సలహా చెప్పాల్సింది ఎప్పుడంటే బేగంపేటలోని ఎయిర్‌పోర్టు పూర్తిగా మూసివేసే రోజు వస్తే అప్పుడు మీరూ ఉంటారు, మేము ఉంటాము అప్పుడు మీకు ఏదైనా సలహా ఉంటే భారత ప్రభుత్వానికి చెప్పి మార్పించడానికి ప్రయత్నం చేయవచ్చు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ ః మేడమ్, డిప్యూటీ స్పీకర్, ఒకవేళ డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు బేగంపేటలోనే ఉంటే దానికి ఎన్.టి.రామారావు టెర్మినల్ అనే పేరును కొనసాగిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ మీరు ఎయిర్‌పోర్టు మొత్తాన్ని శంషాబాద్‌కు తరలించారు. షిఫ్టు మీరు చేయలేదు, మేమే చేశాము. మేము ఒప్పుకొంటున్నాము. అక్కడ ఎయిర్‌పోర్టు కావాలని ఎయిర్‌పోర్టును అక్కడకు తరలించాము. ఆ ఎయిర్‌పోర్టు షిఫ్టు చేసినప్పుడు పేర్లు యధాతధంగా ఉండనీయండి. నేను రాజీవ్‌గాంధీ గారి పేరును తొలగించండి అని మేము చెప్పడం లేదు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అన్న పేరు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పెట్టి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ టెర్మినల్, ఎన్.టి.రామారావు డొమెస్టిక్ టెర్మినల్ ను కొనసాగించడంలో మీకున్న ఇబ్బంది ఏమిటో నాకర్థం కావడం లేదు. బేగంపేటలో ఉన్న ఎయిర్‌పోర్టు యధాతధంగా శంషాబాద్‌కు షిఫ్టు అయింది. అక్కడ కొత్త బిల్డింగు కట్టుకున్నాము. కానీ ఎయిర్‌పోర్టు యధాతధంగా షిఫ్టు చేయబడ్డది. యాక్టివిటీ మొత్తం అక్కడకు షిఫ్టు చేయబడ్డది. చెన్నైలో చూస్తే అక్కడ ఎయిర్‌పోర్టుకి కామరాజ్ నాడార్ పేరున్నది, అన్నాదురై పేరు మీదనే ఉన్నది. ఇంటర్నేషనల్, డొమెస్టిక్ రెండూ కూడా వేరు, వేరు టెర్మినల్స్‌కి వేరు, వేరు పేర్లున్నాయి. దీంట్లో బాధ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. యధాతధంగా షిఫ్టు చేసిన ఎయిర్‌పోర్టుకి పేర్లు కూడా యధాతధంగా ఉంచడంలో మీకు ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి కాబట్టి వారు పేరు తొలగించాలనే దురుద్దేశం మీకు ఉంటే చెప్పండి. అదే విషయాన్ని మేము ప్రజలకు చెప్పుకొంటాము. మేము ఖచ్చితంగా చెబుతున్నాము, ఈరోజు మీరు ఏ దుస్సాంప్రదాయాన్ని మీరు కొనసాగిస్తున్నారో రేపు ప్రభుత్వం మారగానే, ఖచ్చితంగా పేరు మారుస్తాము. మళ్లీ ఎన్.టి.రామారావు గారి పేరు పెడతాము. I want to go on record also. ఖచ్చితంగా మేము ఆ పని చేస్తాం. మీరు ఏవిధంగా 1997 లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు, రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు? అంతకుముందే ఉన్న బిల్డింగును రెనోవేషన్ చేసేటప్పుడు మీరు రాజీవ్‌గాంధీ పేరు పెడితే తప్పులేదు. మేము ఎన్.టి.రామారావు టెర్మినల్ పెడితే అది తప్పంటారా? ఏమిటి మీరు మాట్లాడే పద్ధతి? బేగంపేట ఎయిర్‌పోర్టు నిజాం సర్కారు పాలనలో పెట్టినది. దానికి హైదరాబాదు ఎయిర్‌పోర్టుగా పేరు ఉన్నప్పుడు టెర్మినల్ పేరు రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు. దానికి మేము అభ్యంతరం పెట్టలేదే అప్పుడు? అదే విధంగా మేము ఎయిర్‌పోర్టులో డొమెస్టిక్ టెర్మినల్‌కు పేరును సూచిస్తూ, మేము చెబితే వినే ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు మేము రిక్వెస్ట్ చేసుకున్నాము. ఆ విధంగా అక్కడ ఎన్.టి.ఆర్ గారి పేరును డొమెస్టిక్ టెర్మినల్‌కు పెట్టాము. దాన్ని కొనసాగించమని మేము కోరుతున్నాం. కాబట్టి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు హైదరాబాద్ ఎయిర్‌పోర్టని, అలాగే డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.ఆర్. టెర్మినల్ అని, ఇంటర్నేషనల్ టెర్మినల్‌కు రాజీవ్‌గాంధీ టెర్మినల్ అని ఏ విధంగా ప్రస్తుతం ఉన్నదో, దాన్నే కొనసాగించమని మాత్రం మేము కోరుతున్నామే తప్ప కొత్త సాంప్రదాయం మేము కోరడం లేదు. కొత్తగా మిమ్మల్ని మేము రిక్వెస్ట్ చేయడం లేదు. మిమ్మల్ని కొత్తగా తీసుకు వచ్చి పెట్టమని కోరడం లేదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చెప్పిన మాటనే మరలా మరల చెప్పవలసి వస్తున్నది. నిజానికి ఎయిర్ పోర్టుకి సంబంధించిన పేరు గానీ మరొకటి గానీ సివిల్ ఎవియేషన్ మంత్రి పరిధిలో ఉంటుంది. దేవేందర్‌గౌడ్ గారూ, ఎన్.టి.ఆర్. టెర్మినల్ అని పేరు పెట్టారని అన్నారే దాని కోసం నేను ఉదయం నుంచి కూడా చూస్తున్నాను. మీ దగ్గర ఏదన్నా సమాచారం ఉంటే దయచేసి భారత ప్రభుత్వంలో మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎవియేషన్ ఇచ్చిన ఆర్డరు ఏమైనా ఉంటే ఒకసారి పంపించండి, నేను మరలా చూస్తాను. నాకు దొరకలేదు, కానీ ఇక్కడ పేరు పెట్టారు.

మ. 12.10

ఎల్.కె. అద్వానీ గారు ఆ రోజు వచ్చారు. కనుక ఎన్.టి. రామారావు గారి టెర్మినల్ అంటే మేమేమి అభ్యంతరం చెప్పలేదు. కాగితమేది, ఆర్డరేది అని అడగడం లేదు కదా, అది వేరు. మీరు చేసుకున్నటువంటి ఒప్పందములో ఎం.ఓ.యు.లో దీన్ని క్లోజ్ చేస్తామన్నారు, అవును కదా? నిన్న మినిష్టర్ ఫర్ సివిల్ ఏవియేషన్ కేటగారికల్‌గా చెప్పాడు. క్లోజ్ చేయటం లేదు. అది అట్లాగే వుంటుంది అని. సరే పాసింజర్స్ వస్తారా, రారా, ఎన్ని ఫ్లైట్స్ వస్తాయి అనే వివరాలు నేను చెప్పలేను. పార్లమెంటరీ వేదిక నుంచి అధికార పూర్వకంగా ఆయన చెప్పిన మాట " It will be continued, we are not closing down " కనుక దానికున్నటువంటి పేర్లు అక్కడే వుంటాయి. కొత్త ఎయిర్‌పోర్టుకు మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వాళ్లు ఇచ్చినటువంటి ఉత్తర్వుల ప్రకారంగా, తేది. 16.03.2005 naming of Hyderabad International Airport as Rajeev Gandhi International Airport. I am directed to convey the apporoval of the Qompetent Authority for naming of the newly proposed International Airport to be set up by Hyderabad International Airport limited at Shamshabad near Hyderabad as Rajeev Gandhi International Airport. It is requested that necessary action in the matter may kindly be

taken. ఇది వారిచ్చినటువంటి ఆర్డర్. రాష్ట్ర ప్రభుత్వం పెట్టినటువంటిది కాదు. దయచేసి అర్థం చేసుకోండి. మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇచ్చిన ఆర్డర్. ఒకటి ఈ ఆర్డర్‌ను మార్చవలసి వస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వాళ్లు మార్చాలి గాని, మేము కాదు. రెండవది మేము పదేపదే చెప్పాము, రామారావు గారంటే మీకే గౌరవం వుంది, మాకేదో లేదు ఆ వివాదం తీసుకురావద్దు. ఎందుకంటే మరలా చాలా లోతుగా వెళితే బాగుండదు, వారిని వివాదం చేయొద్దు, వారు లేరు, గతించిన వారి పేరు ప్రాస్తావన చేసుకొని మాకెంత గౌరవం వుంది, మీకెంత గౌరవముంది అని వివాదమొద్దు. అందరం గౌరవించేవాళ్లమే. కానీ ఆ గౌరవానికి తగ్గట్టుగా వారి పేరు వున్నటువంటి ఆ బిల్డింగ్స్ అలాగే కంటిన్యూ అవుతాయని సెంట్రల్ మినిస్టరు చెప్పారు. మేము దాంట్లో వేలు పెట్టడం లేదు. ఇది altogether కొత్త ఎయిర్‌పోర్టు. ఈ ఎయిర్‌పోర్టులో పేరు పెట్టేందుకు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వున్నటువంటి మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారు ఇచ్చారు. మీకేమన్నా వుంటే దయచేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాయండి. నేనేమీ అభ్యంతరం పెట్టడం లేదు. మీరు అక్కడ ప్రయత్నం చేయండి. వారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో మార్చి ఏ పేరు పెట్టాలన్నా కూడా మేము అభ్యంతరపెట్టే వాళ్లం కాదు. It is for Government of India.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారూ.. ఎంతసేపూ మినిస్టరు గారు లేని ఎయిర్‌పోర్టుకు ఉన్న పేర్లను కంటిన్యూ చేస్తామంటారు. అక్కడ ఎయిర్‌పోర్టు లేదు. ఈ నెల 15 వ తేదీ రాత్రి తరువాత ఒక్క ఫ్లైట్ అక్కడ దిగదు. అక్కడ దిగేదెవరు అంటే మనుషులు తిరుగుతారు, పశువులు గడ్డి మేసుకుంటూ తిరుగుతాయే తప్ప అక్కడ ఏముంటుందండీ ఎయిర్‌పోర్టు? దానికి ఎట్లాగండీ రోశయ్య గారూ ఈ విధంగా చెప్పడం. అక్కడ 15 వ తేదీ అర్థరాత్రి నుంచి ఫ్లైట్స్ దిగడం లేదు. ఆ ఆర్డర్ కూడా అందులోనే వుంది ఒక్కసారి చూడండి. ఆ యొక్క commercial acitivity is going to close totally. ఏదైనా ఎమర్జెన్సీ వచ్చినపుడో, భూకంపమొచ్చినపుడో, లేకపోతే ఇంకేమైనా వచ్చినపుడో ఎమర్జెన్సీలో మాత్రం అప్పుడు ఫ్లైట్స్ దిగుతాయని ఎమర్జెన్సీ కోసం ఆ ఎయిర్‌పోర్టు ఆవిధంగా వుంచుతామంటున్నారు గాని, మరి వుంచుతారో మహానుభావులు మళ్లా దానికేమన్నా చేసి మళ్లీ అన్నీ ఆక్షన్ పెడుతున్నారు, మరి దానికెప్పుడు టెండరు పెడతారో అది దేవునికే తెలుసుగాని, ఇప్పుడు మాత్రం అది as it is గా వుంటుందని చెప్పి మీరొక ప్రకటన ఇచ్చారు, ఎందుకంటే ఎంప్లాయీస్ అక్కడ గొడవపెట్టి ధర్నా చేస్తున్నారు కాబట్టి వాళ్లకు ఒక అస్యూరెన్స్ ఇచ్చినట్లుగా ఈ రోజు పేపర్లో చూసాను. కనుక ఈ రోజున ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గాని, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు గాని లేదిక. 15 అర్థరాత్రి నుంచి ఫ్లైట్లు అక్కడ దిగవు, సర్వీసులు ఏమాత్రం కొనసాగవు. అలాంటి దానికి మాత్రం మేము కంటిన్యూ చేస్తామంటే పోనీ రాజీవ్ గాంధీది అక్కడే వున్నది, ఎన్.టి. రామారావు గారిది అక్కడే వున్నది, మరి రాజీవ్ గాంధీ గారిది ఒక్కరిది మాత్రమే ఎందుకు తెస్తారండి? ఆయనది కూడా అక్కడే పెట్టమనండి. అందుకే మేం చెప్పాం, పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టండి, ఇంటర్నేషనల్‌గా వారి పేరు పెట్టమని చెప్పాం. అదేవిధంగా అధ్యక్షా, ఇదంతా కూడా వివాదానికి ఏదో కావాలని, మీరేదో మాట్లాడాలని కాదండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడు మీ దగ్గర ఏదన్నా ఆధారముంటే ఇమ్మంటున్నారు కదా.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇప్పుడు మాకేమో ఆర్డర్ లేదంటారు. మీరు కూడా ఎన్నోసార్లు ఫ్లైట్లు దిగి వుంటారు. ఫ్లైట్‌లో అనౌన్స్ చేస్తారు కదా we are landing at NT Rama Rao Terminal అని. వాళ్లెందుకు అనౌన్స్ చేస్తారండి? ఏ ఆర్డర్ లేకుండా, ఏ కాగితం లేకుండా, ఎవరూ చెప్పకుండా వాళ్లెందుకు ఆవిధంగా చెబుతారండి?

Dr. K. Rosaiah : Sir, for your information please tell me నేను ఒక ఎయిర్‌హోస్టెస్‌ను అడిగానండి. ఏమిటిదని అంటే సార్ మామూలుగా మాకు చెప్పిన మాట మేం చెబుతున్నాం. దీనికి అథారిటీ వుందా, లేదా అంటే మాకు తెలియదు, this is what they tell. కనుక నేను మిమ్మల్ని ఏమడిగాను, దయచేసి మిమ్మల్ని కూడా పట్టుబట్టి ఇస్తారా, లేదా అనలేదు. దయచేసి మీ దగ్గర దానికి సంబంధించిన సమాచారం ఏమన్నా వుంటే పంపించండి అన్నాను. మీ దగ్గరేమన్నా వుంటే పంపమన్నాను, అది కూడా తప్పేనా?

(ఈ సందర్భంలో 'రాసే వాళ్లకు ఎవరు చెబుతారండి' అని గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ అన్నారు )

నరేంద్ర కుమార్ నువ్వు వెనక్కూర్చొని వూరికే మాట్లాడవద్దయ్యా. నువ్వు మైకు తీసుకో. స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకో, నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడు.

Sri Akbaruddin Owaisi : Madam Speaker, about this naming of the Airport or renaming of the Airport ........... is there madam.

(ఈ సందర్భంలో తమకు మాట్లాడే అవకాశం యివ్వాలని వామపక్షాల గౌరవ సభ్యులు మరియు శ్రీ పి. శశిధర్‌రెడ్డి గారు అభ్యర్థించసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ : డిమాండ్స్ మీద చర్చిద్దామండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : మేడమ్, ఇప్పుడు రోశయ్య గారు చెప్పేదాంట్లో బేగంపేట ఎయిర్‌పోర్టును ముయ్యము అని చెబుతున్నారు, సరే తలుపులు మూస్తారా, లేదా అనేది వేరే సమస్య గాని, విమానాలు అక్కడికి రావు అనేది మాత్రం వాస్తవం. అది ఒప్పందం వీళ్లే చేసుకొని వుండవచ్చు. ఎందుకంటే ఆవిధంగా ఒప్పందం ఎవరు చేసినా కూడా తప్పని మా అభిప్రాయం. ఈ రోజు బేగంపేట ఎయిర్‌పోర్టు అనేది నడిమధ్యలో వుంది, 20 నిమిషాల్లో చేరుకోగలుగుతారు, ప్రజలంద రికీ సౌకర్యంగా వుంది, కాబట్టి బేగంపేట ఎయిర్‌పోర్టును ముయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం చెయ్యవలసిందంతా చెయ్యండి, ఒకవేళ కొంత నష్ట పరిహారం మీరు ఆ జిఎంఆర్ వాళ్లు చేసింది ఏం లేకపోయినా మీరు వాళ్లకు నష్టపరిహారం ఇవ్వాలనుకుంటే ఇవ్వండి, ప్రజలకు అది ఉపయోగపడుతుంది ఆ రకంగా చెయ్యండి. అది ఇక మేమేమి చెయ్యలేము అన్నప్పుడు, ఎందుకంటే బ్రతికి వుండే వాళ్ల గురించి మనం ఏమన్నా చెయ్యవచ్చు గాని, చనిపోయినవాళ్లను అవమానం చేయడం మంచిది కాదు. ఆ రకంగా మేము నిస్సహాయులమని చెబితే మాత్రం డొమెస్టిక్‌కు ఎన్.టి. రామారావు గారి పేరు కంటిన్యూ చేయడం మంచిది అని మా పార్టీ అభిప్రాయం.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : డిమాండ్స్ మీద శశిధర్‌రెడ్డి గారు మాట్లాడతారు.

(మేడమ్ మా పార్టీకి అవకాశం ఇవ్వాలని గౌరవ సభ్యులు శ్రీ జి.దేముడు గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఇది వరస పెట్టి ఫ్లోర్ లీడర్లందరికీ ఇచ్చే అవకాశం కాదు. శశిధర్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి : మేడమ్ స్పీకర్ గారూ, నేను నిలబడితే కూర్చోను, కూర్చుంటే మాత్రం లేవను. ఇప్పటివరకు 5 సార్లు అయ్యింది మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఎన్నిసార్లు ఇస్తారండి మాట్లాడారు కదా (వామపక్షాలకు చెందిన గౌరవ సభ్యులను ఉద్దేశించి అన్నారు).

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి ' ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు డొమెస్టిక్ టెర్మినల్‌కు – ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలి" అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను పట్టుకుని నినాదాలు చేయసాగారు)

మ.12.20

శ్రీ పి. శశిధర్ రెడ్డి : రాష్ట్ర జనాభాలో 90 శాతం ఉన్నటువంటి బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు సంబంధించి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అనేక విధాలుగా తోడ్పడుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు సిపిఐ సభ్యులకు అవకాశమివ్వమని కోరారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : శశిధర్ రెడ్డిగారు దయచేసి కూర్చోండి వెంకటరెడ్డిగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పల్లా వెంకటరెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు డొమెస్టిక్ ఎయిర్ పోర్టు అక్కడే ఉంటుందని అన్నారు దానిగురించి ఏమీ మాట్లాడడం లేదు. కానీ వాస్తవంగా డొమెస్టిక్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు బేగంపేట నుండి శంషాబాదుకు మారిపోతున్నాయని మనకు తెలుసు. అందువల్ల ఈ తగాదాకు శాశ్వత పరిష్కారంగా అక్కడ రాజీవ్‌గాంధీగారి పేరు పెట్టండి మేమేమీ కాదనడం లేదు. మాకేమీ అభ్యంతరం లేదు. డొమెస్టిక్ ఎయిర్‌పోర్టును అలాగే కంటిన్యూ చెయ్యాలని అన్ని పార్టీలు ముక్త కంఠంతో కోరుతున్నారు. అయితే దానికి ఎన్‌టిరామారావు గారి పేరుతోనే కొనసాగించాలని కోరుతున్నాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : మేడమ్, నేనిక కూర్చునే ప్రసక్తే లేదమ్మా. పోతులూరి వీరబ్రహ్మం గారు ఏ విధంగా చెప్పారో అలాగే జరుగుతోంది. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం దుష్టపాలన అంతమైన తరువాత రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల మరియు రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం వచ్చింది.

( తెలుగు దేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలని నినాదాలు చేస్తూ నిలబడ్డారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రోశయ్యగారు సమాధానమిచ్చిన తరువాత కూడా మీరు ఇక్కడకు వచ్చి నిలబడితే ఎలాగ? మీ సభ్యులకు తగినంత సమయం ఇచ్చాను.

శ్రీ కె. రోశయ్య : అమ్మా, వారు లేవనెత్తిన అంశానికి ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం మొత్తం ఇవ్వడం జరిగింది. అయినా వారికి తృప్తి కలగలేదు. ప్రొటెస్ట్ చేసి ప్రజాస్వామికంగా కూర్చోడం గానీ, వెళ్లడం గానీ చెయ్యకుండా సభా కార్యక్రమాలు జరగకుండా అడ్డగిస్తున్నారు కాబట్టి తమ అనుమతితో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Legislative affairs Minister (Sri K. Rfosaiah): Madam Deputy Speaker, I beg to move:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Madam Deputy Speaker be suspended from the service of the House for one day, i.e. today:

Smt.Padala Aruna
Sri Ch.Ayyannapatrudu
Sri Ch.Babu Ramesh
Sri Errabelli Dayakar Rao
Sri T.Devender Goud
Sri M.Govinda Reddy
Sri B.C.Govindappa
Dr.N.Janardhan Reddy
Sri K.Jogulu
Smt. L. Lalitha Kumari
Sri A.S.Manohar
Sri P.Narayanaswami Naidu
Sri Vem Narender Reddy
Sri D.Narendra Kumar
Sri Ch.Satyanarayana Murty
Sri G.Sayanna
Smt.A.Sridevi
Sri S.V.Subba Reddy
Smt.P.Sujatha
Sri D.Uma Maheswara Rao

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Madam Deputy Speaker be suspended from the service of the House for one day, i.e. today:

Smt.Padala Aruna
Sri Ch.Ayyannapatrudu
Sri Ch.Babu Ramesh
Sri Errabelli Dayakar Rao
Sri T.Devender Goud
Sri M.Govinda Reddy
Sri B.C.Govindappa
Dr.N.Janardhan Reddy
Sri K.Jogulu
Smt. L. Lalitha Kumari
Sri A.S.Manohar
Sri P.Narayanaswami Naidu
Sri Vem Narender Reddy

Sri D.Narendra Kumar
Sri Ch.Satyanarayana Murty
Sri G.Sayanna
Smt.A.Sridevi
Sri S.V.Subba Reddy
Smt.P.Sujatha
Sri D.Uma Maheswara Rao

(Pause)

The motion was adopted and the Members named were suspended from the service of the House for today, the 14 th March, 2008.

The Members suspended may kindly leave the House. Please leave the House.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్‌టిఆర్ పేరు కొనసాగించాలి అని నినాదాలు చెయ్యసాగారు. )

(At that stage, Marshals entered the House and took the Members suspended from out of the House.)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, తెలుగుదేశం పార్టీ పరిస్థితి రోజు రోజుకు ఎంత దిగజారిపోతోంది, అంటే వాళ్లు ఎంత డెస్పరేషన్ లో ఉన్నారో చెప్పడానికి ఇది మరో నిదర్శనం. పెద్దలు రోశయ్యగారు చాలా స్పష్టంగా చెప్పారు. అయ్యా, ఈ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కొత్తగా వచ్చింది, ఇది షిఫ్ట్ కాదు, దానికి రాజీవ్ గాంధీగారి పేరు పెట్టారు అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు అక్కడ కూడా ఎన్‌టిఆర్ పేరు పెట్టాలని అంటున్నారు. సరే, ప్రస్తుతం బేగంపేటలో ఉన్నటువంటి ఎయిర్‌పోర్టుకు రాజీవ్‌గాంధీగారి పేరు పెట్టడం జరిగింది. 1999 లో కొత్త భవనం వస్తే ఎన్‌టి రామారావుగారి పేరు పెట్టడం జరిగింది. మేము దానికి ఎప్పుడూ అబ్జెక్షన్ పెట్టలేదు. పెట్టడమనేది కరక్టా కాదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలివేస్తున్నాము . ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజాసమస్యలపైనే మా ధ్యాస. వీటి మీద కాదు. We don't want to waste our time. ప్రఫుల్ పటేల్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. బేగంపేటలో ఉన్నటువంటిది ప్రభుత్వ కార్యకలాపాలకొరకు గానీ లేదా విమానాలు ల్యాండ్ అవడానికో కంటిన్యూ అవుతుంది. పేర్లు అలాగే ఉంటాయి. ఎన్‌టి రామారావుగారి పేరు ఖచ్చితంగా అట్లాగే ఉంటుంది. దానిని తీసేటువంటి సమస్యే లేదు. నేనొక్కటి అడుగుతున్నాను – మనిషి బ్రతికి ఉన్నప్పుడు గౌరవాన్ని చూపిస్తారా? మనిషి బ్రతికి ఉన్నప్పుడు హింసించి ...... to refresh the minds of Andhra Pradesh people. ఎన్‌టి రామారావుగారిని కాంగ్రెస్ పార్టీవాళ్లము దించామా?
మ.12.30

అధికారంలో వుండి 220 మంది ఎంఎల్ఏలు వుండి ఆ రోజు అతన్ని దించింది ఎవరు మేడమ్? చివరికి అతని మీద చెప్పులు వేసింది ఎవరు మేడమ్? అతన్ని పదవిచ్యుతుడ్ని చేసింది వీళ్లు అందరు. ఇప్పుడు పోయిన విలన్ గ్యాంగ్ ఏదయితే ఉందో వాళ్లు అందరు. ఆలీబాబా 40 దొంగలు, వాళ్లు అందరు కూడా. ఇవాళ అందరు ఎన్.టి.రామారామారావుగారిని అధికారం నుంచి దించారు, పోని ఎన్.టి.రామారావుగారిని అధికారం నుంచి దించిన తరువాత చివరికి అతనికి ఇక్కడ మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ఒక్క నిముషం నేను మాట్లాడుతాను అని అడిగితే ఇక్కడ కనీసం మైక్ ఇవ్వలేదు. ఇంకా 20 ఏళ్లు బ్రతికేవాడు పాపం అతను. ఎందుకంటే తెల్లవారి 4 గంటలకు లేచి వ్యాయామం చేసి బాగా ఉన్నటువంటి

వారు. కేవలం క్షోభతోనే అకాలం  మరణం చెందినాడు, చివరికి పైకి పంపినారు. పోని పైకి పంపినారు అప్పటికైనా వదిలారా అంటే చివరికి అతను ప్రవేశపెట్టిన ప్రధానమైన మూడు పథకాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం, 50 రూపాయలకు  ఒక హార్స్ పవర్ విద్యుత్తు , తరువాత సంపూర్ణ మధ్యనిషేధం . వాటిని కూడా మళ్లీ పైకి రాకుండా అథఃపాతాళానికి తొక్కివేసినారు. చివరికి అతను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి హిందూపురంలో, I am going on record, అతను మంజూరు చేసినటువంటి ఇండస్ట్రియల్ ఏరియాకు నీరు తీసుకురావాలని, ఒక బైపాస్ రోడ్డు తీసుకొని రావాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి 80 కోట్ల రూపాయలు ఎన్.టి.రామారావుగారు, స్థానిక ఎంఎల్ఏగా, ముఖ్యమంత్రిగా మంజూరు చేసినటువంటి వాటిని 9 సంవత్సరాలు వాళ్లు అధికారంలో వుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. అవి అన్ని రద్దు చేశారు. హిందూపురంలో వాటి అన్నీటిని ఈ రోజు మేము చేస్తున్నాము.  హిందూపూర్‌లో ఇండస్ట్రియల్ ఏరియాను రివైవ్ చేస్తున్నాము అక్కడ 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడ సాగునీటిని, ఇండస్ట్రియల్ ఏరియాకు నీటిని తీసుకుపోతున్నాము.  చివరికి ఎన్.టి.రామారావుగారు ఎక్కడ ఉండకూడదని, ఎప్పుడు గుర్తుకు రాకూడదని భావించే వీరా  ఎన్.టి.రామారావు గురించి  మాట్లాడేది? చివరికి ఎన్.టి.రామారావుగారి కూతుర్ని కేంద్రంలోమంత్రిని చేసిన ఘనత ఈ కాంగ్రేస్ పార్టీకి ఉంది.

(సిపిఐ (ఎం) పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

It is a fact.  కాదని చెప్పండి.  Come on dispute.  వీళ్ల చరిత్ర ఏమి? సిగ్గులేదు. ఈ రోజుకి ఎన్.టి.రామారావుగారి జపం చేయడం, ఎన్.టి.రామారావుగారి జపం చేస్తుంది చేసిన పాపాలకు, ఇది ఏదో ఇవాళ పోరాటం చేసినట్టు మేము  కాదన్నట్టు అందుకోసం పాపపరిహారం చేసుకోడానికి ఈ రోజు ఈ ఇస్యూని తీసుకొని కొంగజపం చేస్తున్నారు. నకిలీ తెలుగుదేశం పార్టీ ఇది it is no more a Telugu Desam party. ఇస్యూ గురించి మాట్లాడుతారు వీళ్లు, చివరికి అతని కూతురు, మా నాన్నగారు ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం, మరోప్రజానాయకుడు, అభిమాననాయకుడు రాజశేఖరరెడ్డిగారు ప్రారంభం చేసినారు అంటే. దానికి కూడా ఎగతాళి చేస్తారా వీళ్లు. మీరు రద్దు చేస్తే మళ్లీ మేము స్టార్టు చేస్తే దానిని ఎగతాళి చేస్తారా మీరు.  ఎన్.టి.రామారావుగారి మాట వాళ్లు ఉచ్చరిస్తే అతని ఆత్మ క్షోబిస్తుంది, వాళ్లు అతని పేరు మానివేస్తే అతని  ఆత్మ ప్రశాంతంగా వుంటుంది. అతన్ని భౌతికంగా పంపినారు, అతని స్కీమ్‌లు పంపినారు. కనీసం అతని ఆత్మనైనా ప్రశాంతంగా వదలివేయండి. మహానుభావులారా నకిలి తెలుగుదేశం పార్టీ నాయకులలారా, వాళ్లను కోరుతున్నాను.

## 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక  (బడ్జెట్)గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై – పదవరోజుఓటింగ్

శ్రీ పి.శశిధర్ రెడ్డి: అధ్యక్షా, చిట్టచివరికి మళ్లీ నాకు మైక్ ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. మొసలి కన్నీరు ఎట్లా వుంటుందో ఇప్పుడు నాకు అర్థం అయింది. ఈ మొసలి కన్నీరు, కొంగజపం అంటే ఏమిటో నాకు అర్థం కాకాపోయేది ఇప్పుడు ప్రత్యక్షంగా చూసినాము.  మొసలి కన్నీరు అంటే ఏందో కొంగ జపం అంటే ఏందో మనకు అంతా తెలుసు. పోతూలూరి వీరబ్రహ్మంగారి చరిత్ర,  వారు చరిత్రలో రాసుకుంటూ రాసుకుంటూ ఏమి చెప్పినారు అంటే దుష్ట పాలన వుంటుంది,  దుష్టపాలన తరువాత మంచి పాలన, మహా మంచి పాలన వస్తుంది.  2004వరకు దాదాపుగా 9 సంవత్సరాల దుష్టపాలన అంత మొందిన తరువాత మంచి పాలన దాని తరువాత వచ్చేది మహా పాలన అని  చెప్పేసి మీ ద్వారా తెలియచేస్తున్నాను.  జనాభాలో 90 శాతం

వున్న బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీస్ సంక్షేమానికి ఈ ప్రభుత్వం , ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తరువాత ప్రజారంజక ప్రభుత్వం ఈ రైతు సంక్షేమ ప్రభుత్వం ఖచ్చితంగా హాస్టల్సు విషయంలో సంక్షేమం విషయంలో చాలా మటుకు డైట్‌కు సంబంధించి 25 శాతం పెంచింది ఈ ప్రభుత్వమే అని చెప్పి తెలియచేస్తున్నాను. స్కాలర్‌షిప్ విషయంలో గతంలో కంటే ఇప్పుడు దాదాపుగా 137 రూపాయలు పెంచారు. మాకు ఎంత హాస్యాస్పదం అనిపిస్తుంది అంటే 9 సంవత్సరాల తెలుగుదేశంపార్టీ కేవలం ప్రచారానికి ఇచ్చినటువంటి ప్రాముఖ్యత మరొకసారి గుర్తు చేస్తున్నాను. వాళ్ల పాలనలో హాస్టల్సు లేవా? హాస్టల్సుయొక్క సమస్యలు వాళ్ల దృష్టికి రాలేదా? అప్పుడు ఉన్న బి.సి. సంక్షేమశాఖ మంత్రికి, తమ, తమ ప్రాంతంలో ఉన్న హాస్టల్సు అసలు గుర్తుకే రాలేదా? కొత్తగా వచ్చినట్లు హాస్టల్సులో నిద్ర చేయడం, హాస్టల్సులో ఏ మాత్రం సదుపాయాలు లేవని చెప్పడం ఎంత హాస్యాస్పదమో మీ ద్వారా ప్రతిపక్షాల దృష్టికి తీసుకొని వెళుతున్నాను. ఈప్రభుత్వం వచ్చిన తరువాత పిల్లలకు గతంలో ఇస్తు న్న రెండు జతల బట్టల స్థానంలో 4 జతలు బట్టలు ఇస్తున్నటువంటి విషయం మరొకసారి గుర్తుచేస్తున్నాను.ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక నూతన శకానికి నాంది పలికిన విషయం ఏమంటే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో బలహీనవర్గాలకు చెందిన జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఒక హాస్టలు నెలకొల్పడం కూడా ఒక మహోన్నతమైన ఆశయం కల్గిన ముఖ్యమంత్రిగారి ఆలోచనను మేము అంతా కూడా సమర్థిస్తున్నాము. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా ప సౌభాగ్యం దాంట్లో ప్రధానంగా హౌసింగ్ విషయంలో గతంలో ప్రభుత్వం తమ తమ పార్టీలకు సంబంధించిన గ్రామాల్లో ఉన్నటువంటి సానుభూతిపరులకు, పార్టీ కార్యకర్తలకు ఇళ్లు ఇచ్చిన విషయం మరొకసారి గుర్తుచేస్తున్నాను. వారి హాయంలో పాతగోడలకు సిమెంటు ప్లాస్టరింగ్ చేయించి బిల్లులు ఇచ్చిన విషయం మనందరికి తెలుసు. చాలా గ్రామాల్లో అయితే అసలు ఇళ్లు లేకుండానే బిల్లులు తీసుకున్న వైనం వున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు శాట్యురేషన్ అనే పాయింటు తీసుకొనివచ్చి అంటే గ్రామాల్లో ఉన్నటువంటి కాంగ్రేస్, టిడిపి, టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎంఎల్), ఇండిపెండెంటుగా ఎన్నికైన వారికి కూడా ఇళ్లు ఇవ్వాలనే ఒక బృహత్తరమైన ఆలోచనతో ఇందిరమ్మ పథకం తీసుకొని వచ్చిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను.

మ. 12.40

స్పీకర్ మేడమ్, ఇది చాలా పెద్ద పథకం కాబట్టి, ప్రధానంగా నేను ప్రభుత్వాన్ని ఏమి కోరుతున్నానంటే, ఒక మండలంలో దాదాపు 4,000 నుంచి 5,000 ఇళ్లు మంజూరు చేసినప్పుడు, అక్కడ కేవలం ఇద్దరు, ముగ్గురు వర్క్ ఇన్స్‌పెక్టర్లతో ఇందిరమ్మ పథకం వేగవంతం కావడం లేదు. చాలా గ్రామాలలో, మీకు కూడా తెలుసు, ఇందిరమ్మ మొదటి ఫేస్‌లో చాలా మంది ఇళ్లు వస్తాయా, రావా అనుకున్నారు. మీకు తెలుసు కదా? మనం జన్మ భూమిలో ఎన్ని కాగితాలు ఇస్తుంటిమి, ఊరి పొలిమేర దాటంగనే అన్ని కాగితాలు బుట్ట దాఖాలు అవుతుండే, కాని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత saturation point క్రింద ప్రతి ఒకరికి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచనలో వున్నదని, చాలా గ్రామాలలో మొదటి ఫేస్‌లో చాలా మందికి ఇళ్లు కావాలని ఇప్పుడు కూడా అడుగుతున్నారు. అడుగుతున్నందుకు మొదటి ఫేస్ గ్రామాలకు ఇప్పుడు కూడా ఇళ్లు ఇవ్వాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. చాలా గ్రామాలలో ఇందిరమ్మ పథకం బ్రహ్మాండంగా అమలు అవుతున్నది. ప్రతి 500 ఇళ్లకు ఒక వర్క్స్ ఇన్స్‌పెక్టకును అవుట్ సోర్సింగ్ ద్వారా తీసుకొని నియమించినట్లైతే వచ్చే జూన్‌లో జరిగే ఫేస్ III పథకం బ్రహ్మాండంగా, ఏ మాత్రం కూడా అటంకం లేకుండా కొనసాగి, వచ్చే దసరాకు రాష్ట్రంలో వున్న 1104 మండలాల్లోని అన్ని గ్రామాలలో 112 మునిసిపాలిటీలలో ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా , చురుకుగా సాగి అందరికీ కూడా ఇళ్లు వచ్చే అవకాశం వుంటుంది.

ముఖ్యంగా మైనారిటీ సంక్షేమ విషయానికి వస్తే, ఈ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో హిందువులతో పాటు ముస్లింలు మరియు క్రైస్తవులు కూడా తమ ప్రాణాలు వదిలిన విషయం అందరుకు బాగా తెలుసు. అందులో భాగంగానే మైనారిటీ సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయం చాలా ఆనందదాయకమైన విషయం, మైనారిటీ సంక్షేమంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిగా వుందని నేను మరొకసారి అందరికి తెలియజేస్తున్నాను. దాని తోపాటు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్‌కు సంబంధించి దాదాపుగా 11 జిల్లాలలో ముఖ్యంగా బాలికలకు చిత్తూరు, గుంటూర్, కరీంనగర్, విశాఖపట్టణంలో, హైదరాబాద్‌లో మరియు బాలురకు ఆదిలాబాద్, అనంతపురం, కడప, కృష్ణ , కర్నూలు, మహబూబ్ నగర్, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ ఈ జిల్లాలలో హాస్టళ్లను కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రారంభించిన విషయం మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. 9 సంవత్సరాల తెలుగు దేశం పాలనలో మైనారిటీల సంక్షేమానికి ఇచ్చిన విషయంలో కేవలం రూ. 39 కోట్లు. మాత్రమే అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 39 కోట్ల నుంచి రూ. 60 కోట్లు నుంచి ఇచ్చినరూ. 80 కోట్లు. రూ. 80 కోట్ల నుంచి రూ. 120 కోట్లు. ఈ సంవత్సరం అయితే రూ. 197 కోట్లు మైనారిటీల సంక్షేమం విషయంలో బడ్జెటులో పొందుపరచిన విషయం మరొకసారి మీకు గుర్తు చేస్తున్నాను. ట్రైబల్ వేల్ఫేర్ విషయంలో నోడల్ సంస్థను ప్రతిపాదించి దానిని స్టార్ట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. దానితో పాటు కొన్ని వందల సంవత్సరాల తరబడి గ్రామాలను పూర్తిగా గాలికి వదలివేసినవి సైతం సర్వాంగ సుందర నందన వనాలుగా తయారు చేయాలనే బృహత్తరమైన ఆలోచనతో ఇందిరమ్మ పథకంలో యస్సీ, యస్టీ, మైనారిటీలకు, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన కాలనీలలో విద్యుత్తు స్థంబాలను అమర్చి, విద్యుత్తును సరఫరా చేయాలన్నదే, ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం. అందులో భాగంగానే ఇందిరమ్మ పథకంలో కాలనీలలో కూడా విద్యుదీకరణ చేసింది. దానికి రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన పథకం ద్వారా ఈ రాష్ట్రంలో వున్న అన్ని జిల్లాలకు కూడా మిగిలిపోయిన 5 జిల్లాలకు ఈ సంవత్సరం వర్తింపజేయడం ఇది చాలా సంతోషదాయక విషయం. నేను ప్రధానంగా ఈ ప్రభుత్వాన్ని ఏమి డిమాండ్ చేస్తున్నానంటే, దానికంటే ముందు వికలాంగుల విషయంలో, స్త్రీ శిశు సంక్షేమం విషయంలో గతంలో అంగన్‌వాడీ టీచర్స్‌కు మూడుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాతనే వారి యొక్క జీతభత్యాలు పెంచిన విషయం మరొకసారి గుర్తుచేస్తూ, దానితో పాటు వికలాంగులకు సంబంధించి నిన్ననే మంత్రి రాజ్య లక్ష్మి గారు వారందరూ కూడా కనీసం ప్రస్తుతం ఇస్తున్నటువంటి రూ. 200 పెన్షన్ స్థానంలో రూ. 700 పెన్షన్ ఇచ్చి, 100 శాతం సహేసోపేతమైన నిర్ణయానికి మేము పూర్తిగా ఈ ప్రభుత్వాన్ని అభినందించక తప్పదని మరొకసారి గుర్తు చేస్తున్నాను. చివరిగా రెండు, మూడు డిమాండులను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రతి హాస్టల్‌కు ఖచ్చితంగా టాయిలెట్ మరియు డ్రింకింగ్ వాటర్ సదుపాయం వుండాలి. ప్రతి హాస్టల్‌కు ఒక టీవీని, ఒక కంప్యూటర్‌ను మరియు ఫర్నీచర్‌ను కూడా ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. యస్సీ, యస్టీ, మైనారిటీలకు, బడుగు బలహీన వర్గాలకు బాలికలు మరియు బాలురకు సంబంధించిన హాస్టళ్లకు చాలా వరకు కాంపౌండు వాల్స్ లేవు. ముఖ్యంగా బాలికలకు సంబంధించిన హాస్టల్‌కు కాంపౌండు వాల్స్ వున్నప్పటికి, కాంపౌండు వాల్స్ యొక్క ఎత్తు పెంచి, ప్రతి బాలికల హాస్టళకు నైట్ వాచ్‌మెన్‌ను నియమించవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. చివరి డిమాండ్ ఏమంటే, మైనారిటీలకు సంబంధించి బ్యాంకు కాన్సెంట్ లేకుండా, బ్యాంకుకు లోను కావాలని దరఖాస్తు చేసిన వారందరికీ కూడా బ్యాంకు కాన్సెంట్ లేకుండా రూ. 10, 000 కంటే ఎక్కువ కాకుండా, పట్టణాలలో, గ్రామాలలో పండ్లు అమ్ముకునే వారు, సైకిల్ షాపు పెట్టుకున్న వారు, బేకరీ షాపులు పెట్టుకున్న వారందరికీ కూడా బ్యాంకు కాన్సెంట్ లేకుండా రూ. 10, 000 అప్పులు ఇవ్వాలి. బ్యాంకులు బడాబాబులకు, చిన్న వారికి బ్యాంకు మెట్లు

ఎక్కినా కూడా ష్యూరిటీ అంటారు. ష్యూరిటీ గురించి వారు దగ్గర ఏమి ఉండదు. అందుకు గురించి ఈ మైనారిటీ సంక్షేమం విషయంలో ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు పెద్ద ఎత్తున మైనారిటీ సంక్షేమం కోసం పాటుపడుతున్న నేపధ్యంలో ప్రతి మైనారిటీకి పట్టణాలలో, గ్రామాలలో బ్యాంకు కాన్సెంట్ లేకుండా రూ. 10, 000 తక్కువ వడ్డీకి చిన్న చిన్న వ్యాపారాలకు లోన్స్ ఇవ్వాలి. ఈ బడ్జెటును, డిమాండ్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ జి. దేముడుః స్పీకర్ మేడమ్ః ఈ సంక్షేమ పద్దులు ఈ 4 సంవత్సరాలలో ముందుగా పెట్టి చర్చిస్తునందుకు నేను ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు యస్సీ, యస్టీ, మైనారిటీలకు, బడుగు బలహీన వర్గాలకు ప్రతి సంవత్సరం ఖర్చు పెడుతున్నప్పటికి దాని ఫలితం ఏమి వస్తున్నది? ఏమి వున్నదన్నది మనం పరిశీలించాలి. డబ్బు ఖర్చు అవుతుంది. అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ అంశాన్ని మాత్రము అధికారంలో వున్న ప్రభుత్వం సూపర్‌వైజింగ్ చేయవల్సిన బాధ్యత ఆ ప్రభుత్వం మీద వున్నది.

మ. 12.50

మేడమ్, మా పార్టీ తరపున రవీంద్రకుమార్ గారు చాలా విషయాల గురించి మాట్లాడారు. మరికొన్ని అంశాలను నేను ప్రస్తావించబోతున్నాను. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించి శ్రీకాకుళం నుండి అదిలాబాద్ వరకు దండకారణ్యం ఉంది. ఒక ప్రక్క ఒరిస్సా, ఇంకొక ప్రక్క చత్తీస్‌ఘడ్, మరొకవైపు మహారాష్ట్ర ఉన్నాయి. ఈ మధ్యలో ఉన్న గ్రామాల్లో కొన్ని మైదాన ప్రాంతాలు, కొన్ని ఏజన్సీ ప్రాంతాలు ఉన్నాయి. మైదాన ప్రాంతలలో, ఏజన్సీ ప్రాంతాలలో కూడా గిరిజనులు ఉన్నారు. ఏజన్సీలలో ఉండే గిరిజనులకు కొన్ని సమస్యలుంటే, మైదాన ప్రాంతాలలో ఉండే గిరిజనులకు మరికొన్ని సమస్యలున్నాయి. ఏజన్సీలలో ఉన్న గిరిజనుల కోసం ఐటీడీఏలు, మైదానాలలో ఉన్న గిరిజనుల కోసం కొన్ని చోట్ల మాడా ప్రాజెక్టులు పెట్టారు. కానీ వీటి పరిపాలన ఏ విధంగా జరుగుతోందని పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. వీటిలో ఉన్న లోపాలు మాత్రమే నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఐటీడీఏలలో, యమ్ఆర్ఓ, యమ్‌డీఓ ఆఫీసుల్లో చాలీ, చాలని అధికారులున్నారు. ఉన్న అధికారులు కూడా వేరే డిపార్ట్‌మెంట్‌లో సస్పెండై పనిష్‌మెంట్ మీద వచ్చిన వారు, నడవలేని వారు, షుగర్ పేషంట్లు ఉన్నారు. అటువంటివారిని ఏజన్సీ ప్రాంతాలలో పోస్టింగ్స్ వేస్తు న్నారు. అక్కడ పోస్టింగ్‌లు వేయడం వల్ల అక్కడ అధికారులు కావాలని పనిచేయకుండా ఉండి, తరువాత రాజకీయ పలుకుబడితో మైదాన ప్రాంతాలకు బదిలీమీద వెళ్లిపోతున్నారు. కొంతమంది అధికారులు మాత్రం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. కొంతమంది మాత్రమే చిత్తశుద్ధితో పని చేసినంత మాత్రాన అక్కడ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగదు. డిపార్ట్‌మెంట్స్‌లో అధికారులు లేకపోవడం వల్ల కేటాయించిన నిధులు కూడా సరిగా ఖర్చు జరగక మిగిలిపోవడం జరుగుతోంది. ఆ మిగిలిపోయిన నిధులను వేరే డిపార్ట్‌మెంట్స్‌కు తరలిస్తున్నారు. నిధులు కేటాయించిన ప్రదేశాల్లో పనులు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని ఎందుకు సూపర్‌వైజింగ్ చేయలేదని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వం సూపర్‌వైజింగ్ చేయకపోవడం వలననే రాష్ట్రంలో ఇటువంటి పొరపాట్లు జరుగుతున్నాయి.

ప్రధానమైన విద్యకు సంబంధించిన అంశానికి వస్తే, ఏజెన్సీ ప్రాంతాలలో స్కూల్స్ పెట్టారు. అక్కడికి వచ్చిన పిల్లలందరినీ స్కూల్స్‌లో జాయిన్ చేసుకున్నారు. కానీ, పిల్లలను స్కూల్స్‌లో జాయిన్ చేసుకునే ముందు, వారికి కూర్చోవడానికి గదులు ఉన్నాయా, లేవా, మరియు వారికి మంచినీటి సరఫరా సంపూర్ణిగా ఉందా, లేదా

అని చూడాలి. మరియు ఆడపిల్లల స్కూల్స్‌కు ప్రహరీగోడ ఉందా, లేదా, కరెంటు సరఫరా ఉందా, లేదా, ఆడపిల్లలకు స్నానం చేయడానికి గదులు ఉన్నాయా, లేవా అనే విషయాలను పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆడపిల్లలు ఉండే హాస్టల్స్‌లో మరుగు దొడ్లు లేవు. కాలువల దగ్గరికి వెళ్లి వారు స్నానాలు చేస్తున్నారు. వర్షాలు వస్తే ఆ బురద నీటితోనే స్నానాలు చేస్తున్నారు. ఇటువంటి విషయాలన్నీ పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. కొన్ని ప్రాంతాలలో కరెంటు సమస్యలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో లో-ఓల్టేజ్ సమస్య ఉంది. విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందాలంటే, టీచర్లు మంచి విద్యనభ్యసించిన వారై ఉండాలి. జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలలో సీఆర్టీలతో పాఠాలు చెప్పిస్తున్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులలో ఎక్కువ మందికి గంధకానికి, పాదరసానికీ గల తేడా కూడా తెలియదు. వారికి చదువుకొనటానికి సరైన పుస్తకాలు లేక బోర్డు మీద చెప్పినవి విని నేర్చుకుంటున్నారు. సరయిన సైన్స్ పరికరాలు లేక, సరయిన టీచర్లు లేకపోతే క్వాలిటీ విద్యను ప్రభుత్వం గిరిజనులకు ఏ విధంగా అందిస్తుంది? ప్రాథమిక విద్య ప్రారంభం నుండే పిల్లలకు అన్ని ఎక్విప్‌మెంట్స్‌తో చదువును అందించినట్లయితే విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోగలుగుతారు.

మంచినీటి సమస్యను శాసనసభ ప్రారంభమయిన రోజు నుండీ చర్చిస్తున్నాం. ఇందులో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తే, ఇదిగో చేస్తున్నాం, అదిగో చేస్తున్నాం అంటూ నాలుగు సంవత్సరాలు గడిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న నీటి సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్య పరిష్కారం కావడం లేదు. చాలా గ్రామాలకు రహదారులు సరిగా లేవు. గ్రావిటీ మీద నీరు ఇవ్వడానికి అవకాశం ఉంది. అయితే అక్కడికి మెటీరియల్ తీసుకువెళ్లడానికి చాలా వ్యయం అవుతుంది. మా ఒక్క మండలానికి రూ.2,10,00,000 ఇచ్చారు. రెండు సంవత్సరాలయినా పని చేయడానికి, సంబంధిత ఎంప్లాయీస్ లేకపోవడం వల్ల అక్కడ పనులు జరగడంలేదు. ఇంటీరీయర్‌లో ఉండటం వల్ల, హెడ్ లోడ్ ఇవ్వక పోవడం వల్ల పనులు జరగడంలేదు. రహదారులు సరిగా లేకపోవడం వల్ల ప్రజలకు జబ్బులు వస్తే, డాక్టర్లు ప్రజల దగ్గరకు వెళ్లలేకపోతున్నారు. పేషెంట్లు రహదారులు లేక డాక్టర్ల దగ్గరకు వెళ్లలేకపోతున్నారు. వైద్యానికి సంబంధించి కొన్ని హాస్పిటల్స్‌కు బిల్డింగ్స్ లేవు. కొన్ని హాస్పిటల్స్‌కు బిల్డింగ్స్ ఉన్నా అందులో డాక్టర్లు లేరు. ప్రతీ మూడు హాస్పిటల్స్‌కి ఒక్క డాక్టరు మాత్రమే ఉన్నారు. గవర్నమెంట్ డాక్టర్లను పోస్టింగ్ చేస్తున్నా, వారు అక్కడ జాయిన్ కావడంలేదు. ప్రభుత్వం ట్రైనింగ్ ఇచ్చి డాక్టర్లను అప్పాయింట్ చేసినా వారు జాయిన్ కాకపోతే ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలి. కనీసం మూడు సంవత్సరాలయినా ఒకే ప్రాంతంలో ఉండాలని డాక్టర్లకు ప్రభుత్వం ఒక జీవో జారీచేస్తే ఈ సమస్య తీరుతుంది. మైదాన ప్రాంతాల వలె కాక గిరిజన ప్రాంతాలలో జనసాంద్రత తక్కువ, ఏరియా ఎక్కువ ఉంటుంది. కాబట్టి అక్కడ ఒక్క హెల్త్ వర్కర్‌ను వేస్తే సరిపోదు. కావున ఎక్కువ మెడికల్ వర్కర్ల అవసరం అక్కడ ఉంటుందనే విషయాన్ని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేదు. గౌరవ రోశయ్య గారిని, మా నియోజకవర్గానికి తీసుకువెళ్లి అక్కడి పరిస్థితులను చూపించడం జరిగింది.

గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఎస్‌టీ, ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. కొన్ని చిన్న, చిన్న పరిశ్రమలు అక్కడ స్థాపించి గిరిజనులకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ఆ దిశగా పట్టించుకోవడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో పసుపు, అల్లం, పిప్పలి, మొక్కజొన్న మొదలయిన వాణిజ్య పంటలు పండుతున్నాయి. గిరిజనులు వద్దంటున్న బాక్సైట్ పరిశ్రమ పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది. మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు కూడా రక, రకాల సమస్యలున్నాయి. వారి అభివృద్ధికి మైదాన

ప్రాంతాల అభివృద్ధి బోర్డు ఒకటి స్థాపించినట్లయితే దాని ద్వారా మైదాన ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుంది.

మ.1.00

అలాగే ఇప్పుడు హౌజింగ్ కార్యక్రమం తీసుకున్నారు. అందరికీ ఇస్తున్నారు. నేను కాదనడం లేదు. మేమేంటున్నామంటే, ఇప్పుడు సిమెంట్, ఇసుక, ఐరన్ రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. దాని వల్ల ఎస్సీ, ఎస్టీలు మీరు ఇస్తున్న డబ్బుతో ఇళ్లు కట్టుకోలేరు. అడవుల్లో అయితే లోపలకి మెటీరియల్ తీసుకుని వెళ్లాలంటే ఇంకా అదనంగా డబ్బులు పెట్టుకోవాలి. మా జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు కూడా చాలాసార్లు వారి దృష్టికి తీసుకుని వెళ్లాము. ఎస్సీ, ఎస్టీలు, పేద వాళ్లంతా ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు, కాబట్టి ప్రభుత్వమే ఏవో పథకాలు అని చెపుతున్నారు కాబట్టి, ఆ పథకాల కింద కట్టించి ఇవ్వమని మేము మనవి చేయడం జరిగింది. ప్రభుత్వం చొరవ తీసుకుని కట్టించి ఇవ్వకపోతే మాత్రం ఏజెన్సీ కావొచ్చు, మైదాన ప్రాంతం కావొచ్చు, ఆ ప్రాంతాల్లో ఉండే ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి తమరి ద్వారా మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను-- ఎంతో కొంత ఎక్కువ నిధులు ఇచ్చి, ప్రభుత్వం వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాను.

కరెంటు విషయానికి వచ్చినట్లయితే, ఉచిత కరెంటు ఇస్తున్నారు. మంచిదే. కాని ఎస్సీ, ఎస్టీల్లో ఎక్కువ మందికి ఉచిత కరెంటు ఇవ్వడం లేదు. ఏజెన్సీలో ఉండే వారికి ఇవ్వడం లేదు. కారణం ఏమిటంటే ఎవరికీ మోటార్లు లేవు. బోరు వేసుకుందామని ఐటిడిఏ దగ్గరకు వెళ్లి డబ్బులు అడిగితే, వాళ్లు తమ వద్ద డబ్బులు లేవని చెపుతున్నారు. లేదంటే, ఏదో రూపంలో బోరు వేసినా, దానికి వేయవలసిన స్థంబాల్ని మీరే వేసుకోండంటున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఈ సమస్య ఉంది. కాబట్టి బోరు వేసుకోలేరు కాబట్టి, ప్రభుత్వమే బోరు వేయించి, ఒక మోటారు బిగించి ఇస్తే, తద్వారా వారికి ఉండే రెండు, మూడు ఎకరాల భూమిలో పంటలు పండించుకుంటారు. కొండ పైన ఉండే గిరిజనులకు ఎలాగూ భూమి ఉంటుంది. కాబట్టి మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు ప్రభుత్వం రెండు, మూడు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇస్తే, తద్వారా ఒక బోరు వేయించి ఇస్తే, వాళ్లు కూడా ఈ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కరెంట్ ద్వారా ప్రయోజనం పొందామనే సంతృప్తి వారికి ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఎస్ఇజెడ్‌లకు అయితే ఎంత రేటు పెట్టి అయినా కొనుగోలు చేసి వేలాది ఎకరాల భూమి ఇస్తున్నారు. అదే కింద మైదాన ప్రాంతాల్లో ఉండే ఎస్సీ, ఎస్టీలకు భూమి కొనుగోలు చేసి ఇవ్వమంటే, భూముల రేటు పెరిగిపోయింది, కొనుగోలు చేసి ఇవ్వలేమంటున్నారు. ప్రభుత్వం ఏమో భూ యజమానులకు తక్కువ ధర చెల్లిస్తున్నారు. ఆ రేటుకు భూములు దొరకడం లేదు. లక్షలు దాటిపోయింది. ఆ రేటుకు రాలేదు కాబట్టి, మేము కొనియలేమని అధికారులు అంటున్నారు. మరీ ఎస్ఇజెడ్‌లకు ఎలా కొని ఇస్తున్నారు? వేలాది ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇస్తున్నారు కదా ! కాబట్టి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఎస్సీ, ఎస్టీలకు భూమి కొనుగోలు చేసి, బోరు వేయించి, ఉచిత కరెంట్ కనుక ఇస్తే, వాళ్లు కూడా ఈ ప్రభుత్వం ఉచిత కరెంటు ఇచ్చిందని చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఇక బి.సి. హాస్టళ్లకు సంబంధించి , బి.సి.ల జనాభాను చూసుకోవాలి. గతంలో అయితే బి.సి.లోని అనేక మంది చేతి వృత్తుల వారు అనేక కుల వృత్తులు చేసుకునే వారు. ఎవరి పని వారు చేసుకునే వారు తప్ప తమ పిల్లల్ని చదివించే వారు కాదు. అయితే ఇప్పుడు అందరూ చదివిస్తున్నారు. ఆడ పిల్లలకు చదువు లేకపోతే ఎవరూ చేసుకోవడం లేదు. కాబట్టి ఆడ పిల్లల్ని కూడా చదివిస్తున్నారు. ఆ కారణంగా ఈనాడు వివిధ చేతి వృత్తుల చేతులు విరిగిపోయాయి. ఏదో కష్టపడి తమ పిల్లల్ని హాస్టళ్లో పెట్టి చదివించుకుంటున్నారు. అయితే పెరిగిన విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఈనాడు రాష్ట్రంలో బి.సి. హాస్టళ్లు లేవు. లేవని కాదు, కాని సంఖ్యకు అనుగుణంగా హాస్టళ్లు లేవు. అక్కడ అనేక సమస్యలతో విద్యార్థులు బాధలు పడుతున్నారు. స్కాలర్‌షిప్పులు అందరికీ ఇస్తున్నామంటున్నారు. కాని, బిసి, ఎస్సీ విద్యార్థులకు సెకండ్ ఇయర్ వచ్చే వరకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం లేదు. ఇచ్చేస్తామంటున్నారు. అన్నీ ఇచ్చేసామంటున్నారు. అన్నీ ఇచ్చేస్తే, ఈనాడు పిల్లలు ఎందుకు రోడ్డు ఎక్కుతారు? ఎందుకు ధర్నాలు చేస్తారు? ఎందుకు లాఠీ దెబ్బలు తింటున్నారు అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. గ్రాంటు పెంచారు. కాదనడం లేదు. పిల్లల సంఖ్య పెరిగింది. ఆ పిల్లల సంఖ్యకు తగినట్లుగా ఉందా లేదా, మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయి, నిజంగా పిల్లలందరికీ స్కాలర్‌షిప్పులు అందుతున్నాయా లేదా, ఏ ఇనిస్టిట్యూట్‌కు ముందుగా డబ్బులు అందుతున్నాయి అనే విషయాల్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎస్సీలు, బి.సి.లు, ఇ.బి.సి.లకు ప్రభుత్వం వైపు నుండి ఏమీ సహాయం చేయలేకపోతున్నాము. అంటే అక్కడ భూమి ఉండదు కాబట్టి భూమి ఇవ్వం అంటున్నారు. అలాగే ముస్లింలకు కనీసం లోన్లు కూడా ఇప్పించలేకపోతున్నాము. ఐటిడిఏలు ఉన్నాయంటే, అవి కేవలం గిరిజనుల సంక్షేమాన్ని మాత్రమే చూస్తున్నాయి. జిల్లా హెడ్ క్వార్టరుకు వచ్చి బిసి, మైనార్టీలు, ఇబిసిలు తమకు సంబంధించిన శాఖలకు వెళ్లి అడిగితే ఏమీ లేదని చెపుతున్నారు. మమ్మల్ని ప్రజలు అడుగుతారు --మీకు ఓటు వేశాము కదా, మా ఓటు మీకు చెల్లుతుంది కదా, కాని మేము ఎస్సీలం ఇంత మంది ఉన్నాము, బి.సి.లం ఇంత మంది ఉన్నాము, ఇ.బి.సి.లం ఇంత మంది ఉన్నాము, కాని ప్రభుత్వం నుండి మాకు ఏ విధమైన రాయితీ అందడం లేదు అని మమ్మల్ని నిలదీసి అడుగుతున్నారు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది, వాళ్లకు ఎలాగూ భూమి కొని ఇవ్వడం లేదు కాబట్టి, వారు ఏదో చిన్న చిన్న *వ్యాపారాలు చేసుకుని బతుకుతున్నారు కాబట్టి వారికి నేరుగా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలి. బ్యాంకుల దగ్గరకు వెళ్లితే ష్యూరిటీ అడుగుతున్నారు. లింకులు పెడుతున్నారు. అది అంటున్నారు, ఇది అంటున్నారు, పూర్తిగా ఇవ్వడం మానేస్తున్నారు. కాబట్టి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనేతరులకు సెపరేట్ ఫండ్ పెట్టి , దానికి కొంత డబ్బు కేటాయించి , వారికి ఆ డబ్బులు* ఇచ్చినట్లయితే, వారు కూడా ప్రభుత్వ పథకాల్ని వినియోగించుకుని, వారు కూడా శుభ్రంగా అందరితోపాటు సమాజంలో ఎదిగి, ప్రభుత్వం మాకు కూడా రాయితీలు ఇచ్చిందని సంతోషిస్తారు. ఎన్నో పథకాల్ని ప్రభుత్వం పెట్టినా సరే, ఇప్పటి వరకు మాకు అందలేదని, గిరిజనులకే మీరు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, జలయజ్ఞం పేరుతో మైదాన ప్రాంతాల్లో ఎన్నో పెద్ద పెద్ద రిజర్వాయర్లు కడుతున్నారు. ఏజెన్సీలో *న్న న్న రిజర్వాయర్లు కట్టేందుకు కోట్లాది రూపాయల అవసరం లేదు. 50 లక్షల రూ.ల్లోనే కట్టవచ్చు. ఇప్పుడు నాల్గోప సంవత్సరం వచ్చింది. ఉదాహరణకు మా జిల్లాను చూస్తే, మొదటి నుండి మేము సంబంధిత డిపార్టుమెంట్లకు వ్రాసి పంపుతున్నాము. కాని సర్వే విషయానికి వచ్చేసరికే మీరే సర్వే చేసుకోండి అంటున్నారు. ఎందుకంటే సర్వేకు సంబంధించిన* వాళ్లు లేరు. పాడేరు ఐటిడిఏ పరిధిలో ఎస్ఎంఐడి డివిజన్

ఉండేది. దాని ద్వారా చెక్ డ్యామ్‌లు కట్టేవారు. కాని దాన్ని తీసేశారు. అక్కడ ఆ డివిజన్‌ను పెట్టాలని చాలాసార్లు చెప్పినా, డిడిఆర్‌సి మీటింగులోనూ, ఐటిడిఏ మీటింగులోనూ, జిల్లా పరిషత్ మీటింగులో చెప్పినా అక్కడ పెట్టలేదు. సిబ్బంది లేరు. చెక్‌డ్యామ్‌లు కట్టే వాళ్లు లేరు. మీరు సర్వేయర్లు తెచ్చుకుని, దాని కొలుచుకోండి అని అంటున్నారు. మీరు కొలుచుకున్నాక మేము గవర్నమెంట్‌కు సిఫార్సు చేస్తామని అంటున్నారు. అసలు అక్కడి గిరిజనులకు డబ్బులు లేవు, కాబట్టి ఎక్కడ మినీ రిజర్వాయర్లు అవసరం ఉందో అక్కడ భూములు కొలిపించుకోవాలంటే, వారికి ఎక్కడ అవకాశం ఉంటుంది మేడమ్? కాబట్టి అక్కడ వెంటనే తగిన సిబ్బందిని వేసి, మాకు కూడా మినీ రిజర్వాయర్లు కడితే కొండ పైన నివసించే గిరిజనులకు తాగు,సాగు నీరు లభిస్తుంది. ప్రభుత్వమే అందరికీ పట్టాలిచ్చి, హక్కులు కల్పించింది. అందరికీ పట్టాలిస్తున్నారు. సంతోషం. ఈ దేశంలోని వామపక్షాలు కూడా ఎప్పటి నుండో పట్టాలివ్వండి అని పోరాటాలు చేస్తున్నాయి. ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి వామపక్షాలు కూడా సపోర్టు ఇస్తున్నాయి. కాబట్టి చట్టం వచ్చింది. వచ్చిన తరువాత, ఇప్పుడు సర్వే చేసి మాకు భూములిస్తారు. భూమిఇస్తారు నిజమే. కొంత భూమి కొలిచి ఇచ్చారు. ఇప్పుడు అటవీ బంజరు భూమి అంతా ఇస్తున్నారు. చాలా సంతోషం. కాని సర్వేయర్లు? సర్వేయర్లు లేరు. గౌ.మంత్రి ధర్మాన ప్రసాదరావుగారికి నేను మనవి చేసుకున్నాను, ఇలా సర్వేయర్లు లేరు, ఏ విధంగా సర్వే చేసి ఇస్తారని అడిగాను. కాబట్టి మీ ద్వారా కోరేది, ప్రభుత్వం ఈనాడు ఏ విధంగా అయితే అనేక పథకాలు ప్రవేశపెట్టి లక్ష్యాన్ని సాధించాలనుకుంటున్నదో, అది నెరవేరాలంటే తప్పనిసరిగా సర్వేయర్లను నియమించాలి. సర్వేయర్లు నియమిస్తే, భూముల్ని కొలుస్తారు. గిరిజనులకు పట్టాలు వస్తాయి. పట్టాలు వస్తే, ఈ భూమి నా స్వంతం అనుకుని ఆనందపడతారు. ఇచ్చిన భూమిలో సగ భాగంలో అక్కడి వాతావరణానికి అనుకూలంగా ఉన్న మొక్కల్ని ఐటిడిఏ ద్వారా గాని, సంబంధిత డిపార్టుమెంట్ ద్వారా కాని ఇచ్చినట్లయితే, గిరిజనులు వాటిని పెంచుకుంటారు. దాని వల్ల వాతావరణ సమతుల్యత వస్తుంది. వర్షాలు కూడా పడే అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను మేడమ్.

ఇక జి.సి.సి. విషయానికి వస్తే, జిసిసి డిపోల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ డిపోలు ఊర్లకు చాలా దూరంలో ఉంటున్నాయి. అక్కడక్కడ మధ్య మధ్యలో అమ్ముతుంటారు. రెండు, మూడు డిపోలకు కలిపి ఒకే సేల్స్‌మ్యాన్ ఉంటాడు. దాని వల్ల సకాలంలో గిరిజనులకు నిత్యావసర వస్తువులు దొరకడం లేదు.

మ. 1.10

సకాలంలో అక్కడకు ఎవరూ రాకపోతే, అతను రాలేదని వేరేవారికి అమ్ముతారు . ఈ లోపల తిరిగి వచ్చేప్పటికి బియ్యం ఐపోతుంది . అలాంటి సమస్య లేకుండా ఉండాలంటే జిసిసిలలో సేల్స్‌మెన్‌లను పూర్తిగా నియామకం చేస్తే ఏ డిపోలో ఉండేవారు ఆ డిపోలో ఉంటారు . ఎవరు వచ్చినా వారికి సకాలంలో సరుకులు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అలాగే అటవీ ఉత్పత్తులు కూడా వారికి ఇష్టమైనవి కొనుగోలు చేసి మిగిలినవి వదిలివేస్తునానరు . మిగిలినవి ఏమి చేసుకోవాలో తెలియని పరిస్థితి గిరిజనులలో నెలకొంది . మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి . అవి ఎందుకు ఉన్నాయో తెలియదు . ఇప్పటివరకు ఒక్కగింజ కూడా కొనలేదు . టోల్‌గేటు దగ్గర వుండి డబ్బులు వసూలుచేసుకోడానికి తప్ప ఆ కమిటీలు ఎందుకూ పనికిరాని పరిస్థితి ఉంది . దానికి సంబంధించిన ఎండి గిరిజన ఎంఎల్ఏలతో మీటింగ్ పెట్టికూడా దాని రిజల్ట్సు ఇంకా తెలియని పరిస్థితి ఉంది . సమస్యలు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చాలా

ఉన్నాయి . ప్రభుత్వం డబ్బులు కేటాయిస్తున్నప్పటికీ సరైన సూపర్‌విజన్ లేని కారణంగా ఫలితాలు రాకుండా పోతున్న పరిస్థితి ఉంది . ఇది నాలుగవ సంవత్సరం . ఈ సంవత్సరం కొన్ని సమస్యలపైన ఎంఎల్‌ఏలతో మంత్రులు కూడా డిస్కషన్ చేశారు . రోడ్స్‌కు టెండరు వేయడానికి ఎవరూ రావడంలేదు . దీనికి మీరు ఏదోవిధంగా ఆలోచించి, సెంట్రల్‌లో కూడా మీరే ఉన్నారు . ఇక్కడ మీరే ఉన్నారు . దీని పైన ఒక నిర్ణయం తీసుకుని ముఖ్యమంత్రిగారు అక్కడ లోకల్‌గా వున్న గిరిజనులకు ఏ ఒక్క పనయినా టెండరు లేకుండా చేస్తే ప్రయోజనం ఉంటుందని మీదృష్టికి తెస్తున్నాను . దీనికి సంబంధించి ఏదో ఒక విధంగా చేస్తామని మా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అన్నారు, జిల్లా మంత్రిగారు కూడా అన్నారు . ఏదన్నా పని, ఒక ప్రాంతంలో ఆగిపోయినపుడు, ప్రభుత్వం అందుకుగల కారణాలను పరిశీలించి, అక్కడి పరిస్థితులకు అనుకూలంగా అధికారులను నియమించి త్వరతిగతిన చేసినపుడే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు అందవలసిన రాయితీలు అందుతాయని తమరిద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

SMT CHRISTINE LAZARUS: Thank you Madam Speaker. Thank you for this opportunity. I would like to go back to the beginning of this not so very stormy session when our Honourable Governor gave us his address and enlightened with his words of Wisdom, particularly, for the welfare of the poor. We also had beautiful budget presented by our stalwart Leader Rosaiah Garu and another wonderful my gratitude for vision oriented saturation concept of our Hon'ble Chief Minister. Madam Speaker, I would like to speak of Minorities, Women & Child Welfare and Disabled Welfare including housing. I crave your indulgence. It would be little longer than ten minutes. Madam, our Hon'ble Chief Minister has given us a wonderful minority budget, in particular bonanza in our State and we are very grateful to him. Today, Harithandhra Pradesh has reached higher grounds, remarks with the saturation concept, where poor, Marginal and Weaker Sections have everything up to saturation point. The UPA Government has given us double wamy. Rail Mantri's wonderful program for women as well as the Finance Minister with the budget that was never before and that is something that makes each one of us not only in this House, but all people happy. Madam, I particularly thank Chief Minister and the Government of Andhra Pradesh for the provision made for Christians to go on pilgrimage. It is very 1st State that has done. I congratulate the Hon'ble Chief Minister and the Minister for Minorities, I think he is not here. It is indeed wonderful cause of taking up Christian Pilgrimage. Madam Millennium Development Goal this is indeed wonderful program that has been given to us by the United Nations and what is needed is an awareness programme. It is important that there are 8 different goals and 16 targets that have to be reached and I do hope that the awareness programme will consist of enough funding to see that all these issues of 8 goals will reach each person in our entire State.

Madam, our Chief Minister from the Padayatra, as on today, he has kept all his commitments and we are indeed very proud of that our villages, our roads, our entire administration that are I hear have worked to see that Harithandhra Pradesh has come into being and also there is one wonderful program that our Chief Minister has made a revive and that is Orphanage Program which I am very grateful for. He has revised the program that was withdrawn by the NTR Government and I am thankful and also for Arogyasree Program that will bring awareness to all people in our State. Madam, Welfare and Education comes to Minority. They are inter-related and the budget includes the saturation concept, where pensions, scholarships, housing etc. Madam, there is definitely. This morning we have talked of Commissionerate or Directorate to monitor not only National Minority Finance Corporation. There is still nearly Rs. 8 Crores to come into the A.P. Minority Finance Corporation and we believe that these moneys will pick up and pending scholarship that need to be paid for the minority students. I understand that

the scholarships, particularly the scholarship to the Christian Minorities are yet to be extended. I request through you, the Minister and our Hon'ble Chief Minister be pleased to see that there is proportionate share for the Christian community in the share of minority budget as well as the desk that has been installed for Hajis at Haj House, particularly for Christian Minority and other Minorities.

మ.1:20

Madam, we are very grateful to our Government for taking up this wonderful scheme. This is the need of the hour. There are hardly 5 or 6 IPS and IAS Officers amongst the Minorities and this is the preparation ground and I am sincerely grateful for taking up this Hospital in various places and what is needed is our support for protection and proportionate allocation as well all the needs. Today, all hospitals, as we have seen for the last 20 years, have deteriorated very very badly with no compound wall, no toilet and no proper classroom facilities. I thank, this Government for looking at this particular issue and pleased to bring minority Hostels and the loans scheme of minority is very important subject. We had a meeting of bankers and it was deplorable that only 3 or 4 minorities from different banks were given loans and so many have applied. More than 3000 to 4000 applications are pending and I do request our Minister, Minorities to please see that direct loans for small entrepreneurs be made available for the minorities. Madam, there is also grave need, we have a beautiful pamphlet that is being given for taking the lead in Minority scheme, the wonderful pamphlet, where the Hon'ble Chief Minister also taken a historic decision to waive 23.57 Crores interest from borrowers. This is indeed a laudable effort and I thank our Chief Minister for making these borrowers happy people today, but in future and I do hope that all the borrowers would be given an opportunities to have direct loans from the Minority Finance Corporation. There is plenty of money at the Central level and I do trust that our Minister would see that we get our allocation for our State and we spend it in the right way. There is also need that these bankers to be reviewed from time to time. There is much to be done on the loaning schemes.

Atrocities have talked to last time in the November Budget, but I did not get much of a reply. There is Andhra Pradesh State SC, ST Prevention of Atrocities Act and I wish our Government would look at this for extension of this Act to minorities. There has been so much atrocities committed and it is very sad that the Ordinance-3, the punishment clause is indeed very very tough and difficult and it should be reviewed by the Endowments Ministry. Many of the Pastors and other Christian people are being unnecessarily harassed with this punishment Clause. I do trust that this weapon that is being use against the Minorities would be removed in that Ordinance-3 by the Endowments Department.

Madam, when it comes to education, you are well aware that minorities have given very much to our Country, specially, the Christian Minorities. When we look at 27% of Education, where health is concerned and 25% education, we feel that there is grave need for a separate G.O. that must be made for Minorities looking at the guidelines that have given today. There are guidelines of privilege and their power and administration that are spelt out by the Hon'ble Supreme Court. Now, these privileges and powers need to come into being in our State. So, I would request an exclusive G.O., for Minority education. Second thing, Minority status. Certificates should be issued by a Competent Authority. There has been so much harassment of the Minorities, particularly, the Christian Minority who come to me of telling me about the harassment of Minority Certification as well as..... Yes, persons say, there are no Officers and no people at A. D. level, particularly in the Districts. I request the Minority Minister to please look at the A.Ds. at the District Level. They are not aware of the laws and the issues and I request through you, to please direct our Minister, Minorities to see

that the Additional Directors, particularly have all guidelines with them to deal with these situation.

Madam, many of these Minority Institutions are Church oriented and hence they are exempted from Property Tax. Madam, Property Tax has been another issue that the Christian Minorities in particular have been totally harassed in District level. The Government have given order of abeyance on Educational Institutions in the year 2006 and there are certain amendments that need to be made to the Act and our Chief Minister promised a policy for us and I do trust, this will come into being. Madam, the Andhra Pradesh High Court and the Supreme Court have a settled law that the property tax for Educational Institutions need not be emphasized on. Madam, the religious properties, you are all aware that there was a House Committee on illegal sale of Christian properties and our C.M., has also seen that a draft Bill has been made and it is now left to consensus between the people and the Church and others. I do trust that any sale of land that belongs to the people that belong to God I would say, should not be made illegal. There is a way for legal sale of the property and legal change of land use and that need to be notified to the Collector or proper authority. Madam, registration in particular, I wanted to bring to your notice that they are not obeying the Amended Act 22 (a) of the Registration Act. This is imperative, because at the time of registration, if the Registrar does not look on Article 22 (a) , then the land sale has been made permanent and this is very necessary that our people, particularly, the Christian community are made aware of Article 22 (a) before selling of any land.

Madam, when I look at Anglo Indian community and education , I would like to bring to your notice the G.O. Ms. No.8 and 349 of 1994 ....Madam, I have just finished Minorities. Please... I have got Women & Child....

G.O. Ms. No. 3/1998, the Additional Directors at the District Level, particularly Anglo Indians are concentrated i.e. in Visakhapatnam, Rajmundry, Vijayawada, Guntakal, Hyderabad and Secunderabad City and few in Bitragunta and Renigunta, these are the places, where the Additional Directors are not aware of the Anglo Indian community itself. They need to get certain Certification. They need to be given a Certificate called 'Anglo Indians' by Caste, so that they can avail of not only scholarship, but also housing, which has been promised by the Hon'ble Chief Minister at a Meeting.

Madam, there is another very important point that many of these Minority Commissions that had teeth Membership, there are only 3 members of the Commission. I believe there is need for this Commission to be reviewed and revived and the most important thing that I want to say 'British Cemeteries' and the cemetery for Christians and Minority. We have no place in our State for Cemetery and burial grounds. This is the need of hour. They have gone 7 stories high and we need to see that the burial ground, particularly for Minorities are also provided in the new found residential and township areas.

Madam, we also have a G.O., for the Anglo Indian community. Let me come back to burial grounds. There is Sir Arthur Cotton's wife and daughter that are buried in Rajmundry a Cemetery that is absolutely left derelict. I appeal to Minister Minorities that we remember Sir Cotton but we do not care about the burial place of his wife and daughter. I request our Hon'ble Minister to please look at reviving and taking charge of these British Cemeteries to see that they are revived and made as an Heritage.

(INTERRUPTIONS)

That is not fair true. O.K. Madam Garu.....

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః ఆఫీసర్స్ అంతా టేప్స్ చూసి వ్రాసుకుంటున్నారు. మీరు అడిగిన వాటికి అన్నిటికీ మా మంత్రులు సమాధానాలు సరియైన విధంగా, ఎలాబొరేటెడ్‌గా, తృప్తిగా ఇస్తారు. సరేనా.

మ. 1.30

డా. కె. రోశయ్య ః శాసనసభలో సమావేశాలు జరిగేటప్పుడు మామూలుగా కూర్చొని నోట్ చేసుకోవాలి. సెక్రటరీలు, ఉన్నతాధికారులు పట్టణం వదిలి వెళ్లకూడదని ముఖ్యమంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఒకవేళ లోపల కూర్చోని వాస్తున్నారేమో. రావలసిన అవసరం ఉంది. నోట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో ఏదైనా వైఫల్యం ఉంటే సరిచేస్తాము. ఇవన్నీ రికార్డ్ అవుతాయి కాబట్టి రికార్డ్ కూడా తీసుకొని చూస్తాము. కొన్ని సందర్భాల్లో సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. వారన్న మాటకు రెండు అభిప్రాయాలు లేవు. సంబంధిత అధికారులు నోట్ చేసుకోవాలి.

SMT.CRISTINE LAZARUS: Madam, thank you very much for giving me this opportunity to speak on Women, Child and Disabled Welfare demands. We have great people right from Mahatma Gandhi to Rajiv Gandhi, who voiced their concern for women. I look at 73rd and 74th Constitutional Amendments and they have not been translated anywhere for the equal rights for women. I look forward to the safe passage of reservation Bill. Perhaps a resolution from our House is needed to see that this reservation Bill is passed in our Parliament. Madam, before that I appeal to all our political parties to please include women, if they want reservation Bill to be passed, in all their cadres and executives.

Madam, today the S.H.Gs. have taken the State by storm on Pavala Vaddi scheme. This is indeed a great encouragement for women. I congratulate the Hon'ble Chief Minister on Pavala Vaddi and request him to please enhance the Pavala Vaddi scheme to technical education and higher education for women. Madam Deputy Speaker, INDIRAMMA scheme must be in the name of women. I think as we go a step forward on the saturation concept, I think all--whether housing or welfare schemes--must be in the name of women and I have been talking to various other people particularly activists on this. Madam, about the laws for women, we have seen them with no teeth. They need a lot of dental work. I believe the Women's Commission needs to be reviewed because it is an important place where these laws can be implemented and women activists be put on the panel so that things can be done in a more comprehensive way. We have seen the Acts in connection with women and Courts. There are so many women advocates who can be made Judges, but we have Judges who are retired and who are taking the position in family Courts as Judges. I request the Government to please give opportunity to more women advocates to serve as Judges.

Madam, there is a very urgent need for more Lok Adalats. There are so many pending cases. It takes ten years for all the cases particularly against women, to complete. It is important for the Lok Adalats to see that there are no adjournments in women' cases and in camera proceedings should be held. Now about the Domestic Voilence Act. It is a very very important Act. But there is only one Protection Officer in each district. How can the women at Mandal level go to district to meet the Protection Officer? It is very difficult for them and it is not viable also. So, I appeal that the Protection Officers be made available at Mandal level also.

Madam, women's health is of paramount importance. As a doctor you will agree with me that the diagnostics is the heart of medicine. I strongly feel that diagnostic centres need a lot of reviewing. I request the Government, particularly our Health Minister to look into the issue of diagnostic centres. We should not be having the need to go for second and third opinion. It is a very very sad state of affairs. Union Minister

for Health was stressing on the nutrition. I have spent a night in one of the girls' hostels in Moinabad. It is very sad to learn that nutrition is not given its due importance. I request the Minister for Health to see that every adolescent girl gets supplement that is necessary for her to be a strong woman of tomorrow. There are training modules for Health Workers particularly on detection and treatment of displaced children, especially girl children.

MADAM DY.SPEAKER: Please conclude.

SMT.CHRISTINE LAZARUS: Please give me some more time. Madam, women's sports has not been encouraged.

(INTERRUPTIONS)

SMT.CHRISTINE LAZARUS: Shall I continue or conclude? Shall I continue tomorrow?

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 15th March, 2008.

(The House then adjourned at 1.37 p.m. to meet again at 8.30 a.m. on Saturday, the 15th March,2008)